21-6Pg1exHMNWJQE_21-6Pg1exHMNWJQE.qxd 20/Jun/26 11:46 PM Page 1

: fb.com/vaartha Digital

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
ఒంగోలు

21-6-2026 ఆదివారం
సంపుటి: 32 సంచిక: 141
పేజీలు: 12 వెల: 8.00

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

# సంజీవనిలో 'యోగా'



శనివారం అమరావతిలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, రాందేవ్ బాబా

## దేశంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా ఎపి: సిఎం చంద్రబాబు

### చంద్రబాబు మహాయోగి: రాందేవ్ బాబా ప్రశంస

### ఉండవల్లి గుహల వద్ద ఘనంగా 'యోగాంధ్ర'

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజారోగ్యం కోసం తెచ్చిన సంజీవని ప్రాజెక్టులో యోగా సాధన, ప్రాణామయం వంటివి కూడా చేరుస్తున్నామన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజధాని అమరావతిలోని ఉండవల్లి గుహల వద్ద "యోగాంధ్ర" కార్యక్రమాన్నినిర్వహించారు. బాబా రామ్‌దేవ్ఆధ్వర్యంలో జరుగుతున్న యోగా సాధనను సిఎం చంద్రబాబు తిలకించారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగా ప్రక్రియలను రాందేవ్ బాబా సిఎంకు వివరించారు. ఉరుకులు, పరుగుల జీవితంలో ఒత్తిడిని అదిగమించేందుకు వ్యసనం లేని సాంకేతికత విధానం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి ఆధ్యాత్మికత, యోగా ఎంతో ఉపకరిస్తుందన్నారు. దేవతల రాజధాని అమరావతిలో యోగాసాధన అందమైన ఆలోచన అని అన్నారు.

దేవతల రాజధాని అమరావతి స్పూర్తితో ప్రజారాజధాని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కాలుష్యంలేని రాజధాని నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు చెప్పారు.యోగాకు రాందేవ్ బాబా మంచి గుర్తింపు తీసుకొచ్చారు. యోగా సాధనతో ఆయన అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఆయన శిక్షణలో యువత యోగాసనాలు అద్భుతంగా ఉన్నాయి. >>2

నేడు ప్రపంచమంతా 'యోగముద్ర' 2లో

26 కీలకాంశాలతో నేడు 'మహాయోగా'

నీట్ రీఎగ్జామ్‌నేడే 2లో

రైతు ఖాతాల్లోకి రూ. 7వేలు జమ 2లో

సాయికృష్ణ కేసు దర్యాప్తు ముమ్మరం 3లో

# హర్ముజ్ మళ్లీ క్లోజ్

### లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఒప్పంద ఉల్లంఘనగా పేర్కొంటూ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించిన ఇరాన్

**టెహ్రాన్,జూన్ 20:** దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడులను అమెరికాతో కుదిరిన ఒప్పందానికి విరుద్ధంగా జరిగిన చర్యలుగా పేర్కొంటూ, కీలకమైన హర్ముజ్ జలసంధిలో మరోసారి నౌకా రాకపోకలకు మూసివేస్తున్నట్లు ఇరాన్ కేంద్ర సైనిక కమాండ్ శనివారం ప్రకటించింది.ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రసారం చేసిన ప్రకటనలో సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ ఖాతమ్‌అల్ అన్‌బియా మాట్లాడుతూ, హర్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలను నిలిపివేస్తున్నాం. శత్రుపక్షం ఇచ్చిన హామీని ఉల్లంఘించినందుకు ఇది >>2

PATANJALI® पतंजलि®

అంతర్జాతీయ యోగా దినోత్సవం
యోగా పిలుపు

ప్రాథమికంగా, మన భారతీయులం మహర్షుల వారసులం. కాలం మనల్ని వర్గాలుగా, కులాలుగా, సమాజాలుగా విభజించి ఉండవచ్చు, కానీ కృతఘ్నత అనే పాపాన్ని నివారించడానికి మనం మన పూర్వీకులకు రుణపడి ఉండాలి. అందువల్ల, మనమందరం కలిసి యోగా సాధన చేద్దాం - ప్రతి గ్రామంలో, నగర పరిసర ప్రాంతాలలో 10, 20, 50, లేదా 100 మందితో సమూహాలను ఏర్పాటు చేసుకోండి మరియు మరింత మందికి స్పూర్తినిచ్చేందుకు ఈ సమావేశాల ఫోటోలు మరియు వీడియోలను సోషల్ మీడియాలో పంచుకోండి.

మీరు స్వయంగా ప్రతిజ్ఞ చేసి, యోగా, ఆయుర్వేదం మరియు స్వదేశీ ద్వారా ఆత్మనిర్భర భారతదేశాన్ని నిర్మించడానికి ఇతరులను ప్రేరేపించండి.

వ్యతిరేకత - యోగ, ఆయుర్వేద, స్వదేశీ మరియు సనాతన సంస్కృతులను తీవ్రంగా వ్యతిరేకించి, నాశనం చేసే కుట్రలో అనేక దుష్ట శక్తులు చురుకుగా ఉన్నాయి. నిజమైన జాతీయవాద సనాతని ఆత్మలు ఈ దేవాసుర సంగ్రామంలో (మంచికి, చెడుకు మధ్య జరిగే యుద్ధం) లేదా ధర్మయుద్ధంలో (ధర్మం కోసం జరిగే యుద్ధం) పతంజలి మరియు పూజ్య స్వామి రామ్‌దేవ్ జీతో మనస్ఫూర్తిగా దృఢంగా నిలబడాలి. ఎక్కడ ధర్మం (న్యాయం) ఉంటుందో, అక్కడ విజయం ఉంటుంది; సత్యం మాత్రమే జయిస్తుంది. (యతో ధర్మః తతో జయః, సత్యమేవ జయతే)

దోపిడీ - ఆక్స్‌ఫామ్ అంతర్జాతీయ నివేదిక మరియు ఇంటర్నెట్‌లో లభించే వివిధ ఇతర ప్రామాణిక మూలాలను ఏఐ (AI) సాధనాలను ఉపయోగించి పరిశీలించడం ద్వారా, కేవలం గత 200-250 సంవత్సరాలలోనే విదేశీ కంపెనీలు మన దేశాన్ని 100 ట్రిలియన్లకు పైగా దోచుకున్నాయని నిర్ధారించుకోవచ్చు. బహుళజాతి కంపెనీలు, మెకాలే విద్యా విధానం మరియు సాంస్కృతిక అణచివేత ఈ మహోన్నత భారతదేశాన్ని వినాశన అంచుకు నెట్టాయి. 500-1000 సంవత్సరాల క్రితం నాటి మన స్వర్ణయుగాన్ని స్మరించుకుంటూ, భారతదేశ వ్యతిరేక శక్తులను ఓడించి, మన ఋషులు (ఋషులు మరియు ఋషికులు) అమరవీరుల ఆశయాలను సాకారం చేసుకుంటూ, ఒక వైభవోపేతమైన మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనం అవిశ్రాంతంగా, ఐక్యంగా కృషి చేద్దాం.

పతంజలి యొక్క సారథ్యం - పూజ్య స్వామి రామ్‌దేవ్ జీ, ఆచార్య శ్రీ బాలకృష్ణ జీ వారి అవిశ్రాంత కృషి ద్వారా మరియు పతంజలి సంస్థ ద్వారా, యోగ, ఆయుర్వేద, స్వదేశీ మరియు సనాతన సంస్కృతుల వైభవం ఇప్పుడు యావత్ ప్రపంచానికి చేరింది. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి పతంజలి లక్షల కోట్ల రూపాయల భారీ మొత్తాలను విరాళంగా అందించింది. దాదాపు 10,000కు పైగా పరిశోధనా విధానాలను పాటిస్తూ, పతంజలి విద్వాంసులు 500కు పైగా పరిశోధనా పత్రాలను అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు. పతంజలి గురుకులం, ఆచార్యకులం, పతంజలి విశ్వవిద్యాలయం, భారతీయ శిక్షా బోర్డు (BSB), పతంజలి కెరీర్ అకాడమీ, పతంజలి సివిల్ సర్వీసెస్ అకాడమీ (PCSA), పతంజలి ఆరోగ్య సంక్షేమం, పతంజలి యోగగ్రామ్, నిరామయం, పతంజలి రీసెర్చ్ ఫౌండేషన్ మరియు గోశాలలు వంటి సంస్థలను కలిగి ఉన్న పతంజలి దేశవ్యాప్త నెట్‌వర్క్‌లోని లక్షలాది మంది స్వచ్ఛంద కార్యకర్తల నిస్వార్థ అంకితభావం మరియు తపస్సుతో ఒక చారిత్రాత్మక సేవా కార్యక్రమం కొనసాగుతోంది. వందలాది మంది తాపసుల తపస్సు, లక్షలాది కర్మయోగుల నిస్వార్థ సేవ, మరియు కోట్లాది తోటి పౌరుల మద్దతే మా బలం. మా చివరి శ్వాస వరకు మా సర్వస్వాన్ని మాతృభూమికి, మానవాళికి సేవకే అంకితం చేయాలన్నదే మా దృఢ సంకల్పం.

సేవ చేయడానికి మరియు యోగ సద్గుణాలను, అలాగే శ్రీరాముడు, కృష్ణుడు మరియు శివుని సద్గుణాలను ఆచరించడానికి పతంజలితో అనుసంధానం అవ్వండి. సనాతన ధర్మాన్ని ఆచరించాలి, కేవలం బోధించకూడదు.

ఆస్థా మరియు ఇండియా టీవీ వంటి ఛానెళ్లను చూడటం ద్వారా లేదా యూట్యూబ్‌లోని కంటెంట్‌ను యాక్సెస్ చేయడం ద్వారా యోగా సాధనను రోజువారీ అలవాటుగా చేసుకోండి.

आस्था LIVE Everyday 5:00 am to 7:30 am and 8:00 pm | संस्कार Everyday 9:00 am | INDIA TV Everyday 8:00 am | YouTube Swami Ramdev | Acharya Bal Krishna

పతంజలి వారి పరిశోధన ఆధారిత ఆరోగ్య ఉత్పత్తులు, మందులు, అలాగే స్వదేశీ ఉత్పత్తులైన ఆవు నెయ్యి, దంత్ కాంతి, తేనె, కేశ కాంతి, షర్బత్, జ్యూస్‌లు కొనడానికి, గూగుల్‌లో "పతంజలి స్టోర్ నియర్ మీ" అని వెతకండి. ఈ ఉత్పత్తులు దేశవ్యాప్తంగా ప్రధాన స్టోర్లలో లభిస్తాయి. ఒకవేళ అక్కడ లభించకపోతే, వాటిని అందుబాటులో ఉంచమని మీ దుకాణదారుడిని కోరండి.

మరిన్ని వివరాల కోసం, పతంజలి ప్రధాన సంస్థల వెబ్‌సైట్‌లను సందర్శించండి.

సంపూర్ణ ఆరోగ్య ప్రయోజనాలను అనుభవించడానికి పతంజలి వెల్నెస్‌ను సందర్శించండి; నమోదు కోసం, దయచేసి సంప్రదించండి: 8954-666-111

భారతీయ శిక్షా బోర్డు మరియు పతంజలి సివిల్ సర్వీసెస్ అకాడమీకి సంబంధించిన విచారణల కోసం, సంప్రదించండి: 8954-555-999

యోగాంధ్ర

సత్యమేవ జయతే

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

యోగాంధ్ర-2026కు స్వాగతం

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి
సమక్షంలో

ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం, విజయవాడలో
అంతర్జాతీయ యోగా దినోత్సవ రాష్ట్ర స్థాయి వేడుక

తేదీ: జూన్ 21, 2026
సమయం: ఉదయం 5:30 గంటల నుండి 8 గంటల వరకు

ముఖ్య అతిథి : సుప్రసిద్ధ భారతీయ యోగా గురువు
శ్రీ రామ్ దేవ్ బాబా గారు

యోగాంధ్ర-2026 ప్రత్యేకతలు

1.33 లక్షల సెంటర్లలో అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు

'ఇంటింటికీ యోగా' అనే ప్రధాన థీమ్‌తో ఏడాది పొడవునా ప్రత్యేక కార్యాచరణ

2.6 లక్షల మంది ట్రైనర్లు సిద్ధం రికార్డు స్థాయిలో కోటి మందికి పైగా ప్రజలు రిజిస్ట్రేషన్

21-6Pg3exHMNWJQE_21-6Pg3exHMNWJQE.qxd 20/Jun/26 11:50 PM Page 1



# ఈ యేడాది వెంకన్నకు రెండు బ్రహ్మోత్సవాలు

## సెప్టెంబర్ 15 నుంచి సాలకట్ల, అక్టోబర్ 11నుంచి నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అత్యంత వైభవంగా జరిగే సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిదిరోజులు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరంగవైభవంగా జరిగే 'బ్రహ్మోత్సవాలు' ప్రధానం. ప్రతి మూడేళ్ళకోసారి అధికమాసం రావడంతో రెండు సార్లు బ్రహ్మోత్సవాలు టిటిడి నిర్వహిస్తుంది. సాధారణంగా సెప్టెంబర్మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్లో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండువారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారుచేస్తారు. భారతదేశంలోనే మరే ఆలయంలోనూ జరగని విధంగా ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలేశుని ఆలయంలో అంగరంగవైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు"కు దేశవిదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తారు. ఇష్టదైవమ్ వాహనసేవలను వీక్షించి పునీతులవుతారు. తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనాలపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగే భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. శ్రీవారి భక్తులకు ఈ ఏడాది అధికమాసం కావడంతో రెండుపర్యాయాలు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 15వతేదీ నుండి 23వరకు ,తిరిగి అక్టోబర్ 11నుండి 20వతేదీ వరకు కన్నులపండువగా బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలకు తేదీలు ఖరారుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు శ్రీవేంకటేశ్వరస్వామి ఎంతో ఆనందంతో, ప్రసన్నంగా వుంటారని, తనను సేవించ వచ్చిన భక్తులను చిరుదరహాసంతో కటాక్షిస్తారని అర్చకస్వాముల వాక్కు. వాహనసేవల్లో పాల్గొన్న భక్తులకు స్వామివారు కోరిన వరాలను ప్రసాదిస్తారనేది ఐతిహ్యం.ఉదయం పూట వాహనసేవలు 8గంటలకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభమవుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 14వతేదీ సాయంత్రం అంకురార్పణ, 15న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారంచుడుతుంది. సెప్టెంబర్ 19న రాత్రి గరుడసేవ ,23వతేదీ చక్రస్నానంతో ముగుస్తాయి. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవు. అక్టోబర్ 11న రాత్రి పెద్దశేషవాహనసేవ, 15న గరుడసేవ,20వతేదీ చక్రస్నానం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు.సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శన సమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు ఉండవు. టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సారథ్యంలో దేవదేవుని బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.



## నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** నారా భువనేశ్వరికి సీఎం చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి భార్య, తల్లి, వ్యాపారవేత్తగా మా జీవితాలకు భువనేశ్వరి వెలుగు అని కొనియాడారు. ఆమె సౌమ్యత, దయాగుణం ఎంతోమందికి స్ఫూర్తినిచ్చాయని, సమాజంలో మంచి మార్పు తీసుకురావాలనే ఆమె తపన ఎంతోమందికి స్ఫూర్తిఅని అన్నారు. ఒక అద్భుత వ్యక్తిని నా జీవిత భాగస్వామిగా పొందానని,జీవిత ప్రయాణాన్ని పంచుకుంటున్నందుకు ఎంతగానో కృతజ్ఞుడనై ఉన్నానని అన్నారు. ప్రతిరోజూ మా జీవితాలను ప్రకాశవంతంగా మారుస్తున్నందుకు ధన్యవాదాలన్నారు. రాబోయే కాలం భువనేశ్వరికి ఎంతో అద్భుతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

## అమ్మకు జన్మదిన శుభాకాంక్షలు: మంత్రి లోకేశ్

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రి నారా లోకేశ్ తల్లి భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనే ధైర్యం ఆమె సొంతం అని, ఇతరులకు



సాయం కోసం ఆమె చూపిస్తున్న అంకితభావం గొప్ప స్ఫూర్తి అని కొనియాడారు. ప్రేమ, మార్గదర్శకత్వంతో రోజూ జీవితాన్ని తీర్చిదిద్దుతున్న విలువలకు నా ధన్యవాదాలని అన్నారు. ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాగే సేవలందించాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సిఎం, డి.సిఎం పుట్టిన రోజు శుభాకాంక్షలు

**విజయవాడ,జూన్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టినరోజు శనివారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రపతికి రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బర్త్ డే విషెస్ తెలియజేశారు. ద్రౌపది ముర్ము మంచి ఆరోగ్యంతో ఉండాలని, దేశానికి ఆమె అందిస్తున్న గొప్ప సేవల్లో విజ యం సాధించాలని ఆకాంక్షిన్నాను అంటూ చంద్రబాబు పోస్ట్ చేశారు.నాయకులు కావాలనుకునే ప్రతి ఒక్కరికీ రాష్ట్రపతి ముర్ము నిజమైన స్ఫూర్తిదాయకమని పవన్ అన్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. నగర్ పంచాయతీ కౌన్సిలర్గా సేవలందించడం నుంచి భారతదేశ ప్రథమ పౌరాలిగా ఎదిగే వరకూ ఆమె సాగించిన ప్రయాణం అద్భుతమన్నారు. దేశసేవలో ఆమెకు మంచి ఆరోగ్యం,దృఢత్వం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని జగన్నాథస్వామిని ప్రార్థిస్తున్నాను అంటూ ఎక్స్లో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## అరుదైన వ్యాధిగ్రస్థులకు ప్రత్యేక పాలసీ

**విజయవాడ,జూన్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుదైన వ్యాధిగ్రస్థులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు ప్రత్యేక పాలసీ రూపొందించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైనట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. నేషనల్ పాలసీ ఫర్ రేర్ డీసీ జెస్2021కు అనుగుణంగా నూతన పాలసీని త్వరగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలు, బాధితులకు తోడ్పాటును అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అలాగే మూడు రిఫరల్ కేంద్రాలు, ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రేర్ డిసీజెస్ రిజిస్ట్రీ ఏర్పాటు, వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.మరోవైపు పాలసీ తయారీపై సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు సత్యకుమార్ తెలిపారు. మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని పాలసీ తయారీకి సలహాలు, సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. అతి త్వరలో పాలసీని రూపొందించి అరుదైన వ్యాధిగ్రస్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి సత్యకుమార్ ధీమా వ్యక్తం చేశారు.

# తిరుమల సమాచారం

## నేడు గోవిందరాజస్వామి పుష్పయాగానికి అంకురార్పణ



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల అనంతరం నిర్వహించే పవిత్ర పుష్పయాగ మహోత్సవానికినేటి ఆదివారం సాయంత్రం 5.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. 22న (రేపు)ఉదయం 9.30 గంటలకు స్నపన తిరుమంజనం, అనంతరం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4 గంటల వరకు పుష్పయాగ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సుగంధభరితమైన వివిధ రకాల పుష్పాలు, పవిత్ర పత్రాలతో గోవిందరాజస్వామికి విశేష అభిషేకం, అర్చనలు నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వామివారి వీధి ఉత్సవం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తనుంది. పుష్పయాగ సేవలో పాల్గొనదలచిన గృహస్తులు (ఇద్దరు) 516 రూపాయలు టికెట్ను కొనుగోలు చేసి ఈ దివ్యసేవలో భాగస్వాములు కావచ్చని ఆలయ అధికారులు తెలిపారు. ఈ ఏడాది మే 23 నుండి 31 వరకు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు, నిత్యకైంకర్యాలలో అర్చకులు, పరిచారకులు, అధికారులు, సిబ్బంది, భక్తుల వల్ల తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా ఈ పుష్పయాగాన్ని నిర్వహించడం ఆనవాయితీ అని అర్చకులు వివరించారు.ఈ దివ్య పుష్పయాగ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని టిటిడి కోరింది.

## వర్షాభావ పరిస్థితులెదురవుతున్నా వరుణయాగం జరిపించరా?

### సనాతనధర్మం ఇదేనా అంటూ భక్తుల ఆగ్రహం



**తిరుమల, జూన్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా వేసవికాలంలో అందునా నైరుతిరుతు పవనాలు సకాలంలో ప్రభావం చూపాల్సి ఉన్నా వర్షాలు కురవడంలేదు.పైగా నైరుతి ఈ ఏడాది పెద్దగా సహకరించదనేది వాతావరణ శాస్త్రవేత్తల సమాచారం. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. శేషాచలం కొండల్లోని తిరుమలలోనూ వర్షాభావంతో ఐదు ప్రధాన జలాశయాల్లో నీరు క్రమేణా తగ్గిపోతోంది. ప్రస్తుతానికి 80రోజులకు సరిపడే నీరు మాత్రమే అందుబాటులో ఉంది. జూన్ మూడవ వారం వచ్చేస్తున్నా అటు వర్షాలుగానీ ఇటు నైరుతి రుతుపవనాలు గానీ సానుకూలత చూపడం లేదు. దీంతో వర్షాభావం తప్పదని శాస్త్రవేత్తల సూచన. ఈ నేపథ్యంలో దేశం,రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండేందుకు టిటిడి ఆగమ పండితులుఆధ్వర్యంలో కరవు పోవడానికి,సమృద్ధిగా వర్షాలు కురవడానికి తిరుమలలో కారేరీష్టి వరుణయాగం, మహావరుణజపం నిర్వహించడం పరిపాటి. దీనివల్ల పుష్కలంగా వర్షాలు కురుస్తాయి. ఇప్పుడు జూన్ మూడవ వారంలోనూ ఎండతీవ్రత ఏప్రిల్,మేనెలను తలపింపజేస్తోంది. వర్షాభావ పరిస్థితులు తలెత్తుతున్నాయి. లోకకల్యాణార్థం కారేరీష్టి వరుణయాగం నిర్వహించాలని భక్తులు, ఆగమసలహామండలి కూడా చెబుతున్నారు. అయితే టిటిడి బోర్డుగానీ, టిటిడి అధికారులుగానీ ఆ దిశగా ఆలోచన చేయ లేకపోగా నిర్లక్ష్యంగా ఉంటున్నారనేది విమర్శలు. పైగా దేవునిపై నమ్మకంతో ఈ వరుణజపాలు, యాగాలు చేపడితే వరుణదేవుడు కరుణిస్తాడని అర్చకుల విశ్వాసం. మరీ టిటిడి పెద్దలు ఆ దిశగా ఎందుకు ఆలోచన చేయడంలేదనేది మాత్రం కొసమెరుపే. ఆగమపండితులు కూడా టిటిడి బోర్డుకు, అధికారులకు ఎందుకు సూచనలు చేయడం లేదనేది ఇప్పుడు అర్చకుల్లో చర్చనీయాంశం.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ చొరవతో తప్పిపోయిన బ్యాగ్ అప్పగింత

**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై భక్తుల రద్దీనియంత్రణతోబాటు సాఫీగా క్యూలైన్లు కదిలేలా, భక్తుల కదలికలను గమనించేలా ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్లో సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్నారు.భక్తులు తప్పిపోయినా, విలువైన వస్తువులు మరచిపోయినా వెంటనే కనిపెట్టి భక్తులకు అందిస్తున్నారు. తాజాగా తెలంగాణకు చెందిన భక్తుడు వంగ మల్లేష్ గౌడ్ అలిపిరి చెక్ పాయింట్ (స్కానర్) వద్ద తన బ్యాగును అనుకోకుండా తిరుమలకు దర్శనార్థం వస్తూ మరచిపోయారు. వెంటనే ఆయన తిరుపతి కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఫిర్యాదు చేయగా, సిబ్బంది సిసిటీవీ ఫుటేజీల ఆధారంగా బ్యాగును తీసుకెళ్లిన వాహనాన్ని గుర్తించారు. తిరుమల కమాండ్ కంట్రోల్ సెంటర్ను సంప్రదించాలని సూచించారు. దీంతో మల్లేష్ గౌడ్ రాత్రి శుక్రవారం 11:30 గంటలకు తిరుమల కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన సిబ్బంది వాహనాన్ని కనిపెట్టారు. తెల్లవారుజామున



3:30 గంటలకు బాలాజీ గెస్ట్ హౌస్ నంబర్ 4 వద్ద ఆ వాహనంలోని భక్తులను గుర్తించారు. వారిలో లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సమయంలో పొరపాటున ఆ బ్యాగు తమ వద్దకు వచ్చిందని, స్వామివారి దర్శనం కోసం వచ్చినట్లు తెలిపారు. ఆ బ్యాగ్ను పరిశీలించగా అందులోని అన్ని వస్తువులతో పాటు 50 గ్రాముల బంగారం కూడా యథాతథంగాఉండటంతో బ్యాగును వం గ మల్లేష్గౌడ్కు అప్పగించారు. ఈ సందర్భంగా భక్తుడు కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది చొరవ

# దీర్ఘకాలిక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిద్దాం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, జూన్ 20 ప్రభాతవార్త:** కాగితంపై ఉండే వివరాలు, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులను సరిగ్గా బేరీజు వేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకు రావడంలో రెవెన్యూ వ్యవస్థ సమర్థవంతంగా పని చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్లో జరిగిన రెవెన్యూ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. రెవెన్యూ వ్యవస్థ కీలక సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన సీనియర్ ఉద్యోగులను సత్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు రాజ్యాలు నపడడానికి రాజుల కాలాల నాటి నుండే రెవెన్యూ వ్యవస్థ ఉండేదని వేల సంవత్సరాల చరిత్ర కలిగిన శాఖలో ఆ గౌరవాన్ని కాపాడుకుంటూ వస్తున్న ఉద్యోగ వర్గానికి రెవెన్యూ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుత విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలు కార్యరూపం దాల్చాలంటే రెవెన్యూ వ్యవస్థ అత్యంత కీలకమైందని మంత్రి అన్నారు. దీర్ఘకాలిక సమస్యలను ముందుగా గుర్తించి నెలకు ఒక సమస్యపై పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించి పరిష్కార మార్గంతో ప్రజా ప్రతినిధులను సంప్రదించే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కలెక్టర్ను రామ్మోహన్ నాయుడు కోరారు.



పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సన్మానిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

పరిష్కారమే ప్రధానంగా రెవెన్యూ వ్యవస్థ సమస్యలను తీసుకోవాలని రామ్మోహన్ నాయుడు అన్నారు. పేపర్పై కనిపించే అంకెలకి క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే పరిస్థితులకు ఎంతో వ్యత్యాసం ఉందని వాటిని సరిగ్గా బేరీజు వేసుకుని ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో రెవెన్యూ వ్యవస్థ విలువైన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తోందని కితాబిచ్చారు. వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న శ్రీకాకుళం జిల్లాలో రెవెన్యూ అధికారులు తీసుకునే నిర్ణయాలు అత్యంత కీలకమని తెలిపిన రామ్మోహన్ నాయుడు వారి సహకారంతోనే జిల్లాలో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కార మార్గాలను చూపించాలని స్పష్టం చేశారు.

పలాస ఎయిర్పోర్ట్ నిర్మాణంలో ప్రజలకు అనుమా నాలను నివృత్తి చేసి జరిగే అభి వృద్ధిపై అవగా హన కల్పించాలని రెవెన్యూ అధికారులను రామ్మో హన్ నాయుడు కోరారు. 1866లో ప్రారంభమైన రెవెన్యూ వ్యవస్థ నేటికీ ప్రభుత్వ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తోం దన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రతిని ధులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. వివిధ మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ పరిపాలనా సిబ్బంది మరియు రెవెన్యూ సర్వీసెస్ అసోసి యేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలి

## ఎపి జెఎసి చైర్మన్ ఎ.విద్యాసాగర్

**విజయవాడ, జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని ఎ పి జె ఎ సి చైర్మన్ఎ.విద్యాసాగర్ అన్నారు విద్యాసాగర్ అధ్యక్షతన శనివారం విజయవాడ గాంధీనగర్లోని ఎన్జీవో హోమ్లో ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటేరియట్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని కీలక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఉద్యోగులకు జీతాలు సక్రమంగా చెల్లించడం, ఉద్యోగులపై నమోదైన కేసులను ఉపసం హరించుకోవడం, రూ.21 వేల కోట్ల బకాయిలను చెల్లించడం, ఉద్యోగ విరమణ



వయస్సును 62 సంవత్సరాలకు పెంచడం, మెమో 57 పై సానుకూల ఉత్తర్వులు, 8 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ ప్రక్రియకు ఆమోదం తెలిపి ప్రక్రియను ప్రారంభం చేయడం వంటి నిర్ణయాలను స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే ఉద్యోగుల ప్రధాన డిమాండ్ అయిన వేతన సవరణ కమిషన్ నియామకంపై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. 2023 నుంచి పీఆర్సీ లేకపోవడంతో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. జే ఏ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ కె ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారం లో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి పట్ల ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. జూలై నెలాఖరులోగా ప్రభుత్వం స్పందించకపోతే, జూలై 26వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా ఏపీజేఏసీ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేసి కార్యాచరణ చేయాలి. ఈ విషయంలో ఉద్యమానికి గాని, ఐక్య ఉద్యమాలకు గాని వెనుకాడే ప్రసక్తి లేదన్నారు.

## అందరికీ శుభాలు కలగాలి: నందమూరి మోక్షజ్ఞ



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** నందమూరి బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ త్వరలోనే సినీరంగంలోకి అడుగుపెట్టనున్నారు. శనివారం ఉదయంఆయన తిరుమలకు వచ్చారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం ఆయనకు వేదశీర్వచనం అందించిస్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన మోక్షజ్ఞను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్కు రూ.20 లక్షలు విరాళం

**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా ఉచిత అన్నప్రసాదాలు అందిస్తున్న ట్రస్ట్కు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. శనివారం ఉదయం హైదరాబాద్కు చెందిన వడ్లమూడి లలిత్ కుమార్, యలమంచిలి కృష్ణారావులు వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు ఇద్దరూ కలసి 20 లక్షలు రూపాయలు విరాళాలు అందించారు. దాతలు టిటిడి చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం చెక్కులను అందజేశారు.



# ఉగ్రకుట్ర కేసులో రెండో నిందితుడిపై ఛార్జ్షీట్

## విజయవాడ ప్రత్యేక కోర్టులో అభియోగపత్రం సమర్పించిన దర్యాప్తు సంస్థ

### ఒక వర్గం నేతలను లక్ష్యంగా దాడులకు ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ వెల్లడి

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో ఉగ్రవాద కార్యకలాపాల కోసం పేలుడు పదార్థాలను సేకరించిన కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో రెండో నిందితుడిపై శుక్రవారం విజయవాడలోని ప్రత్యేక ఎన్ఐఏ కోర్టులో అభియోగపత్రం (ఛార్జ్షీట్) దాఖలు చేసింది.షేక్ మన్సూర్ అలియాస్ మహమ్మద్ అలీ అలియాస్ విజయకుమార్ను నిందితుడిగా పేర్కొంటూ ఎన్ఐఏ ఈ ఛార్జ్షీట్ను సమర్పించింది. అతనిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం , భారతీయ న్యాయ సంహిత లోని వివిధ సెక్షన్ల కింద అభియోగాలు మోపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన షేక్ అమానుల్లా అలియాస్ అబూబకర్ సిద్దిఖీకి మహమ్మద్ అలీ అత్యంత సన్నిహితుడని, కుట్రలో కీలక పాత్ర పోషించాడని ఎన్ఐఏ వెల్లడించింది. ఈ కేసులో ఇప్పటికే అమానుల్లాపై ఫిబ్రవరి 2026లో ఎన్ఐఏ ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేశారు. 2025లో అమానుల్లా నివాసంలో జరిపిన సోదాల్లో పేలుడు పదార్థాలు, ఇతర కీలక సామాగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అమానుల్లానే మహమ్మద్ అలీని ఉగ్రవాదం వైపు ప్రేరేపించి, బాంబుల తయారీలో శిక్షణ ఇచ్చాడని దర్యాప్తులో తేలింది. అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ఒక రహస్య ప్రాంతానికి పేలుడు పదార్థాలను తరలించడంలో అలీ సహకరించాడని, అతను నకిలీ పత్రాలతో తన గుర్తింపును దాచి నివసిస్తున్నాడని ఎన్ఐఏ పేర్కొంది. ఒక వర్గానికి చెందిన నేతలను లక్ష్యంగా చేసుకుని హత్యలు చేయడం ద్వారా సమాజంలో భయాందోళనలు సృష్టించి, దేశంలో షరియా చట్టాన్ని స్థాపించాలనే ఎజెండాతో వీరిద్దరూ కుట్ర పన్నారని ఎన్ఐఏ వివరించింది. మహమ్మద్ అలీ 1999లో తమిళనాడులో జరిగిన బాంబు పేలుళ్ల కేసులోనూ నిందితుడిగా ఉండి, పరారీలో ఉన్నట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పోలీసుల నుంచి ఈ కేసును స్వీకరించిన ఎన్ఐఏ, లోతైన దర్యాప్తును కొనసా గిస్తోంది. ఈ క్రమంలో అవసరమైతే అదనపు ఛార్జ్షీట్లు దాఖలు చేసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

# సాయికృష్ణ అదృశ్యం కేసు దర్యాప్తు ముమ్మరం

## స్వర్గపురి శ్మశానవాటికను పరిశీలించిన పోలీసులు

**విజయవాడ,జూన్ 20. ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో సాయికృష్ణ అదృశ్యం కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. సాయికృష్ణ డెడ్బాడీని స్వర్గపురి శ్మశానవాటికలో దహనం చేశారని ఆరోపణలు వస్తుండటంతో అక్కడ ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. మే 24, 25 తేదీల్లో స్వర్గపురి శ్మశానంలో జరిగిన గుర్తుతెలియని మృతదేహాల దహనంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మే 23వ తేదీ రాత్రి 8 గంటలకు రెండు గుర్తుతెలియని మృతదేహాలను స్వర్గపురికి తీసుకువచ్చినట్లు సిబ్బంది చెబుతున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత స్వర్గపురిలోకి మృతదేహాలకు ప్రవేశం ఉండదు. దీంతో స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్ ఫోన్లో చెప్పటంతో రెండు మృతదేహాలను సిబ్బంది స్వర్గపురి మార్చురీలో ఉంచారు. రెండు మృతదేహాలను మే 24న ఖననం చేసినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ రెండు మృతదేహాలు 40 ఏళ్ల పై బడిన వారివిగా రికార్డుల్లో నమోదు అయ్యింది. 23 ఏళ్ల యువకుడిని దహనం చేసినట్లుగా ఎలాంటి రికార్డు నమోదు కాలేదు. స్వర్గపురిలో ఎలక్ట్రిక్ దహనాలు చేసే బాషాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

విచారణ నిమిత్తం బాషాను పోలీస్స్టేషన్కు తీసుకెళ్లారు. బాషా ఫోన్ను సీఐ పవన్ కిషోర్ స్వాధీనం చేసుకున్నారు. సాయికృష్ణ అదృశ్యంపై కృష్ణలంక పీఎస్లో విచారణ చేప ట్టారు. ఏసీపీ దైవప్రసాద్ బృందం టాస్క్ఫోర్స్ పోలీసులను ప్రశ్నిస్తున్నారు. మార్కాపురం నుంచి సాయికృష్ణను విజయవాడ తీసుకొచ్చారా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. ఏసీపీ స్టేషన్లో విధులు నిర్వహించిన సిబ్బంది నుంచి స్టేట్మెంట్లు రికార్డ్ చేస్తున్నారు. ఇక తాజా సమాచారాన్ని అనుసరించి సాయికృష్ణ అదృశ్యం కేసు. మలుపులు తిరుగుతూ స్వర్గపుర్తి శ్మశానవాటికకు చేరింది. సాయికృష్ణను హత్య చేసి, అతని డెడ్బాడీని స్వర్గపురిలో గుట్టుచప్పుడు కాకుండా దహనం చేశారనే ఆరోపణల నేపథ్యంలో... పోలీసులు అక్కడకు వెళ్లి ఆధారాలు సేకరిస్తున్నారు.మే 23వ తేదీ రాత్రి 8 గంటలకు గుర్తు తెలియని మృతదేహాలను శ్మశానవాటికకు తీసుకు వచ్చినట్టు సిబ్బంది చెబుతున్నారు.

మే 24న వాటిని దహనం చేయడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. రికార్డుల్లో మృతదేహాలు 40 ఏళ్లకు పైబడిన వారివిగా ఉన్నాయి. సాయికృష్ణలాంటి యువకుడి దహన రికార్డులు ఎక్కడా లేవు. ఈ వ్యవహారంలో స్వర్గపురిలో ఎలక్ట్రిక్ దహనాలు నిర్వహించే బాషా అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సీఐ పవన్ కిశోర్ అతని ఫోన్ను స్వాధీనం చేసుకుని లీగల్ కాల్ డేటాను పరిశీలిస్తున్నారు.

# మొదలైన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

## సిద్ధమవుతున్న మాడవీధుల సూచిక బోర్డులు




**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సాఫీగా కొండ ముస్తాబు చేసేందుకు అవపరమైన పనులు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, అలం కరణలు, మాఢవీదుల్లోకి వెళ్ళేందుకు ప్రవేశ నిష్క్రమణ మార్గాల సూచికబోర్డులు, అవసరమైన స్టాండ్లు ఇలా మెల్లగా సకల సౌకర్యాల కల్పన పనులు మొదలయ్యాయి. శ్రీవారికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్సవాలు నిర్వహిస్తాడని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిది రోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహనసేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో తిరుమలేశునికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని తిరుపతి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా చూడనున్నారు. దానికితోడు అదే సెప్టెంబర్లో పెరటాసి శనివారాలు కూడా రానుండటంతో భక్తుల రద్దీ పెరిగే అవకాశాలు ఉన్నాయి.

21-6pg4_21-6pg4.qxd 20/Jun/26 11:38 PM Page 1



# ఆహారమే విషతుల్యమైతే..

దేవిప్రసాద్ బొందలపాటి

'ఆహారమే ఔషధం" అనే భారతీయ జీవన తత్వం నేడు ఆహారమే విషం'గా మారుతోందా అనే ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు పండుగల సమయంలో మాత్రమే కల్తీ ఆహారంపై వార్తలు వినిపించేవి. కానీ ఇప్పుడు ఉదయం తాగే పాల నుంచి రాత్రి భోజనంలో ఉండే పనీర్ వరకు, పిల్లలు తినే చాక్లెట్ల నుంచి ఇంట్లో వాడే నెయ్యి వరకు, హోటళ్లలో ఉపయోగించే అల్లంవెల్లుల్లి పేస్ట్ నుంచి వీధి వ్యాపారులు విక్రయించే మసాలాల వరకు దాదాపు ప్రతి ఆహార ఉత్పత్తిపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో గత కొన్నేళ్లుగా వెలుగులోకి వస్తున్న వరుస కల్తీ కేసులు ప్రజారోగ్య వ్యవస్థను అప్రమత్తం చేస్తున్నాయి. టన్నుల కొద్దీ నకిలీ ఆహార పదార్థాలు పట్టుబడుతున్నా, మార్కెట్‌లో వాటి ప్రవాహం మాత్రం తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. దర్యాప్తుసంస్థల ప్రకారం ఇది విడివిడిగా జరిగే నేరం కాదు. కోట్ల రూపాయల టర్నోవర్‌తో నడుస్తున్న ఒక వ్యవస్థీకృత నేర నెట్‌వర్క్‌గా మారింది. గతంలో కల్తీ అంటే పాలలో నీళ్ల కలపడం, మిరప పొడిలో ఇటుకపొడి కలపడం వంటి చిన్నస్థాయి మోసాలు మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు సాంకేతికత, ప్యాకేజింగ్, బ్రాండింగ్‌ను ఉపయోగించి భారీ స్థాయిలో నకిలీ ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. గడువు ముగిసిన ఉత్పత్తులకు కొత్త లేబుళ్లు అతికించడం, కుళ్లిపోయిన ముడి పదార్థాలను రసాయనాలతో శుభ్రపరచి మళ్లీ వినియోగించడం, కృత్రిమ రంగులు, ఫ్లేవర్లు, రసాయనాలు కలిపి నాణ్యమైన ఉత్పత్తుల్లా విక్రయించడం, ప్రముఖ బ్రాండ్లను పోలిన ప్యాకెట్లలో నకిలీ సరుకులను మార్కెట్‌లోకి పంపించడం వంటి అక్రమాలు సాధారణమైపోయాయి. తెలంగాణలో అధికారిక గణాంకాల ప్రకారం పరీక్షించిన 18,283 ఆహార నమూనాల్లో 2,642 నమూనాలు నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలింది. అంటే ప్రతి 100 నమూనాల్లో దాదాపు 15 నమూనాలు కల్తీ లేదా నాణ్యత లోపాలతో ఉన్నాయన్న మాట. 2021 నుంచి 2024 మధ్య పరీక్షించిన 15,702 నమూనాల్లో 2,387 నమూనాలు కూడా ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్‌లో 2023- 2026 మధ్య 16,700 ఆహార నమూనాలను పరీక్షించగా సుమారు 1,400 నమూనాలు నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. అంతేకాదు, 2018- 2022





మధ్య ఆహార కల్తీకి సంబంధించిన 14,745 కేసులు నమోదవడం రాష్ట్రంలో సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. దేశంలో అత్యధిక ఆహార కల్తీ కేసులు నమోదైన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలిచింది. ఆహార కల్తీ కేవలం ఆర్థిక నేరం మాత్రమే కాదు, ప్రాణాలను కూడా బలితీసే ప్రమాదకర నేరం. ఆంధ్రప్రదేశ్‌లో విషపూరిత రసాయనం కలిసిన పాలను సేవించడం వల్ల 16 మంది వరకు ప్రాణాలు కోల్పోయిన ఘటన దీనికి నిదర్శనం. పాలలో కలిసిన ఎథిలీన్ గ్లైకాల్ వంటి రసాయనాలు మూత్రపిండాలు, నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కల్తీ ఆహారంలో ఉపయోగించే కృత్రిమ రంగులు, రసాయనాలు, నాసిరకం నూనెలు, గడువు ముగిసిన పదార్థాలు వెంటనే ప్రభావం చూపకపోయినా, దీర్ఘకాలంలో కాలేయం, మూత్రపిండాలు, గుండె, జీర్ణవ్యవస్థ, హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. పిల్లలు, గర్భిణులు, వృద్ధులు ఈ ప్రమాదానికి మరింత సులభంగా గురవుతారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి వంటి నగరాల్లో పాల ఉత్పత్తులు, పనీర్, నెయ్యి, వెన్న, కోవా, చికెన్, మసాలా పొడులు, బేకరీ ఉత్పత్తులు, సాస్‌లు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వంటి ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఏర్పడింది. అయితే నాణ్యమైన ఉత్పత్తి, పర్యవేక్షణ అంతే వేగంగా పెరగకపోవడంతో అక్రమార్కులకు అవకాశం దొరికింది. ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో నెయ్యిలో వనస్పతి కలపడం, పనీర్ స్థానంలో చీజ్ అనలాగ్ ఉత్పత్తులు విక్రయించడం, గడువు ముగిసిన ముడి పదార్థాలతో స్వీట్లు తయారు చేయడం, రంగులు, సువాసనలతో నాసిరకం ఉత్పత్తులను నాణ్యమైనవిగా చూపించడం వంటి అక్రమాలు బయటపడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో కల్తీ ఆహార నేరాలను అరికట్టేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్ (హెచ్ ఫాస్ట్) తక్కువ కాలంలోనే సంచలన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చింది. మార్చిలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక బృందం కేవలం మూడు నెలల్లోనే 61కిపైగా కేసులు నమోదుచేసింది. 64 మందిని అరెస్టు చేసింది. 14,685 కిలోల కల్తీ ఆహార పదార్థాలు స్వాధీనం చేసుకుంది. 400 లీటర్ల కల్తీ ద్రవ పదార్థాలను గుర్తించింది దాడుల్లో రోజువారీ వినియోగించే పనీర్, పాల ఉత్పత్తులు, అల్లంవెల్లుల్లి పేస్ట్, టీ పొడి, నెయ్యి, వంట నూనెలు, బేకరీ ఉత్పత్తులు, చాక్లెట్లు, చికెన్, మసాలాలు, స్నాక్స్ తదితర ఉత్పత్తుల్లో కల్తీ జరుగుతున్నట్లు బయటపడింది. గడువు ముగిసిన ఉత్పత్తులకు కొత్త లేబుళ్లు అతికించడం, కుళ్లిపోయిన అల్లం, వెల్లుల్లిని రసాయనాలతో శుభ్రపరచి పేస్ట్ తయారు చేయడం, టీ పొడిలో కృత్రిమ రంగులు, గడువు ముగిసిన ఆకులు కలపడం, పనీర్ పేరుతో చీజ్ అనలాగ్ ఉత్పత్తులు విక్రయించడం, చిన్నారుల చాక్లెట్లలో గడువు ముగిసిన ఫ్లేవర్ల వినియోగం, అపరిశుభ్ర పరిస్థితుల్లో బేకరీ ఉత్పత్తుల తయారీ, పాడైన చికెన్ నిల్వ చేసి విక్రయించడం, భారీ మొత్తంలో చికెన్ వ్యర్థాల అక్రమ రవాణా చేయడాన్ని గుర్తించారు. మల్లేపల్లిలో నిర్వహించిన దాడిలో 1,090 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, 875 కిలోల ముడిసరుకు, అసిటిక్ యాసిడ్, కృత్రిమ రంగులు స్వాధీనం చేసుకున్నారు. టీ పొడి రాకెట్‌పై దాడుల్లో 3,000 కిలోల కల్తీ టీ పొడి, 1,500 కిలోల గడువు ముగిసిన టీ పొడి గుర్తించారు. తాజాగా 825 కిలోల పనీర్, చీజ్ అనలాగ్ ఉత్పత్తులు, 325 కిలోల పాడైన చికెన్, అలాగే 90 టన్నుల చికెన్ వ్యర్థాలు కూడా పట్టుబడ్డాయి. దర్యాప్తులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఒక యూనిట్‌పై చర్యలు తీసుకున్న వెంటనే మరో పేరుతో కొత్త యూనిట్ ఏర్పాటు చేసి అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు అనేక కేసుల్లో గుర్తించారు. తయారీ, నిల్వ, ప్యాకింగ్, రవాణా, మార్కెటింగ్ వంటి ప్రతి దశలో వేర్వేరు వ్యక్తులు ఉండటంతో చట్టరీత్యా సరైన చర్యలు లేకపోవడం వల్ల అక్రమార్కులు పుట్టగొడుగుల్లా పుట్టుకు రావడమే కాకుండా, చిన్నచిన్న జరిమానాలతో తిరిగి పరిశ్రమలను మరో పేరుతో ఏర్పాటు చేస్తున్నారు. మార్కెట్లోకి నకిలీ, కల్తీ ఉత్పత్తులను జొప్పిస్తున్నారు. కల్తీఆహారాన్ని అరికట్టేందుకు ప్రతిజిల్లాలో ప్రత్యేక ఆహారనిఘా బృందాలు ఏర్పాటుచేయాలి. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సుల డిజిటల్ పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉంది. హోటళ్లు, బేకరీలు, క్యాటరింగ్ సంస్థలపై నెలవారీ తనిఖీలు నిర్వహించాలి. గోదాములు, కోల్డ్ స్టోరేజీలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. కల్తీ నిరూపితమైతే లైసెన్సు లనుశాశ్వతంగా రద్దు చేయాలి. పునరావృత నేరాలకు కఠినశిక్షలు అమలు చేయాలి. ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ల సంఖ్య పెంచడంతోపాటు ప్రత్యేక న్యాయవ్యవస్థద్వారా కేసుల విచారణ వేగవంతం చేయాలి. ప్రభుత్వం, పోలీసులు, ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఎంత చురుకుగా ఉన్నా వినియోగదారులు అప్రమత్తంగా లేకపోతే ఈ పోరాటం విజయవంతంకాదు. ప్రతి కొనుగోలుకు బిల్లుతీసుకోవాలి. తయారీ, గడువు తేదీలు పరిశీలించాలి. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ నుధృవీకరించాలి. అసాధారణంగా తక్కువ ధరలకు లభించే ఉత్పత్తులవిషయంలో అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద ఉత్పత్తులపైవెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఒక వ్యక్తి జేబులోని డబ్బును దొంగిలిస్తే అదిఆర్థికనేరం. కానీ అతను తినే ఆహారాన్నే కలుషితంచేసి ఆరోగ్యాన్నిదెబ్బతీస్తే అది సమాజంపైనే దాడి. తెలుగు రాష్ట్రాల్లో వెలుగుచూస్తున్న వరుస కల్తీకేసులు ఇదేవాస్తవాన్ని గుర్తుచేస్తున్నాయి. ఆహార భద్రత అనేది ఒక్క ప్రభుత్వ బాధ్యత కాదు. రైతునుంచి తయారీదారువరకు, వ్యాపారి నుంచి హోటల్ యజమాని వరకు, పోలీసు నుంచి ఫుడ్‌సేఫ్టీ అధికారి, చివరకు వినియోగదారుడి వరకుప్రతి ఒక్కరూ ఈగొలుసులో భాగస్వాములే. ఆహార భద్రతను ప్రజా ఉద్యమంగా మార్చగలిగితేనే 'ఆహారమే ఔషధం అనే భావనను మళ్లీ సార్థకం చేయగలం.

---

# చీలికల కాలం!

మహారాష్ట్ర

ఎ.వి.వి ప్రసాద్

పార్టీలలో చీలికలే ప్రస్తుత రాజకీయ పరిణామాలుగా కనిపిస్తున్నాయి. ఏ పార్టీలో ఎందుకు చీలిక వస్తున్నదో, చీలిన గ్రూపు ఏ పార్టీలో కలుస్తున్నదో అంతాఅనూహ్యంగా ఉంటోంది. తాజాగా మమతా బెనర్జీ పార్టీ ఎదుర్కొంటున్న సంక్షోభం మరుగున పడకుండానే మహారాష్ట్రలోని శివసేనలో కూడా కొత్త సంక్షోభం మొదలయింది. గత శుక్రవారానికి ఆరు పదులవయసు నిండి షష్టిపూర్తి చేసుకొన్న ఆ పార్టీ రెండోసారి పెద్ద కుదుపునకు గురికావడం ఆశ్చర్యం కలిగించే విషయమే. అరవయ్యేళ్ల క్రితం బాల్ థాకరే ఆ పార్టీని ఏర్పాటు చేసినప్పుడు అదో గొప్ప సంచలనం. మరాఠీ ప్రజల హక్కులు, మహారాష్ట్ర ప్రాంతీయ గుర్తింపు భావజాలంతో 1966 జూన్ 19 న ఆయన పార్టీని ప్రారంభించిన తర్వాత రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా ఏర్పడి జాతీయ రాజకీయాలను సైతం ఎంతగానో ప్రభావితం చేసింది. మహారాష్ట్రలో శివసేనతో పొత్తు కుదరకపోతే గెలవలేని పరిస్థితిని జాతీయ పార్టీలకు సైతం కల్పించింది. సింహం సింగిల్ గానే పోరాడుతుందన్నట్లు శివసేన కూడా రెండు దశాబ్దాల పాటు ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగింది. తర్వాత అనివార్య పరిస్థితుల్లో ఒకసారి కాంగ్రెస్‌తో, మరోసారి బిజెపితో కలిసి పోటీ చేసింది. ఎవరితో చేతులు కలిపినా చివరికి పైచేయి శివసేనది గానే ఉండేది. అధికారంలో ఉన్నా, లేకపోయినా బాల్‌థాకరే ఉన్నంతకాలం'పెద్దపులి' తరహాలోనే శివసేన కనిపించేది. ఆ తర్వాత కాలం మారింది. 2022 లో ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో జరిగిన తిరుగుబాటు శివసేనకు ఓ పెద్ద కుదుపు అనే చెప్పాలి. బాల్ థాకరే కుమారుడు ఉద్ధవ్ థాకరే పార్టీని సమైక్యంగా ఉంచలేకపోయారో, లేక ఇతరేతర ప్రభావాలు పనిచేశాయో గాని శివసేన మొదటిసారి రెండుగా చీలిపోయింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో షిండే శివసేనకు 57సీట్లు రాగా, ఉద్ధవ్ సేనకు 20 మాత్రమే వచ్చాయి. బిజెపి అండతో షిండే మంచి ఊపుమీద ఉన్నా, ఉద్ధవ్ మాత్రం పార్టీ ఉనికిని కాపాడుకొనే యత్నంలో కొట్టుమిట్టాడుతున్నారు. బాల్ థాకరే ఉన్నప్పుడు సమైక్య పార్టీకి 20శాతం పైగా ఓట్లుఉండగా, పార్టీతో పాటు ఓట్లు కూడా చీలిపోయి షిండే గ్రూపునకు దాదాపు 12శాతం, ఉద్ధవ్ గ్రూపునకు 9 శాతం ఓట్లు వచ్చాయి. ఈ దశలో ఉద్ధవ్ సేనలో మరో చీలిక అనివార్యంగా కనిపించడం ఆశ్చర్యకరమైన పరిణామమే. 'ఆపరేషన్ టైగర్' పేరుతో అధికార పార్టీ చేపట్టిన ఆకర్షణ ప్లాన్ ఇప్పుడుచాలామంది ఎంపీలపై వలవేసింది. గతవారం ఆ వలలో ఆరు గురు ఉద్ధవ్‌ఎంపీలు పడడం అందరిని ఉలికి పాటుకు గురి చేసింది. ఆ ఆరుగురు



ఉద్ధవ్ థాకరే

ఇంతకాలం ఉద్ధవ్ గ్రూపులో ఎంతో విధేయత కలిగినవారే. సంజయ్‌జాదవ్, సంజయ్ దేశ్‌ముఖ్, సంజయ్ పాటిల్, నగేశ్ పాటిల్, నింబాల్కర్, బాబాసాహెబ్ వాక్చౌరే గత బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి తమను ప్రత్యేక వర్గంగా గుర్తించాలని కోరారు. దానిని స్పీకర్ వెంటనే ఆమోదించేశారు కూడా. అక్కడితో ఉద్ధవ్ శివసేన రెండుగా చీలినట్లయింది. ఇక ఉద్ధవ్ వైపు మిగిలింది ముగ్గురు ఎంపీలే. షిండే బలం 13 ఎంపీలకు పెరిగింది. నాలుగు సంవత్సరాల క్రితం శివసేనలో షిండే చీలిక తెచ్చినపుడు అతడేం చేయగలడనే అంతా భావించారు. కానీ ఆయన వెంటనే సిఎం కావడమే గాక తర్వాత వచ్చిన ఎన్డీయే ప్రభుత్వంలో డిప్యూటీ సిఎం పదవి చేపట్టారు. అందుకు కారణాలు వేరే ఉన్నాయి. ఇప్పుడు బలంపెరగడంతో ముందు ముందు ఆయన స్థాయి మళ్లీ మారవచ్చు. కేంద్ర మంత్రి కాగలరనే మాట కూడా వినిపిస్తోంది. శుక్రవారం శివసేన షష్టిపూర్తి సమావేశంలో ఉద్ధవ్ మాట్లాడుతూ తాను పార్టీ నాయకత్వం నుంచి తప్పుకొనడానికి సిద్ధంగా ఉన్నానంటూ ఎంతోవేదనగా అన్నారు. అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానన్న ఉద్ధవ్ ఇక పార్టీని ఏం ఉద్ధరిస్తారనే అనుమానం అందరిలో కలిగించారు. మరో సమావేశంలోషిండే మాట్లాడుతూ 'ఇది ట్రైలర్ మాత్రమే, అసలు సినిమా ముందుంది' అనడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. బహుశా మిగిలిన ముగ్గురు ఉద్ధవ్ ఎంపీలు కూడా జారిపోవచ్చనే అనుమానం అందరిలో కలుగుతోంది. ఎంతో ఉన్నతస్థానానికి ఎదిగిన శివసేన ఇలా ముక్కల వడానికి ఉద్ధవ్ బలహీనతలు కూడా కారణమనే చెప్పాలి. సొంత అనుచరగుణానికి పార్టీలో ఇచ్చిన ప్రాధాన్యం నిబద్ధతతో పనిచేసిన నాయకులకు ఇవ్వలేదనే ఆరోపణలు ఉద్ధవ్‌పై ఉన్నాయి. ఆయన కుమారుడు ఆదిత్యథాకరే పెత్తనం ఎక్కువ కావడం, ఆయన కనుసన్నల్లోని వారికే పార్టీపదవులు లభిస్తూండడం తిరుగుబాట్లకు ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. తన గ్రూపును కాంగ్రెస్‌లో విలీనం చేయాలని ఒకసారి, బిజెపిలో విలీనం చేయాలని మరోసారి ఉద్ధవ్ భావించడం కూడా పార్టీలో వ్యతిరేకతను పెంచింది. ఆయన వద్ద ఒక స్థిరమైన ఆలోచన లేనందువల్లే పార్టీలో తాజా చీలికకు దారితీసిందని కూడా అంటున్నారు. లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడం కోసం బిజెపియే పార్టీల్లో చీలికలను ప్రోత్సహిస్తున్నదనే ఆరోపణలున్నా, పార్టీలు దృఢంగా ఉంటే ఏం చేయగలుగుతుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఉద్ధవ్ శివసేనలో చీలిక వార్తలు వినిపిస్తున్న తరుణంలోనే సమాజ్‌వాదీపార్టీ, శరద్‌పవార్ ఎన్సీపీలో కూడా చీలికలు రాబోతున్నాయనే వార్తలు గుప్పుమన్నాయి. ఎస్పీలోని అంతర్గత విభేదాలవల్ల దాదాపు 25మంది ఎంపీలు గోడ దాటే ప్రయత్నం చేస్తున్నట్లుగా వినిపిస్తోంది. అలాగే శరద్ ఎన్సీపీలో 8మంది ఎంపీలుండగా, ఐదుగురు ప్లేటు ఫిరాయించవచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఏక్షణంలో ఏదైనా జరగవచ్చు. రాజకీయ పరిణామాలుహఠాత్తుగా సంభవిస్తున్నాయి. గోడమీద పిల్లులు ఎక్కువవుతున్నాయి. ఇండియా కూటమిబలపడకుండా చేయడమనే వ్యూహం కూడా ఈ పరిణామాల వెనుక ఉండవచ్చు. ఏదిఏమైనా ప్రాంతీయ పార్టీలకు ఇది చీలికల కాలమనే అనుకోవాలి. ●

---

# అట్టుడుకుతున్న అంతర్గత సంక్షోభం

బొలీవియా

గన్ని మోహన్

అశాంతి, అల్లర్లు, విధ్వంసం రాస్తారోకో దిగ్బంధనాలతో అట్టుడికిపోతున్న దేశాల్లో ఇప్పుడు దక్షిణ అమెరికా దేశం బొలీవియా కూడా చేరింది. ఐదుదేశాల సరిహద్దులున్న ఈ చిన్న దేశంలో అధ్యక్షుడు తక్షణమే రాజీనామా చేయాలన్న ఏకైక డిమాండ్‌తో 40రోజులుగా జరుగుతున్న ఆందోళనఉధృత రూపం దాల్చడంతో దేశం మొత్తం అత్యవసర స్థితిని ప్రకటించారు. అధ్యక్షుడు రోడ్రిగో పాజ్ ఎన్నికై కేవలం ఆరునెలలే అయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలోఘోరంగా విఫలమయ్యారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విస్మరించారని పేర్కొంటూ ఆయన అధ్యక్ష పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని తక్షణమే దిగిపోవాలంటూ నిరసనకారులు ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని లాపాజ్, టిలాటా, ఇంగావి ప్రావిన్స్, ఎల్ ఆల్టో వంటినగరాల్లో ఆందోళనకారులు రహదారులన్నింటినీ మూసివేయడంతో ఇతర ప్రాంతాలతో ఈ నగరాలు కటాఫ్ అయ్యాయి. దేశవ్యాప్తంగా ఆహారం, మందులు, నిత్యావసరసరుకుల రవాణాకు తీవ్రమైన ఆటంకాలు ఏర్పడటం, ఇంధన కొరత కూడా పతాకస్థాయికి పెరిగిపోయి సంక్షోభంలోకి నెట్టివేసింది. నిత్యావసర వస్తువులు అందుబాటులోకి రావడంలేదు. దేశంలో రాజకీయ ఆర్థికసంక్షోభం మరింతగా ముదురుతుండటంతో ప్రజాగ్రహాన్ని చల్లార్చేందుకే అత్యవసర స్థితి విధించాల్సి వచ్చిందని, చర్చలకు వారు అంగీకరించడం లేదని ప్రభుత్వ వర్గాలు ప్రకటించడంతో ఆందోళనలు మరింత ఉధృతం అయ్యాయి. ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, వేతనాలు తక్కువగాఉండటంతో ప్రజల్లో అసంతృప్తి పేరుకుపోయింది. తమ మద్దతుతో ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన అధ్యక్షుడు తమ సమస్యలు పెడచెవిన పెట్టారని నిరసనకారులు ఆక్రోశిస్తున్నారు. ఏడునెలలకాలంలోనే అధ్యక్షుడు రోడ్రిగోపాజ్‌పై పతాకస్థాయిలో అసమ్మతి రాజుకుంది. ప్రతిపక్ష కుట్రఅనేందుకు కూడా వీలులేని విధంగా దేశంమొత్తం రైతులు, కార్మికులు, ఉద్యోగులు అందరూ ఆందోళనల్లో పాల్గొనడంతో పాజ్‌కు గడ్డుపరిస్థితులు ఏర్పడ్డాయి. బొలీవియాలో రెండుదశాబ్దాలపాటు అధికారంలో ఉన్న మూవ్‌మెంట్‌టు వార్డ్ సోషలిజం ఎంఎఎస్ పార్టీ పాలనకు ముగింపు పలికి అధ్యక్షుడు రోడ్రిగో పాజ్‌కు పట్టం కట్టారు. కానీ పాలనలోకి వచ్చి ఏడునెలలు అవుతున్నా ప్రజామోదయోగ్యమైన పనులు ఏ ఒక్కటీ చేపట్టలేదన్న అక్కసుప్రజల్లో పెరిగిపోయింది. గతంలో సైనిక చర్యల కారణంగా పలువురు బొలీవియా అధ్యక్షులు పదవులు కోల్పోయారు కూడా. ఇప్పుడు అత్యవసరపరిస్థితి అమలుకు వస్తే పాజ్ పరిస్థితి కూడా అదే అవుతుందన్న భావన కూడా అధికార పార్టీలో వ్యక్తం



రోడ్రిగో పాజ్

అవుతోంది. బ్రెజిల్, పరాగ్వే, పెరూ, చిలీ దేశాల సరిహద్దులతో ఉన్న బొలీవియా దిగువ మధ్యాదాయ దేశాల జాబితాలో ఉంది. తలసరి జిడిపి 4421 డాలర్లు మాత్రమే. జిడిపి కూడా 80.74 బిలియన్‌డాలర్లు. దేశ జనాభా కూడా 12.7 మిలియన్ల మందిమాత్రమే ప్రతి చదరపు కిలోమీటరుకు 10.5 మంది మాత్రమే నివసించే వీలున్న ఈ చిన్నదేశంలో ఒక్కసారిగా ప్రజల్లో పాలకులపై అసమ్మతి రాజుకుంది. ఇంధన ధరలు స్థిరీకరించాలని, అనవసర భూసంస్కరణలు రద్దుచేయాలన్న డిమాండ్లతోపాటు వేతనాలు పెంచాలని, ఇంధనం, డాలర్ నిధుల కొరతను అరికట్టాలని కోరుతూ పాజ్ తక్షణమే రాజీనామా చేయాలని పట్టుబడుతున్నారు. నిరసనలకకు పాల్పడుతున్న గ్రూపుల్లో అత్యధిక శాతం మాజీ వామపక్ష అధ్యక్షుడు ఇవో మోరేల్స్‌కు చెందినవారే ఉన్నారని రోడ్రిగో వర్గం ఆరోపిస్తోంది. దేశంలోని సుమారు 90 రహదారులన్నింటినీ దిగ్బంధనం చేయడంతోనే సంక్షోభం పతాకస్థాయికి చేరకుండా కట్టడిచేయాల్సి వస్తోందని పాజ్ చెపుతున్నారు. అయితే ఆందోళనకారులు మాత్రం పాజ్ దిగిపోయేంతవరకూ తగ్గేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. పరిస్థితులను చూస్తుంటే అత్యవసరస్థితి నిబంధనలు ఉల్లంఘించేటట్లు కనిపిస్తున్నది. ఇక సైనిక చర్య తప్పదన్న భావన కూడా ప్రభుత్వంలో ఉంది. అదే జరిగితే గత అధ్యక్షులకు ఎదురయినఉద్వాసన పరిస్థితులే రోడ్రిగోను కూడా చుట్టుముడతాయని ఆదేశ రాజకీయ పండితులు నిర్వచిస్తున్నారు. గతంలోని వామపక్ష అధ్యక్షుడు దేశంలో ఉన్న అమెరికా డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీని బహిష్కరించారు. ఆ తర్వాత 18ఏళ్లకు ఇప్పుడు బొలీవియా యుఎస్‌తో కలిసి డ్రగ్స్ మాఫియా కట్టడికి సంయుక్త కార్యాచరణ అమలు చేస్తున్నది. దీనితో ఇప్పుడు నిరసనల్లో డ్రగ్ కార్టెల్ హస్తం కూడా ఉండి ఉంటుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అధ్యక్షుడు పాజ్‌కు పరిసరాల్లోని చిన్న దేశాల మద్దతు సంపూర్ణంగా ఉంది. ఎలాంటి పరిస్థితుల్లో అయినా కూడా బొలీవియాకు అండగా నిలుస్తామని వారంతా గత ఫ్లోరిడా సదస్సులోనే పాజ్‌కు భరోసా ఇచ్చారు. కొకైన్ తయారీలో ఉపయోగించే కోకాను ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో ప్రపంచంలోనే మూడో దేశంగా బొలీవియా నిలుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు దేశంలో ఉన్న అంతర్గత సమస్యలను చక్కదిద్దాల్సిన బాధ్యత పాజ్ భుజాలపైనే ఉంది. ఇందుకోసం ఆయన అమెరికా, చైనా వంటి దేశాలతోపాటు అగ్ర రాజ్యాల సహకారం కూడా అనివార్యం అని పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే చైనా బొలీవియాకు వాణిజ్య మిత్ర దేశంగా ఉంది. పెట్టుబడులు అధికంగా వస్తేనే ఉపాధి రంగం కుదుటపడుతుందన్నది తెలిసిందే. ఇప్పుడు ఈ దిశగా కృషిచేస్తే తప్ప బొలీవియా కొత్త అధ్యక్షుడికి పదవీగండం తప్పేటట్లు లేదని ఆందోళన ఉధృతి చెప్పకనే చెపుతోంది. అత్యవసర పరిస్థితిలో సైనిక చర్యలతో ఉక్కుపాదం మోపితే గత అధ్యక్షుల పరిస్థితే ఎదురవుతుందన్న హెచ్చరికల ను కూడా పరిగణనలోనికి తీసుకుని ఇప్పుడు రోడ్రిగో ముందుకు వెళ్లాల్సిన సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారనే చెప్పాలి. ఈ అంతర్గత సంక్షోభాన్ని పాజ్ ఎలా అధిగమిస్తారన్నది కాలమే నిర్ణయించాలి. ●

---

# అధిక సంతానంతో ఆర్థిక స్థితి చక్కబడుతుందా?

బొల్లిముంతసాంబశివరావు

ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా పర్యటనలో ప్రజలకు అమూల్యమైన సందేశం ఇచ్చారు. పిల్లలే కుటుంబాలకు సంపద. ప్రతి కుటుంబం నలుగురు పిల్లలను కనండి, మూడోకాన్పుకి 30వేలు, నాలుగోకాన్పుకి 40 వేలు ఇస్తానని ఆయన సందేశంలో చెప్పారు. ఎంత మంది పిల్లలను కనాలని చంద్రబాబుగారు ఎలా చెబుతారు. అది భార్యాభర్తల ఇష్టం మీద, ముఖ్యంగా స్త్రీ ఇష్టం మీద పిల్లల సంఖ్య ఆధారపడి ఉంటుంది. స్త్రీలు, పిల్లలను కనే యంత్రాలుగా ఎలా చూస్తాము! నలుగురు పిల్లలను కనమంటున్న చంద్రబాబు, తన మంత్రివర్గ సహచర కుటుంబాలను నలుగురు పిల్లలను కనమని చెప్పవచ్చు గదా! నలుగుర్ని కనమని చెబుతున్న చంద్రబాబు అంతర్యం ఏమిటి? పేదరికం, అధిక జనాభా గురించి కార్ల్‌మార్క్స్ అభిప్రాయం పేదరిక, ఆకలి నిరుద్యోగం అనేది జనాభా పెరుగుదల వల్ల కాదని, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలోని అసమానతల వల్ల వస్తోందని కార్ల్‌మార్క్స్ చెప్పారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామికులు పేదరికంలో ఉంటారు. తమ కుటుంబానికి ఆసరాగా శ్రామిక కుటుంబాల పిల్లలను కంటారు. పెట్టుబడిదారులు లాభాలను గడించడానికి యంత్రాలు ఉపయోగిస్తారు. ఫలితంగా కార్మికులకు పని దొరకని కారణంగా నిరుద్యోగులుగా మారతారు. ఈ నిరుద్యోగ సైన్యాన్ని ఉపయోగించి కార్మిక వేతనాలను తగ్గించి లాభాలు పెంచుకుంటారని పేర్కొన్నారు. జనాభా పెరుగుదల గురించి మార్క్స్ అభిప్రాయానికి భిన్నంగా అంబేద్కర్ అభిప్రాయం ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థకు, పేదరిక నిర్మూలనకు జనాభా పెరుగుదల పెద్ద అడ్డంకిగా ఆయన భావించారు. కుటుంబ నియంత్రణను, చిన్న కుటుంబాలను గట్టిగా సమర్థించారు. జనాభాని నియంత్రించకుండా పేదరికాన్ని రూపు మాపడం అసాధ్యమన్నారు. జనాభా నియంత్రణకు క్లినిక్కు ఏర్పాటు చేయాలన్నారు. పేదరికం గురించి కార్ల్మార్క్స్ ఇలా చెప్పారు. పేదరికం అనేది వ్యక్తిగత వైఫల్యం లేదా వనరుల కొరత కాదు. అది పెట్టుబడిదారీ సమాజంలో శ్రామికవర్గంపై పెట్టుబడిదారులు చేసే దోపిడీకి ప్రత్యక్ష ఫలితం. సమాజంలో పరిశ్రమలు, భూమి వంటి ఉత్పత్తి సాధనాలు కొద్దిమంది పెట్టుబడిదారుల, భూస్వాముల చేతుల్లో కేంద్రీకృతమై ఉంటాయి. వీటిని కోల్పోయిన తమ జీవనం కోసం తన శ్రమను అమ్ముకోవాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడుతుంది. తానుఉత్పత్తి చేసే విలువలో కొంత భాగం మాత్రమే వేతనంగా అందుతుంది. మిగిలిన అదనపు విలువను పెట్టుబడిదారుడు దోచుకుంటాడు. ఫలితంగా కార్మికుడు నిరంతరం పేదరికంలో ఉంటాడు. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిచెందే కొద్దీ సంపద కొద్ది మంది వద్దే పోగువుతుంది. కార్మికుడి పరిస్థితి మరింత దిగజారుతుంది. మరింత పేదరికాన్ని ఎదుర్కొంటాడు. పరిశ్రమలు, భూమి, సహజ వనరులు సమాజంపరమైతేనే పేదరికం తొలుగుతుంది. అంబేద్కర్, పేదరికానికి అధిక జనాభా కారణమని, జనాభాని నియంత్రించాలని చెప్పారు. సంపద కేంద్రీకరణ గురించి గాని, పరిశ్రమలు, భూమిపై కార్మికులకు, గ్రామీణ పేదలకు హక్కు ఏర్పడితేనే పేదరికం పోతుందనిచెప్పలేదు. జనాభా పెరుగుదల వస్తువుల వినియోగదారుడిగా, శ్రామికుడిగా కీలక పాత్రపోషిస్తుంది. జనాభా పెరిగే కొద్దీ మార్కెట్లో శ్రామికుల సంఖ్య పెరుగుతుంది. దానివల్ల పెట్టుబడిదారులు తక్కువ వేతనాలకే కార్మికులను నియమించుకునే అవకాశం ఏర్పడుతుంది. పెట్టుబడిదారులు ఉత్పత్తిచేసే వస్తువుల కొనుగోలుకు జనాభా అవసరం. జనాభా పెరిగేకొద్దీ మార్కెట్ పరిమాణం విస్తరించి లాభాలు పెరుగుతాయి. అందుకే పెట్టుబడిదారులకు పేదల జనాభా పెరుగుదల అవసరం. పేదరికం, జనాభా పెరుగుదల గురించి మార్క్స్ చెప్పిన నిర్వచనం భారతదేశానికి సరిపోతుంది. అధికార మార్పిడి జరిగిన నాటి నుంచి నేటి వరకు పాలక ప్రభుత్వాలు అనుసరించిన, అనుసరిస్తున్న సామ్రాజ్యవాద, బడా పెట్టుబడిదారుల అనుకూల విధానాల వల్ల దేశ సంపద అత్యధిక భాగం అతికొద్దిమంది వద్ద పోగుబడి ఉంది. నిరుద్యోగం ,ఉపాధిలేమి, చాలీచాలని వేతనాల వల్ల



అత్యధిక మంది పేదలు పేదరికాన్ని అనుభవిస్తున్నారు. పారిశ్రామిక వేత్తల దోపిడీకి గురవుతున్నారు. పేదకుటుంబాలు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థికపరిస్థితుల్లో, పిల్లలను కూడా కుటుంబ పోషణలో భాగస్వాములను చేస్తున్నారు. పిల్లలను చదువుకి, ఆటలకు దూరం చేసి పనులకు పంపుతారు. వారి ద్వారా లభించే ఆదాయం కూడా కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లో ఏమార్పు తీసుకురాలేదు. పిల్లలకు సమకూర్చే ఆర్థిక చేయూత కన్నా కుటుంబ ఖర్చు ఎక్కువగా ఉంటుంది కాబట్టి, కుటుంబాల ఆర్థిక సంక్షోభం, పేదరికం కొనసాగుతూనే ఉంటుంది. పేద కుటుంబాల అధిక సంతానం వల్ల శ్రామికుల సంఖ్య పెరుగు తుందేగాని, సంపద చేకూరదు. శ్రామికులకు ఉద్యోగ, ఉపాధి కల్పించలేని ప్రభుత్వ విధానాల వల్ల, ప్రభుత్వసంస్థలను ప్రైవేటు చేయడం, మూసివేయడం వల్ల నిరుద్యోగం తీవ్రం అవుతుంది. ఫలితంగా నిరుద్యోగ సైన్యం పెరిగింది. పారిశ్రామిక వేత్తలకు చౌకగా శ్రామిక శక్తి మార్కెట్లో దొరుకుతుంది. పేదకుటుంబాల పిల్లలు బాలకార్మికులుగా మారుతారు. చౌకగా శ్రామిక శక్తి దొరకటం వల పారిశ్రామికవేత్తలకు ఎక్కువ లాభాలు వచ్చి, వారి సంపద పెరుగుతున్నది. పారిశ్రామికవేత్తల అధిక లాభాల కోసం కార్మిక హక్కులు హరిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టాలను చేసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన నలుగురు సంతానం వల్ల పారిశ్రామిక వేత్తలకు శ్రామికులు చౌకగా దొరకడానికి, వారి సంపద పెరగటానికి ఉపయోగపడుతుంది. పేదలకు సంపదసృష్టి లేకపోగా, కుటుంబానికి మరింత భారం పెరుగుతుంది. 1975లోఎమర్జన్సీ విధించబడింది. జనాభా నియంత్రణ కోసమంటూ సంజయ్గాంధీ బలవంతంగా విచ్చలవిడిగా, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించాడు. నలుగురు పిల్లలను కనడం కోసం చంద్రబాబు ప్రభుత్వం కుటుంబాలపై వత్తిడి పెడుతుందా! జనాభా పెరగకపోవడం మంచిది కాదని, ఇద్దరికి మించి పిల్లలను కనాలని 2019లో అమరావతి సమీపంలో నేలపాడులో నిర్వహించిన పసుపు, కుంకుమ కార్యక్రమంలో చంద్రబాబు మహిళలకు పిలుపు ఇచ్చారు. మోడీ నాయకత్వాన ఎన్డిఎ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దేశంలో మతవిద్వేషాలు ఎక్కువ అయ్యాయి. ముస్లింల జనాభా పెరుతుందని, హిందువులు కూడా ఎక్కువ మంది పిల్లలను కనాలని, కొంత మంది నాయకులు మాట్లాడుతున్నారు. కర్ణాటకలోని ఉడిపిలో హిందూ పరిషత్ ఆధ్వర్యాన జరుగుతున్న ధర్మ సంపద్కార్య క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాధారణ ఎన్నికల ప్రచారంలో సంపద సృష్టించి పథకాల అమలుతో పాటు, పేదరికాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలిస్తానని, ఉద్యోగ, ఉపాధి కల్పిస్తానని ప్రజలకు చంద్రబాబు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చి రెండుసంవత్సరాలు పూర్తి అవుతూ ఉంది. సంపద సృష్టిలేకపోవడమే కాకుండా 3.5 లక్షలకోట్ల రూపాయలకుపైగా అప్పును మాత్రం చంద్రబాబు సృష్టించారు. సంవత్సరానికి ఐదులక్షల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి, కల్పించకపోగా, ఉన్నఉద్యోగాలనే ఊడబెరుకుతున్నారు. ఫలితంగా పేదరికం నిరుద్యోగం పెరుగుతూ ఉంది. అమలు సాధ్యంకాని పీ 4పథకం ద్వారా పేదరికాన్ని తొలగిస్తానని చెప్పారు. ఆచరణలో విఫలం అయింది. ఇప్పుడు ఆ పథకం గురించి మాట్లాడటం లేదు. చంద్రబాబు నాయకత్వాన ఉన్న కూటమి ప్రభుత్వం, తాను చేసిన వాగ్ధానాలను అమలు చేయడంలో విఫలంఅయ్యింది. రెండు లేక మూడు వాగ్ధానాలను అరకొరగా మాత్రమే అమలు జరిపింది. రెండుసంవత్సరాలుగా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 15 వందలు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు. విద్యార్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వలేదు. ఆరోగ్య శ్రీ పథకానికి ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో, ప్రైవేట్హాస్పటల్స్ ఆరోగ్యశ్రీ పథకాన్ని నిలిపివేశాయి. ఎన్టీఆర్ రైతు భరోసా మొదటి ఏడాది రైతులకు ఇవ్వలేదు. రైతుల పంట కొనుగోళ్ల బాధ్యత తీసుకోలేదు. అందరికీ విద్యా, వైద్యం అందిస్తానని చెప్పి, ఆరెంటినీ ప్రైవేటీకరణ చేస్తున్నది. మెడికల్కాలేజీలను, పోర్టులను పీపీపీ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నది. ఫలితంగా ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేకతను దారి మళ్లించడానికి, పారిశ్రామికవేత్తలను శ్రామిక శక్తిని చౌకగా అందించడానికి నలుగురు పిల్లల అంశాన్ని ముందుకు తెచ్చారు. ●

ong-5_ong-5.qxd 6/20/2026 10:50 PM Page 1



## నీట్‌పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఈనెల 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. పరీక్షలు జరిగే ఒంగోలు నగరంలోని 6 సెంటర్లను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఒంగోలులోని నవోదయ, కేంద్రీయ విద్యాలయం, దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డీఆర్ఆర్ఎం పాఠశాల, పీవీఆర్ బాలుర పాఠశాలలను ఈ పరీక్షకు ఎంపిక చేశారు. వీటితో పాటు ప్రశ్నా ప్రతాలను భద్రపరిచే కర్నూలు రోడ్డులోని భారతీయ స్టేట్ బ్యాంకులోని లాకర్ సదుపాయాన్ని కూడా వీరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఈ 6 కేంద్రాలలో ఆదివారం జరిగే పరీక్షకు 1821 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని చెప్పారు. ఎన్‌టీఏ ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు. పరీక్ష ప్రశాంతంగా జరిగేందుకు ఆయా కేంద్రాల్లో అవసరమైన పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య శిబిరం, అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ద్వారా రవాణా సదుపాయం వంటి మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించినట్లు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించామన్నారు. మొత్తం ఆరు కేంద్రాలను రెండు జోన్లుగా విభజించి, మరింత భద్రత పర్యవేక్షణ కోసం ప్రతి జోనుకు అదనంగా ఇన్‌స్పెక్టరును కూడా కేటాయించామన్నారు. ఒంగోలులకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్టాండు, రైల్వే స్టేషన్లలో కూడా పోలీసుల ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వీరి వెంట డీఆర్ఓ మాధవి, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, డీఎస్పీ ఆర్.శ్రీనివాసులు, పరీక్షల కోఆర్డినేటర్ అయిన కేంద్రీయ విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మనీష్, ఇతర అధికారులు ఉన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "క్లీన్ అండ్ గ్రీన్"

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర (సాసా) కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పోలీసు కార్యాలయం మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో విస్తృత స్థాయిలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ప్రాంగణాలతో పాటు పరిసర ప్రాంతాలను పూర్తిస్థాయిలో శుభ్రపరిచి చెత్తాచెదారాన్ని తొలగించారు. గుణపాలు, పారలు వంటి పరికరాలతో పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించే చర్యలపైనా దృష్టి సారించారు. శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ సీతారామిరెడ్డి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం మనసుకు ప్రశాంతతను కలిగించడంతో పాటు విధులను మరింత క్రమశిక్షణతో నిర్వహించేందుకు దోహదపడుతుందన్నారు. స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను కూడా చేశారు. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## 500 మంది పేద విద్యార్థులకు డీజేఆర్ ట్రస్ట్ అండ

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి డీజేఆర్ ట్రస్ట్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. పదో తరగతి పూర్తి చేసిన ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు విద్యా భరోసా కల్పించే లక్ష్యంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు తదితర విద్యా సామగ్రిని అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఎంపికలో రాజకీయాలకు ఎలాంటి స్థానం లేదని, ప్రతిభ మాత్రమే ప్రధాన అర్హత అని స్పష్టం చేశారు. పేద కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలన్నదే ట్రస్ట్ లక్ష్యమన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. డీజేఆర్ ట్రస్ట్ చేపడుతున్న విద్యా సహాయ కార్యక్రమాలు ప్రతి ఏడాది విస్తరిస్తున్నాయని తెలిపారు. గత ఏడాది 100 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, రెండో దశలో 200 మందికి చేరగా, ప్రస్తుతం 500 మంది విద్యార్థులకు విద్యా సహాయం అందించే స్థాయికి ఎదిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**ముండ్లమూరు, జూన్ 20, ప్రభాతవార్త**






అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద 2026-27 సంవత్సరానికి సంబంధించిన తొలి విడత సాయాన్ని కూటమి ప్రభుత్వం శనివారం రైతు ఖాతాల్లో జమ చేసిన కూటమి ప్రభుత్వం. ముండ్లమూరు మండలం, శంకరాపురం గ్రామంలో అన్నదాత సుఖీభవ-పీఎంకిసాన్ పథకం ప్రారంభించి దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గ పరిశీలకులు రాఘవేంద్ర, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ రైతులకి అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని, రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై రైతు సేవా కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందని, ప్రతి రైతు పంటని ఈ క్రాప్ చేయించుకోవాలని, పంటల భీమా చేయించుకోవాలన్నారు. రైతును రాజుగా చేయడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ఆమె అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రైతుల కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టి సాంకేతికంగా రైతులకు అందిపుచ్చుతున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు వ్యవసాయశాఖ ఇన్‌చార్జి ఏడీఏ అనురాధ, నియోజవర్గంలోని వ్యవసాయశాఖ ఏవోలు, దర్శి నియోజకవర్గంలోని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వరరెడ్డి, మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నెమిలయ్య, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు చిన్నా, శంకరాపురం గ్రామ మాజీ సర్పంచ్ మహేశ్వరి- నారాయణస్వామి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాలకొండపై 5,6 కోట్లతో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం

**వలేటివారిపాలెం, జూన్ 20, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి మాలకొండపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ పి.రాజాబాబు, సబ్ కలెక్టర్ హిమవంశీ, నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు శ్రావణిరెడ్డిలకు ఆలయ మర్యాదలతో అధికారులు మేళ తాళాలతో స్వాగతం పలికారు. శ్రీమాల్యాద్రిలక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్లను దర్శనం చేసుకుని ఆలయ పూజారులు గౌరీ,లక్ష్మీ నరసింహస్వామి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండేళ్లలో మాలకొండ దేవస్థానం అభివృద్ధికి సుమారు 10 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని చెప్పారు. భక్తుల సౌకర్యం కోసం అదనపు వసతి గదులు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణం, కొండపైకి మెట్లమార్గం అభివృద్ధి పనులు ప్రస్తుతం రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు త్వరలోనే మొదలవుతాయన్నారు. ఇంకా 1.75 కోట్ల రూపాయలతో అన్న ప్రసాద భవనం అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో పి.శ్రీనివాసరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు కాకుమాని హర్ష,పెగడ శ్రీనివాసులు పాల్గొన్నారు.



ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## శ్రీరామ్ ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా యోగా దినోత్సవం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**




ఒంగోలు నగరంలోని మారుతీనగర్, కర్నూలు రోడ్డులో ఉన్న శ్రీరామ్ ఒలింపియాడ్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు చేశారు. యోగా మాస్టర్లు శ్రీరామ్ మూర్తి, కుమారి భార్గవి వివిధ యోగాసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా యోగాభ్యాసంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీరాములు రెడ్డి మాట్లాడుతూ యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా శరీరం, మనసు ఏకమవుతాయని తెలిపారు. యోగావల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, ఏకాగ్రత, దేహదారుఢ్యం పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

# మొక్కుబడిగా గ్రానైట్ భద్రత తనిఖీ వారోత్సవాలు..

*- వారోత్సవాల పేరుతో వసూళ్ల పర్వం*
*- ఐదు జిల్లాలు, 110 గనులు, వాళ్లకు వాళ్లే సర్టిఫికెట్లు ఇచ్చుకోవటాలు..*

**బల్లికురవ, జూన్ 20, ప్రభాతవార్త**



మైసూర్ బోండా లో మైసూర్ ఉంటుందా.. నేతి బీరకాయ లో నెయ్యి ఉంటుందా. పేరులోనే ఉంటాయి కానీ నిజంగా ఉండవు కదా. అదేవిధంగా గ్రానైట్ గనులలో జరిగిన భద్రత వారోత్సవాలలో కూడా ఖిభద్రత ఖిపేరులో మాత్రమే ఉంటుంది. 23 సంవత్సరాల గ్రానైట్ గనుల చరిత్రలో ఏడాదికి ఎంతమంది మట్టిలో కలిసిపోతున్నారో యాజమాన్య ప్రతినిధుల వద్ద అన్నింటికీ లెక్కలు ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా న చీమకుర్తి లో జరిగిన హంస గ్రానైట్, బల్లికురవ సత్య కృష్ణ గ్రానైట్లో జరిగిన ప్రమాదాలలో సమిధలుగా మారిన కార్మికుల జీవితాలే ప్రత్యక్ష సాక్ష్యం. ఐదు జిల్లాల పరిధిలోని 110 గ్రానైట్ గనులలో, ఈనెల 8 నుండి ప్రారంభమైన 23వ మొక్కుబడి గనుల భద్రత వారోత్సవాలు శనివారంతో ముగిసాయి. ప్రకాశం, పల్నాడు, బాపట్ల, మార్కాపురం, గుంటూరు జిల్లాల పరిధిలో ఈ మొక్కుబడి ఉత్సవాలు కొనసాగాయి. తొలిసారిగా బల్లికురవ గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలు ప్రత్యేకతను సంతరించుకుంటాయి. ఎనిమిది నుండి 12 వరకు జరిగిన ట్రేడ్ పరీక్షలు మమ అనిపించేశారు. 15వ తేదీన గనుల తనిఖీల ప్రారంభోత్సవానికి విచ్చేసిన, జోన్ 3 సంచాలకులు కే.వేణుగోపాలస్వామి, బి.ఎం.ఎస్ కౌశిక్ గుప్త, డి.డి.ఎంఎస్ శివశంకర్లు వీటీసీ భవనంలో జెండా ఎగరవేసి, కట్టే, కొట్టే, తెచ్చా, అన్న విధంగా ప్రసంగాలు ముగించేసి, పట్టుమని పది నిమిషాల్లో వెళ్ళిపోయారు. ఒక గని లోకాలు మోపింది లేదు, ఒక్క కార్మికుడిని పలకరించింది లేదు. ఇది కదా బల్లికురవ అసోసియేషన్ ప్రత్యేకత. అక్కడివారు ఇక్కడ, ఇక్కడివారు అక్కడ ,గనుల సీనియర్ మేనేజర్లు ఇంజనీరింగ్ సహాయకులు, ఉద్యోగులే సభ్యులుగా ఉన్న తనిఖీ బృందాలలో తమకు తాము క్లీన్ చీట్ ఇచ్చుకుంటారు. వాళ్లకు వాళ్లే బహుమతులు ప్రకటించుకుంటారు .అసలు ఈ ఉత్సవాలు ఎందుకు జరుగుతున్నాయో అర్థం కాక గనులలోని కార్మికులు నోరు వెళ్లబెట్టటం తప్ప వారికి ఏమీ అర్థం కాదు. గనులలోని రోడ్లు, పర్యావరణం, కార్మికుల భద్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలు పరిగణలోకి తీసుకోవాలి. శుక్రవారం సాయంత్రం స్థానిక గ్రానైట్ గనిలో లోడ్ చేసుకుని వస్తున్న లారీ మరో గని సమీపంలో పల్టీ కొట్టింది. దాని మీద ఉన్న రెండు రాళ్లు దొర్లుకుంటూ వెళ్ళాయి. ఆ సమయంలో ఎవరు లేరు కాబట్టి పెద్ద ప్రమాదం తప్పింది. గనులలోని అంతర్గత రహదారులు అత్యంత ప్రమాదకరంగా ఉంటాయి. మరొక క్వారీలో భక్తుల పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతున్న ఈర్ల గంగమ్మ తల్లి ఆలయం ఎగువ భాగాన డంపింగ్ రాళ్ళను దొర్లిస్తూ, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ, అమ్మవారితోనే పరిహాస సమాదుతుంటారు. కొనిదెన సమీపంలో అత్యంత చరిత్ర కలిగిన బ్రహ్మగుండం క్షేత్రానికే భద్రత లేదు. గ్రానైట్ డంపింగ్ క్షేత్రం పరిధిలోకి విస్తరిస్తుంది.అక్కడ కొలువైన పరమశివుడు ఇక్కడ గంగమ్మ తో కలిసి ఆగ్రహిస్తే గనులు చరిత్రలో కలిసిపోవా. మరొక గని యజమాని గ్రామీణ లింకు రహదారులను తన గనిలో కలిపేసుకుంటాడు. ఇవేమీ భద్రతా బృందాలకు కనిపించవు. ఎందుకంటే వాళ్లు కూడా ఇదే కదా చేసేది. తిలా పాపం తలా పిడికెడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ మొక్కుబడి భద్రత ఉత్సవాలు కార్మికులకు సాధించిన భద్రతా లేదు, ఆరోగ్యం రాదు, వారి ప్రాణాలకు భరోసా కల్పించదు. ఇక ముగింపు కార్యక్రమానికి ఏమనట్లుగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వసూళ్ల పర్వం కూడా ఘనంగా



ఆరంభమైంది.అత్యున్నత స్థాయి ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో ఈ భద్రత ఉత్సవాల కొనసాగిన రోజున ప్రభుత్వ ఆశయం సిద్ధిస్తుంది. ముగింపు కార్యక్రమం బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో వసూళ్ల సొమ్ముతో ఘనంగా నిర్వహించనున్నారు.

## ఒంగోలులో స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో రహదారులను శుభ్రపరచిన ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలో శనివారం నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ (సాసా) కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు. నగర పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. స్వచ్ఛమైన, సుందరమైన ఒంగోలు నిర్మాణం ద్వారానే స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాకారం చేయగలమని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన బాధ్యతగా భావించి నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. నగరంలోని కాలనీలు, ప్రధాన రహదారులు, ప్రజా ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద పరిశుభ్రత పాటించడం ద్వారా సమాజ ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.ఒంగోలు నగరంలో నాణ్యమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, తాగునీటి వసతులు, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య సేవల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నగరాభివృద్ధిని వేగవంతం చేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన ఒంగోలు నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని పలువురు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం అనంతరం నగర పరిశుభ్రతకు సంబంధించిన పలు అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పియం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలోకి రూ. 126 కోట్లు జమ

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఎన్నికల సమయంలో రైతాంగానికి అండగా నిలుస్తామని ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అన్నదాతసుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక చేయూత అందిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత సాయాన్ని శనివారం రైతుల బ్యాంకు ఖాతాల్లో విజయవంతంగా జమ చేసింది. పల్నాడు జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని రైతుల ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందగా, ప్రకాశం జిల్లాలో కూడా భారీ స్థాయిలో నిధులు విడుదలయ్యాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలోని 1,60,206 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున మొత్తం రూ.32.04 కోట్లను జమ చేసింది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాతసుఖీభవ పథకం కింద 1,88,056 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున రూ.94.028 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు కలిపి ప్రకాశం జిల్లాలోని రైతుల ఖాతాల్లో రూ.126 కోట్లకు పైగా నిధులు జమ కావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమైంది. జిల్లా వ్యవసాయాధికారి ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిధులు విజయవంతంగా జమయ్యాయని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో కూడా వివిధ పథకాల ద్వారా మరింత సహకారం అందించనున్నట్లు చెప్పారు. జిల్లాలోని రైతులు ఈ నిధులను సద్వినియోగం చేసుకుని పంటల సాగులో మంచి ఫలితాలు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు.

## ప్రభుత్వ బడుల బలోపేతానికి సహకరిస్తా

**- స్టేట్ జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ టి.హిమబిందు జితేందర్ రెడ్డి**

**కొరిసపాడు, జూన్ 20, ప్రభాతవార్త**



ప్రభుత్వ బడుల బలోపేతానికి తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని స్టేట్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ టి హిమబిందు జితేంద్ర రెడ్డి తెలియజేశారు. శనివారం ఆమె కొరిసపాడు మండలంలోని తమ్మవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాల లోనేను జరిగిందన్నారు. ఆనాటి ప్రభుత్వ పాఠశాలల్లో తనకు ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్ధులు, క్రమశిక్షణతో తాను జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించానన్నారు. తాను



గ్రూప్ వన్ రాసి జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్య కారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించాలని సదుద్దేశంతోఈ సంవత్సరం స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి పదివేల రూపాయలు నగదును బహుమతిగా అందిస్తానన్నారు. అంతే కాకుండా ఆరునుండి తొమ్మిదవ తరగతి వరకు క్లాస్ ఫస్ట్ వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు బహు మతులను ప్రతి సంవత్సరం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఒకటి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నాగేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ బాలకృష్ణ గ్రామ పెద్దలు ఎం ఆంజనేయులు. ఎం కామ్, కరిచేటి రాంబాబు లతోపాటు స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జనసేన వైపు వైసిపి నేతల చూపు

*- బాలినేనితో ప్రాథమికంగా చర్చలు*
*- కొందరు ఫోన్లలో, మరి కొందరు వ్యక్తిగత సంప్రదింపులు*

**అద్దంకి, జూన్ 20, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్ళు గడుస్తుంది. ఈ కూటమిలో జనసేన పార్టీ కీలకంగా ఎన్నికల సమయంలో వ్యవహరించింది. ఎన్నికలలో కూటమి ఘన విజయం సాధించడం, వైసిపి ఘోరంగా ఓడిపోవడం ఆపార్టీ కార్యకర్తలలో నైరాశ్యాన్ని నింపింది. అయితే అద్దంకిలో ఏడు నెలల క్రితం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌ను నియమించారు. ఎన్నికల ముందు నుండే అద్దంకి నియోజకవర్గంలో నిత్యా అసమ్మతి, కొనసాగింది. ఎన్నికలలో హనిమిరెడ్డిపోటి చేయడం ఆయన ఓటమి చెందడం జరిగింది. ఇది ఇలా వుండగా, అశోక్ కుమార్ పార్టీ బాధ్యతలు చేపట్టిన తరువాత పార్టీలో కొందరు అసమ్మతి రాగాన్ని వారి వారి పరిస్థితులను బట్టి, ఆలపిస్తున్నారు. ప్రధానంగా ప్రకాశం జిల్లాలో గత కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వంలోను కీలకంగా వ్యవహరించిన, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరారు. ఇటీవల బాలినేని జనసేనలో కీలకమైన నేతగా గుర్తింపు తెచ్చుకోవడంతోపాటు వివిధ పార్టీల నుండి చేర్చుకునే వారి విషయంలో పరిశీలించేందుకు, ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీలో బాలినేనికి కూడ స్థానం లభించింది. దీంతో బాలినేని అనుచరులుగా, గుర్తింపు పొందిన కొందరు, అద్దంకి నియోజకవర్గానికి చెందిన వైసిపిలో అంటీముట్టనట్లు వున్న నేతలు కొందరు, తమకు సముచిత స్థానం లభించడంలేదని, వైసిపి కార్యక్రమాలకు దూరంగా వుంటున్నారు. ఇటీవల బాలినేని జనసేనలో చురుకుగా వ్యవహరిస్తున్న నేపద్యంలో అద్దంకిలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుంటున్న, అంటిముట్టనట్లు వ్యవహరిస్తున్న వైసిపి నేతలు బాలినేనిని స్వయంగా కలిసి, చర్చించినట్లు తెలుస్తుంది. అదే విధంగా మరికొందరు అసమ్మతి రాగాన్ని ఆలపిస్తున్న వారు ఇప్పటికే బాలినేనితో స్థానిక జనసేన నేతలతో కలిసి ఫోన్‌లో సంప్రదించినట్లు కూడ సమాచారం. అయితే బాలినేని ద్వారా, పవన్ కళ్యాణ సమక్షంలో వీరు జనసేన తీర్థ పుచ్చుకోవాలనే వున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా అద్దంకి పట్టణంలో వైసిపి సీనియర్ నాయకులుగా గుర్తింపు పొందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యాపారి, కాపు సామాజిక వర్గానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధితోపాటు, పలువురు ఇప్పటికే బాలినేనితో చర్చించినట్లు విశ్వశనీయసమాచారం. ఇది ఇలా వుండగా పట్టణ వైసిపి పార్టీలో వున్న మరో నేత గత వారం రోజుల నుండి నేరుగా బాలినేనితో ఫోన్‌లో సంప్రదిస్తూ, స్థానిక జనసేన నేత కూడ ఈ విషయంలో సంబంధిత నాయకుని విషయమై బాలినేనితో మాట్లాడించినట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితులలో అద్దంకి పట్టణంలో వైసిపిలో వుంటూ అసమ్మతిగా వున్న మరికొందరు కూడ జనసేన వైపు చూస్తునట్లు సమాచారం. ఏది ఏమైనా వారం,పదిరోజులలో ఈ నేతలు జనసేనలో చేరే విషయమై స్పష్టత రానున్నట్లు విశ్వశనీయ సమాచారం.

జనసేన పార్టీ
JANASENA PARTY

6:6.qxd 6/20/2026 11:24 PM Page 1



# టీఆర్ఆర్ కాలేజిలో స్వచ్ఛాంధ్ర-యోగాలు



**కందుకూరు జూన్ 20 ప్రభాతవార్త**

కందుకూరులోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలోని వ్యర్థాలను తొలగించారు.మొక్కలను నాటారు.ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దడానికి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎం.రవికుమార్ మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవనశైలి కావాలన్నారు.ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డా॥పి.రాజగోపాల్‌బాబు,అకడమిక్ కోఆర్డినేటర్ డా॥ఎన్.వి.శ్రీహరిలు మాట్లాడుతూ విద్యాసంస్థల్లో స్వచ్ఛతను పాటించాలన్నారు.ఎన్ఎస్ఎస్ మరియు సాసా కోఆర్డినేటర్లు, కె.నరేష్‌రాజా, డా॥కె.వి.పద్మావతిలు మాట్లాడుతూ 2047 లక్ష్యం మేరకు వ్యక్తిత్వ వికాసం,సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందితోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక ధృడత్వం - ప్రిన్సిపల్ రవికుమార్



**కందుకూరు జూన్ 20 ప్రభాతవార్త**

నిరంతర యోగాభ్యాసం శారీరక ధృఢత్వంతోపాటు మానసిక ప్రశాంతతను కల్పిస్తుందని టీఆర్ఆర్ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ డా॥ ఎం.రవికుమార్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల శారీరక విద్యావిభాగం, జాతీయ సేవాపథకం తదితర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు."యోగా ఫర్ హెల్తీ ఏజింగ్" అన్నారు.చిన్న వయస్సునుంచి క్రమం తప్పని యోగా వృద్ధాప్యంలో ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు.కోఆర్డినేటర్స్ డా॥రాజాగోపాల్‌బాబు, డా॥శ్రీహరి మాట్లాడుతూ యోగాబ్యాసం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి,ఏకాగ్రతను పెంచెందుకు దోహదపడుతుందన్నారు.కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రత్నకరుణకుమార్ ఆధ్వర్యంలో వివిధ రకాల యోగాసనాలు,ప్రాణాయామం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## బహుమతులు పొగడ్తలు విద్యాబివృద్ధికి దోహదం

**- పీఆర్ రిటైర్డ్ డీఈ మురళీమోహన్**



**కందుకూరు జూన్ 20 ప్రభాతవార్త**

విద్యాభ్యాసంలో బహుమతులు,పొగడ్తలు విద్యాభివృద్ధికి దోహదం చేస్తాయని పీఆర్ రిటైర్డ్ డీఈ మంచిరాజు మురళీమోహన్ అన్నారు. అదేవిధంగా పలువురి దాతలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు.అభ్యసనా ప్రక్రియలో విద్యార్థుల పట్టుదలను సైతం పెంపొందిస్తాయని ఆయన తెలిపారు.శనివారం కందుకూరు బాలికల ఉన్నత పాఠశాలలో 1973-74నాటి 10వ తరగతి విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మెరిట్ బాలికలకు నగదు బహుమతులు అందచేత కార్యక్రమం జరిగింది.ఈ ఏడాది మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో బాలికల పాఠశాలకు చెందిన జి.అక్షయ 571 మార్కులు,జి.అక్షయ 553మార్కులుతో ప్రథమ,ద్వితీయస్థానాలు పొందారు. దీనితో అక్షయకు రూ.10వేలు,జి.బానుశ్రీకి రూ.5వేలు చొప్పున పూర్వ విద్యార్థులు అందచేశారు.ఇందుకు ప్రధానోపాధ్యాయిని కె.ద్వారకారాణి విద్యార్థులను అభినందించారు.దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంచిరాజు మురళీ, షేక్ సంధాని, ఉమామహేశ్వరరావు,ఉరిమి సుబ్బారావు,తటవర్తి సత్యనారాయణ,ఏకంబరం సత్యనారాయణ,గోనుగుంట సుబ్రహ్మణ్యంతోపాటు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దివి శివరాం జన్మదిన వేడుకలు



**కందుకూరు జూన్ 20 ప్రభాతవార్త**

కార్యకర్తలుకు అహర్నిశలు వెన్నంటి ఉండే మహోన్నత వ్యక్తే మాజీ ఎమ్మెల్యే డా॥ దివి శివరామ్ అని తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే అన్నారు.పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కార్యకర్తలకు అండగా నిలిస్తారని తెలిపారు శనివారం ఆయన 76వ జన్మదిన వేడుకలను స్థానిక అన్నాక్యాంటీన్‌లో జరుపుకున్నారు. ఈ సందర్బంగా కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. కందుకూరుకు సంక్షేమ పథకాలను పరిచయం చేసిన మహోన్నతమైన వ్యక్తిగా అభివర్ణించారు.అన్న క్యాంటీన్ నందు పేదలకు మూడు పూటల ఉచితంగా అన్న సేవతో పాటు స్వీట్లు పంపిణీ చేసినట్లు మోషే తెలియజేశారు.అన్న క్యాంటీన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,అన్న క్యాంటీన్ ఛైర్మన్ ఉన్నం కొండలరావు, ఏఎంసి మాజీ చైర్మన్ తలపనేని వెంకటేశ్వర్లు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు,కందుకూరు మండలం మాజీ ఎంపీపీ పొడపాటి శ్రీనివాసరావు, ప్రముఖ కాంట్రాక్టర్ రావూరి రామకోటయ్య,విశ్వబ్రాహ్మణ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్,బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు శ్రీనివాసరావు,మాజీ కౌన్సిలర్ మహర్షి శ్రీను,బెల్లం రామ్‌లాల్ ,ఏఎంసి డైరెక్టర్ కొత్తూరి సుధాకర్,శివాలయం మాజీ చైర్మన్ చిత్తిరాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో పొగాకు రైతుల ఆందోళన

**- వేలం కేంద్రానికి తాళాలు వేసి బైటాయించి రైతుల ధర్నా**

**- కనిష్ట ధర రూ.16 వేలు మించకపోవడంతో ఆందోళన**



**పొదిలి, జూన్ 20, ప్రభాతవార్త**

చెమటోడ్చి అధిక పెట్టుబడులు పెట్టి పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర దక్కపోవడంతో పొదిలి పొగాకు వేలం కేంద్రంలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకుదిగారు. ప్రతి రోజు వ్యాపారస్తులు సిండికేట్‌గా ఆరిధరలను ఇష్టారాజ్యాంగా దిగజారుస్తున్నారని శనివారం రైతులు వేలం నిర్వహణను పూర్తిగా బహిష్కరించారు. వేలం కేంద్రం నుంచి అందరూ ఏకతాటిపై బయటకు వచ్చి, ప్రధాన యార్డు షట్టర్లకు తాళాలు వేసి తమ నిరసనలు తెలిపారు. అనంతరం కేంద్రం ఆవరణలోనే పెద్ద ఎత్తున బైటాయించి, వ్యాపారస్తుల వైఖరికి వ్యతిరేకంగా ప్రభుత్వానికి, పొగాకు బోర్డు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. వేలం ప్రారంభమైన రోజు నుంచి పొగాకు బేళ్లకు కనీస ధర కూడా లబించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన గ్రేడ్ పొగాకు సైతం క్వింటాకు కనిష్ట ధర రూ.16000 మించడం లేదని, ఈ ధరలతో పెట్టుబడులు కూడా దక్కే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఉన్నతాధికారులు, ప్రభుత్వం కిలోకు కనీసం రూ.200కు పైగా ధర లభించేలా చూస్తామని హామీ ఇచ్చినప్పటికీ, క్షేత్ర స్థాయిలో వ్యాపారస్తులు కావాలనే ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతు సంఘాల నాయకులు ఆరోపించారు. ఎకరానికి వేల రూపాయలు అప్పులు తెచ్చి పొగాకు పండించినప్పటికి రూ.16వేలు ధర మించి పలకటం లేదన్నారు. కౌలు డబ్బులు, కోత కూలీల ఖర్చులు కూడా రావని, అధికారులు వెంటనే జోక్యం చేసుకోకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని వాపోతున్నారు. రైతులు పొగాకు వేలాన్ని బహిష్కరించి షట్టర్లకు తాళాలు వేయడంతో వేలం కేంద్రంలో కొనుగోళ్లు పూర్తిగా స్తంభించిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు పొగాకు బోర్డు నిర్వహణాధికారులు వేలం కేంద్రానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపేందుకు ప్రయత్నించారు. అయితే బోర్డు ఉన్నతాధికారులు స్వయంగా వచ్చి గిట్టుబాటు ధరపై స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు తాళాలు తీసేది లేదని వేలంలో పాల్గొనే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పారు.

## పొదిలిలో లేబర్, ఐసీడీఎస్ అధికారులు విస్తృత తనిఖీలు

**- బాలలను పనిలో పెట్టుకుంటే నేరం**



**పొదిలి, జూన్ 20, ప్రభాతవార్త**

పొదిలి పట్టణంలో హోటళ్లు, వివిధ దుకాణాలను లేబర్, ఐసీడీఎస్ అధికారులు శనివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా ఈ తనిఖీలు చేశారు. శనివారం కార్మిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా పలు ప్రధాన వ్యాపార కేంద్రాలు, హోటళ్లు, దుకాణాలపై దాడులు నిర్వహించారు. వేసవి సెలవుల సాకుతో చిన్నారులను పనుల్లో పెట్టుకుంటే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.ఏ వ్యాపార సంస్థలోనైనా బాలబాలికలు పని చేస్తూ కనిపిస్తే, సదరు యజమానులపై తక్షణమే చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. బడి ఈడు పిల్లలందరూ పాఠశాల్లోనే ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. తనిఖీల్లో దొరికిన పిల్లల తల్లిదండ్రులకు మొదట కౌన్సెలింగ్ ఇస్తారు. ఒక వేళ పేదరికం వల్ల చదివించలేకపోతున్నామని, చెబితే అధికారులే చొరవ తీసుకుని వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడంతో పాటు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. పిల్లలను పనుల్లో కూడాపాఠశాలల్లోనని, ఏ ఒక్క వ్యాపార కేంద్రంలోనూ మైనర్లు పని చేయకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారిపైనైనా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

# బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



**సింగరాయకొండ, జూన్ 20, ప్రభాతవార్త**

మండలంలోని దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధి చెందిన పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జూన్ 24 నుంచి జూలై 4 వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు, గోడ పత్రికలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి శనివారం ఆవిష్కరించారు.టంగుటూరు మండలం నాయుడుపాలెంలోని మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తులందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించాలని దేవస్థానం అధికారులు, పాలకవర్గానికి మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, కార్యనిర్వహణాధికారి పి.కృష్ణవేణి,అర్చకులు ఉదయగిరి వెంకటశేష లక్ష్మీనరసింహాచార్యులు, పాలక వర్గం సభ్యులు కె. రమణయ్య, సీఐ శ్రీహరి పాల్గొన్నారు.

## 23వ మార్కాపురం జిల్లా సీపీఐ నూతన భవన శంకుస్థాపనకు

### బొల్లా, యాదాలను ప్రజలను ఆహ్వానించిన సీపీఐ నాయకులు





**పొమూరు, జూన్ 20, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో నిర్మించనున్న 23వ మార్కాపురం జిల్లా సీపీఐ నూతన భవనానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శనివారం సీఐటీయు నాయకులు పిలుపునిచ్చారు.ఈ మేరకు స్థానిక సీపీఐ నాయకులు ప్రజలను, కార్యకర్తలను, అభిమానులను శంకుస్థాపన మహోత్సవానికి ఆహ్వానించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడే వేదికగా నిలిచే ఈ భవన నిర్మాణం సీపీఐ ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి జాతీయ కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా స్థాయి నాయకులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, పాలపర్తి మస్తాన్‌రావు, పోతల ప్రాకర్, వజ్రాల సుబ్బారావు, సూరిబాబు, కిషన్ సింగ్, ఒగురి నరసింహారావు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఆకుపాటి



**పొమూరు, జూన్ 20, ప్రభాతవార్త**

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి అలవేలుమంగాపురంలో వెలసినటువంటి శ్రీపద్మావతి అమ్మవారిని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎంపీటీసీలసంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ శనివారం నాడు వీఐపీ దర్శనం చేసుకున్నారు. ఈయన వెంట బోయిన రాయుడు కంట కోటయ్య, సోమిశెట్టి సుబ్బు తదితరులు ఉన్నారు.

## గ్రామ దేవత అంకాలమ్మకు నేడు పాలపొంగళ్ళు



**పొమూరు, జూన్ 20, ప్రభాతవార్త**

పొమూరు పంచాయతీ పరిధిలోని వెలసి ఉన్న అంకాలమ్మ పోలేరమ్మ దేవతలకు ప్రతినిత్యం చేస్తున్న పాలపొంగళ్ళు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు నిర్వహించే ప్రత్యేక తిరుణాళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.స్థానిక అంకాళమ్మ వీధిలో ఉన్నటువంటి దేవాలయానికి లక్షలాది రూపాయలతో 11 గంటల నుండి 1గంటల ఉంటది సర్వాంగ సుందరంగా అన్ని హంగులు ఏర్పాటు చేశారు. గ్రామం మొత్తం సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలకు మొక్కుకోవడం ఆనవాయితీ. పది మంది ఏర్పాటులో పర్యవేక్షిస్తున్న పేరం రఘునాథరెడ్డి రామిరెడ్డి వయ్యపు అంకాలమ్మ దేవస్థానం నిర్వాహకులు ఒగురు నరసింహారావు, మార్కాపురం జిల్లా ఓబీసీ చైతన్య సమితి అధ్యక్షులు ఒగోరి ఏడుకొండలు, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- అన్నదాత సుఖీభవ నిధులతో రైతులకు ఆసరా - ఎమ్మెల్యే ఉగ్ర**









**హనుమంతునిపాడు, జూన్ 20, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్(రైతన్న మీ కోసం) నిదులు రైతులకు పెట్టుబడి సహాయం కింద ఆసరా కలిపిస్తున్నాయని కనిగిరి ఎమ్మెల్యే, ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు డాక్టరన ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు .2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత నిధుల పంపిణీ కార్యక్రమం శనివారం మండలం లోని సీతారామపురం రైతు సేవా కేంద్రం ఆవరణలో కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ జైనులాబ్దిన్ అధ్యక్షతన సభ జరిగింది. ఎల్ఈడీ తెరలపై ప్రత్యక్ష ప్రసారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతు రైతు సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, రైతు అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని మోడీ అమలు చేస్తున్నారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, సాగునీటి సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలు, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అలాగే కనిగిరి నియోజకవర్గంలో 42302 మంది రైతులకు గాను అన్నదాత సుఖీభవ పతకం ద్వారా 21.15 కోట్లు, పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.7.16 కోట్లతో మొత్తంగా 28.31 కోట్లను చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కనిగిరి మార్కెట్ యార్డు చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పామూరు మండల పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు, కనిగిరి మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు ఇంద్ర భూపాల్‌రెడ్డి, హనుమంతునిపాడు క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు అద్దంకి రాంబాబు, సొసైటీ బ్యాంకు చైర్మన్ కుందురు నారాయణరెడ్డి, ఉడుముల పిచ్చిరెడ్డి, యేసుపోగు రాజేష్, కుర్రాకు బాల నారాయణ, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్లు, హనుమంతునిపాడు మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, మహిళా అధ్యక్షులు హనుమాటి సుబ్బలక్ష్మీ, హనుమంతునిపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, నీటి సంఘం అధ్యక్షులు గాయం స్వూరెడ్డి, కనిగిరి టీడీపీ యూత్ కన్వీనర్ అచ్చాల రవి, ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి షేక్ షరీఫ్, ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య, నాయకులు కూరాకు వెంకట్, గంటా శ్రీనివాసరెడ్డి, చావలి వెంకటేశ్వర్లు, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి

**- దద్దాల నారాయణ యాదవ్**



**సీఎస్‌పురం, జూన్ 20, ప్రభాతవార్త**

ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ(సర్) ప్రక్రియపై బూత్ స్థాయి కమిటీలు అప్రమత్తంగా ఉండాలని, ఎస్ఐఆర్ పేరుతో అధికార పక్షం చేసే అవకతవకలు, అక్రమాలను అడ్డుకోవాలని వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం సీఎస్‌పురం మండలం డీజీపేట పంచాయతీకి చెందిన పార్టీ నాయకులు మితికాల గురవయ్య, పందిటి వెంగళరావు, మితికాల వరుణ్ కుమార్, చెవులు తిరుపతయ్య, దద్దాల నారాయణ యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారి పంచాయతీకి సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆయనతో చర్చించారు.

# విద్యార్థులకు పుస్తకాలు, పలకల పంపిణీ



**సింగరాయకొండ, జూన్ 19,ప్రభాతవార్త**

స్థానిక బుంగబావి సెంటర్‌లోని వెస్ట్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ షేక్ సందాని భాషా ముఖ్య అతిథిగా హాజరై విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి సందాని భాషా అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గతంలో పాఠశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించి విద్య పట్ల తన అభిమానం చాటుకున్నారని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ ఎస్. దాని, పటాన్ ఆరిఫ్ ఖాన్, పటాన్ సల్మాన్ ఖాన్, పూర్వ విద్యార్థి షేక్ హమ్రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పేద విద్యార్థులకు విద్యా సామగ్రి అందించినందుకు పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు



**సింగరాయకొండ, జూన్ 20, ప్రభాతవార్త**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ ఎం. శివకుమారి హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా సింగరాయకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెండు బెల్ట్ షాప్ కేసులు, రెండు బహిరంగ మద్యం సేవింపు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.బహిరంగంగా మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలోని 15 ఏ-4 మద్యం దుకాణాలు పర్మిట్ రూమ్‌లకు లైసెన్సులు పొందాయని పేర్కొన్నారు. మద్యం సేవించే వారు ఆయా పర్మిట్ రూమ్‌లలో మాత్రమే సేవించాలని సూచించారు.అక్రమ మద్యం విక్రయాలు, బహిరంగ మద్యం సేవింపుపై ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**- కలికివాయలో అన్నదాత సుఖీభవ**

**- పీఎం కిసాన్ నిధుల విడుదలలో పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**



**సింగరాయకొండ జూన్ 20, ప్రభాతవార్త**

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మండలంలోని కలికివాయ గ్రామంలో శనివారం నిర్వహించిన "అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ తొలి విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 1.87 లక్షలకుపైగా రైతు కుటుంబాల ఖాతాల్లో రూ.125.65 కోట్లను జమ చేసినట్లు మంత్రి తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులకు పెట్టుబడి ఇబ్బందులు లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున జమ చేశాయని చెప్పారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రైతులకు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు ప్రయోజన చేకూరుతోందన్నారు.జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలికివాయ గ్రామంలో రీసర్వే సమస్యలను పరిష్కరించి ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.అనంతరం స్వర్ణ గ్రామం స్వర్ణ సచివాలయం భవనాన్ని మంత్రి స్వామి, జేసీ కల్పనా కుమారి చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వసతి గృహాలకు కార్పొరేట్ స్థాయి వసతులే లక్ష్యం

**- రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**



**సింగరాయకొండ, జూన్ 20, ప్రభాతవార్త**

ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వసతి గృహాల్లో నివసించే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శనివారం సింగరాయకొండ మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో జరుగుతున్న మరమ్మతుల పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.47 లక్షల వ్యయంతో శరవేగంగా సాగుతున్న మరమ్మతు పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జరుగుతున్న పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులు మరియు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు.వసతి గృహాల మరమ్మతుల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. నిరుపేద విద్యార్థులు బస చేసే ఈ వసతి గృహంలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుద్దీకరణ, గదుల ఆధునీకరణ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జేసీ కల్పనా కుమారి,అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత రాష్ట్ర నిర్మాణానికి అందరూ కృషి చేయాలి



**పొన్నలూరు, జూన్ 20,ప్రభాతవార్త**

ప్లాస్టిక్ రహిత రాష్ట్ర నిర్మాణానికి అందరూ కృషి చేయాలని ఎంపీడీవో డాక్టర్ పి. సుజాత అన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (సాసా) కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ముండ్లమూరివారి పాలెం గ్రామపంచాయతీలో ప్లాస్టిక్ రహిత రాష్ట్రం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అధికారి డాక్టర్ కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని రూపొందించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలైన క్లాత్ బ్యాగులు, జూట్ బ్యాగులు, పేపర్ బ్యాగుల వినియోగంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానం, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, రవాణా వ్యవస్థల బలోపేతం,ప్లాస్టిక్ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ తదితర అంశాలపై వివరించారు.స్వచ్ఛ రథాలు, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ల వినియోగం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ఇంటింటా ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి అందించేలా ప్రజలను చైతన్యపరిచారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బి. సతీష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి శిరీష,స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పారిశుద్ధ్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం



**తాళ్లూరు,జూన్ 20, ప్రభాతవార్త**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించటమే లక్ష్యంగా పనిచేయాలని, దానికి ఆయా రాజకీయ పార్టీలు సహకరించాలని తహసీల్దార్ బచ్చల వెంకట రమణారావు అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఎస్ఐఆర్ 2026( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ), వివిధ రాజకీయ పార్టీల బూత్ ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల ఓటర్ల జాబితాపై ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలు, సవరణలు, మృతి చెందిన వారి ఓట్లను తొలగించటం, కొత్త దరఖాస్తులు తదితర అంశాలపై తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రాజ్యాంగం కల్పిం చిన ఓటు హక్కును కల్పించటంలో ప్రభుత్వ అధికారులతోపాటు, రాజకీయ పార్టీల నాయకులు భాగ స్వాములు కావాలన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ, దరఖాస్తుల పరిశీలన, ఫీల్డ్ వెరిఫికేషన్ పై వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరిని మదన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి వెంకటేష్



**పొమూరు, జూన్ 20, ప్రభాతవార్త**

తిరుపతి ఎమ్మెల్యే ఆరిని శ్రీనివాసులు తనయుడు యువ నాయకుడు మదన్ అన్నని జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ జాయినింగ్స్ కమిటీ సభ్యులుగా నియమించిన సందర్భంగా మదన్ అన్నగారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, బోయిన రాయుడు, కంట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

7:7.qxd 6/20/2026 11:26 PM Page 1



# మార్కాపురం వార్త



## యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**కనిగిరి, జూన్ 20, ప్రభాతవార్త**

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వర్తనేని శ్రీధర్,డీఎల్‌డీఓ కే.శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 5 గంటల నుంచి పామూరు రోడ్డులోని అమరావతి గ్రౌండ్‌లో యోగా దినోత్సవ వేడుకలను ప్రారంభమవుతాయని తెలిపారు. ఉదయం 6గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యోగా ప్రాధాన్యంపై సందేశం అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి రోజు యోగా సాధన చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభించడంతో పాటు ఆలోచనలపై నియంత్రణ పెరుగుతుందని, ఒత్తిడి దూరమై అంతర్గత శక్తి వృద్ధి చెందుతుందని వివరించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చిన్నారుల భవిష్యత్తుకు అంగన్‌వాడీలే బలమైన పునాది



**కనిగిరి, జూన్ 20, ప్రభాతవార్త**

కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అంగన్‌వాడీ పిలుస్తోంది ముగింపు కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంపీఎస్ పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో శిక్షణ పొందిన టీచర్లు ప్రీ స్కూల్ కిట్ల సహాయంతో అక్షరాలను బొమ్మల రూపంలో పరిచయం చేస్తూ నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నారని తెలిపారు. అలాగే ఆట వస్తువులతో వివిధ క్రీడలు, నీతి కథలు, పాటలు, పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందిస్తూ చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో అంగన్‌వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడీ పిలుస్తోంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ షేక్ నాగుల్ మీరా, ఎంపీహెచ్ఏలు భాస్కర్, శ్రీనివాస్, ఆశా వర్కర్లు నాగమణి, కొండమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త సరస్వతి, హెల్పర్ భాగ్యలక్ష్మి, గ్రామంలోని తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## యోగా సాధనకు రాష్ట్ర గుర్తింపు

**- ముగ్గురికి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి**





**కనిగిరి, జూన్ 20, ప్రభాతవార్త**

రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనపరిచిన వెంగళాయపల్లె ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్వర్ణ వెంకట రమణయ్య మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి పులి ప్రతాపరెడ్డి, రంగా ద్వితీయ బహుమతి సాధించారు. 35 సంవత్సరాల పైబడిన విభాగంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా శిక్షణ పోటీల్లో వీరు ఈ ఘనతను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం పట్ల స్థానికులు, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. యోగా రంగంలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విజేతలను వేమూరి రామయ్య, మూల సత్యరెడ్డి, పీసీపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంగయ్య, మారెళ్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు పరిమిశర్మ, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కోమటిగుంట్ల వీరయ్య, యూనిట్ ఇన్‌చార్జిలు మూలే మహేందర్‌రెడ్డి, తిరువయ్యపాటి ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ బ్రహ్మయ్యతో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారు.

## రైతన్నల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయం

**- అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నగదు పంపిణీలో ఎమ్మెల్యే ముత్తుముల**





**కంభం, జూన్ 20 ప్రభాతవార్త**

రాష్ట్రంలో రైతన్నల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. కంభం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శనివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో మొదటి విడతలో అన్నదాత సుఖీభవ పథకంలో 37,649 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.18.82 కోట్లు, పి.ఎం. కిసాన్ పథకం ద్వారా 33,042 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున మొత్తం 6.61 కోట్లు రూపాయలు మొత్తం రూ.25.43 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. అనంతరం ఆయన రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంభం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు. బాలయ్య బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బాదం కిషోర్, జిల్లా టిడిపి వైస్ ప్రెసిడెంట్ బిజ్జాల కిషోర్, జనసేన జిల్లా కార్యదర్శి లంక నరసింహారావు, రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ గోన చెన్నకేశవరావు, కంభం జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టెతస్కోప్ పట్టిన ఎమ్మెల్యే ఉగ్ర.. మానవత్వం చాటిన వైద్యుడు

**- వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ**

**- ఉచిత కంటి వైద్య శిబిరంలో స్వయంగా బీపీ పరీక్షలు**

**- ప్రజా సేవే పరమావధిగా.. ఆరోగ్యవంతమైన కనిగిరి కోసం ఉగ్ర కృషి**



**కనిగిరి, జూన్ 20, ప్రభాతవార్త**

రాజకీయ నాయకుడిగా ప్రజలకు సేవ చేయడం ఒక ఎత్తయితే, వైద్యుడిగా ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం మరో ఎత్తు. ఈ రెండింటిని సమన్వయం చేస్తూ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరోసారి తన మానవీయ కోణాన్ని చాటిచెప్పారు. కనిగిరి నియోజకవర్గ ప్రజల కోసం అమరావతి మైదానంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆయన స్వయంగా స్టెతస్కోప్ ధరించి వృద్ధులకు రక్తపోటు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు. ఈ శిబిరానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వందలాది మంది వృద్ధులు, కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాధారణంగా ప్రజాప్రతినిధులు కార్యక్రమాలకు హాజరై ప్రసంగాలతో పరిమితమవుతుంటారు. అయితే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాత్రం తన వైద్య వృత్తి అనుభవాన్ని మరోసారి గుర్తు చేస్తూ శిబిరానికి వచ్చిన వృద్ధుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఒక వృద్ధురాలి రక్తపోటును స్వయంగా పరీక్షిస్తూ ఆమె ఆరోగ్య సమస్యలపై ఆరా తీసి వైద్య సూచనలు అందించిన దృశ్యం అక్కడి వారిని ఆకట్టుకుంది. ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకోవడమే నిజమైన ప్రజా సేవ అని ఆయన వ్యవహారశైలి మరోసారి నిరూపించింది. రాజకీయాల్లోకి రాకముందు వైద్య వృత్తిలో సేవలందించిన డాక్టర్ ఉగ్ర, ప్రజల నాడిని అర్థం చేసుకునే నాయకుడిగా గుర్తింపు పొందారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ఇప్పటికే అనేక ఉచిత శిబిరాలను నిర్వహించారు. కంటి, గుండె, సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహ నిర్ధారణ వంటి సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని చెప్పారు. ప్రజలందరూ ఇలాంటి ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వైద్యుడిగా మానవత్వాన్ని మరువకుండా ప్రజల మధ్యకు వచ్చి సేవలు అందిస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి చర్యలకు శిబిరానికి హాజరైన వృద్ధులు, ప్రజలు ప్రశంసలు కురిపించారు. "ప్రజా సేవే లక్ష్యంగా.. ఆరోగ్యమే మహాభాగ్యంగా" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ, వైద్యుడి హృదయం ఇంకా తనలో సజీవంగానే ఉందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరోసారి నిరూపించారు.

## నీట్ పరీక్షలకు చీరాలలో గట్టి పోలీసు బందోబస్తు

**చీరాల, జూన్ 20, ప్రభాతవార్త**

చీరాల పట్టణంలో ఆదివారం జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్) నిర్వహణకు సంబంధించి పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు చీరాల ఆర్డీవో, డీఎస్పీ ఎండీ మొయిన్ శనివారం పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పట్టణంలోని ఎన్ఆర్‌పీఎం బాయ్స్ హైస్కూల్, ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మొయిన్ మాట్లాడుతూ పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్‌తో పాటు అవసరమైన అన్ని కనీస వసతులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నిర్దేశిత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించ బడవని స్పష్టం చేశారు. పరీక్షల సందర్భంగా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని, జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేస్తామని తెలిపారు. నీట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు పోలీసు, రెవెన్యూ శాఖలు సహకరించాలని డీఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సీఐ సోమశేఖర్, టూటౌన్ సీఐ శశికుమార్, ఆర్డీవో, ఎమ్మార్వో తదితరఅధికారులు కూడా తనిఖీల్లో పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లు అప్పగింత



**గిద్దలూరు, జూన్ 20 ,ప్రభాతవార్త**

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు గిద్దలూరు పోలీస్ స్టేషన్‌లో శనివారం బాధితులకు అప్పగించడం జరిగింది. కొమరోలు మండలం గోపాలునిపల్లె గ్రామానికి చెందిన పసుపులేటి చరణ, గిద్దలూరుకు చెందిన ముత్యాల వెంకటేశ్వర్ రెడ్డిలు వారి సెల్ ఫోన్‌లు పోయిందని గిద్దలూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు సెల్‌ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వచ్ఛతే స్వర్ణాంధ్రకు మార్గం

**- పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి పునాది - కలెక్టర్ విజయ సునీత**





**మార్కాపురం, జూన్ 20, ప్రభాతవార్త**

పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి బలమైన పునాది అని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎన్ఎస్‌నగర్, ఆర్టీసీ బస్టాండ్ సమీప ప్రాంతాల్లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొని, మొక్కలు నాటారు. అనంతరం ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు తమ ఇళ్ల వద్దనే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. భూమి, నీరు, వాయు కాలుష్యాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత 16 నెలలుగా స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని, దీనిని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంద్వారా వ్యాధులను నివారించడంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి పౌరుడు పరిశుభ్రతను తన బాధ్యతగా భావించి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులను కలెక్టర్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.36 లక్షల కోట్ల వ్యాపారంతో ఏపీజీబీ దేశంలో అగ్రగామి

**- మార్కాపురంలో రూ.2.25 కోట్ల రుణాల పంపిణీ - ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం**

**- చైర్మన్ కె. ప్రమోద్ కుమార్‌రెడ్డి**






**మార్కాపురం, జూన్ 20, ప్రభాతవార్త**

బ్యాంకింగ్ రంగంలో రోజురోజుకు పెరుగుతున్న పోటీని ఎదుర్కొంటూ ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు (ఏపీజీబీ) రూ.1.36 లక్షల కోట్ల వ్యాపారంతో దేశంలోని గ్రామీణ బ్యాంకింగ్ రంగంలో అగ్రస్థానంలో నిలిచిందని ఆ బ్యాంకు చైర్మన్ కె. ప్రమోద్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మార్కాపురంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో ఏపీజీబీ రీజినల్ మేనేజర్ ఇ. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన రుణాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఖాతాదారులకు వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, విద్య, గృహ, వాహన మరియు గోల్డ్ లోన్లు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1,360 ఏపీజీబీ శాఖలు పనిచేస్తున్నాయని, ఈ ఏడాది చివరి నాటికి మరో 40 శాఖలను ప్రారంభించి మొత్తం 1,400 శాఖలతో సేవలు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. డ్వాక్రా మహిళలు వ్యాపారాభివృద్ధిలో విశేష పురోగతి సాధిస్తున్నారని, 1.60 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో బ్యాంకు పనిచేస్తోందన్నారు. రుణాల స్వీకరణతో పాటు వాటి సకాల చెల్లింపులోనూ మహిళలు ముందంజలో ఉండటం అభినందనీయమన్నారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూనే కమర్షియల్ రంగానికీ తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామని చైర్మన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాలు, ఎంఎస్ఎంఈ పథకం లబ్ధిదారులకు కలిపి ఒక్కరోజులోనే రూ.2.25 కోట్ల విలువైన రుణాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని రీజినల్ మేనేజర్ ఇ. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ, లీడ్ బ్యాంక్ జిల్లా అధికారి ఎస్.కె. షాకిర్, జిల్లాలోని ఏపీజీబీ శాఖల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఏపీజీబీ చైర్మన్ కె. ప్రమోద్‌కుమార్‌రెడ్డిని బ్యాంకు విశ్రాంత మేనేజర్లు నాగలక్ష్మి, రామకృష్ణారావు, కుమారి తదితరులు శాలువాతో సత్కరించారు.

## అంగన్‌వాడీ కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, జూన్ 20 ,ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని ఎస్.టి. కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న పోషకాహారం, హాజరు రిజిస్టర్లు, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం చిన్నారులతో కొంతసేపు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సబ్ జైల్‌ను తనిఖీ చేసిన అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణ





**గిద్దలూరు, జూన్ 20 ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని సబ్ జైల్‌ను ఒంగోలు జిల్లా అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ సిహెచ్ వి రామకృష్ణ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జైలులో ఉన్న ప్రతి ఒక్కరి కేసుల వివరములు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి ప్రవర్తించాలని, ఆవేశం అనర్థాయకమని తెలిపారు. మద్యం త్రాగి మోటారు వాహనములను నడపటం చట్టరీత్యా నేరమన్నారు. బెయిల్, సింగిల్ షూరిటీ మరియు అర్హులకు ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు. బెయిల్ పొందిన వారు, సదరు కేసు పూర్తయ్యే వరకు కోర్టు ముందుప్రతివాయిదాకు తప్పకహాజరు కావాలన్నారు. తదుపరి ఖైదీలకు అందుతున్న సదుపాయములను, ఆహార పదార్థములను మరియు సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్, అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె. భరత్ చంద్ర, న్యాయవాది ఎం ఏ రైడర్ బాబు, సబ్ జైల్ సూపరెండేంట్ యు లింగారెడ్డి, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కి స్టూల్స్ అందించిన జనసేన నాయకుడు శంకర్ నాయుడు



**గిద్దలూరు, జూన్ 20, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని అన్న కాంటీన్‌కు శనివారం రాచర్ల మండలం జనసేన నాయకులు ఉలాపు శంకర్ నాయుడు స్టూల్స్ అందించారు. వర్కర్లకు వృద్ధుల అవసరాల గుర్తించిన శంకర్ నాయుడు, జనసేన నాయకుడు విజయ్, టిడిపి నాయకుడు వలిలు స్వయంగా అన్నక్యాంటీన్‌కి వెళ్లి స్టూల్స్ అందజేశారు. దాతలకు క్యాంటీన్ నిర్వహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు తప్పవు

**- ఎక్సైజ్ ఎస్సై ఎం జయరావు హెచ్చరిక**



**గిద్దలూరు, జూన్ 20, ప్రభాతవార్త**

బహిరంగ ప్రదేశాలు, రహదారులు, పార్కులు తదితర పబ్లిక్ ప్రాంతాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని ఎక్సైజ్ శాఖ ఎస్సై ఎం జయరావు హెచ్చరించారు. మద్యం సేవించేవారు ప్రభుత్వం అనుమతించిన పర్మిట్ రూముల్లో మాత్రమే మద్యం సేవించాలని సూచించారు. అనుమతి లేని ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్నట్లు గుర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నేడు గిద్దలూరు పట్టణంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవించి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెట్టేందుకే సంబరాలు

**- కూటమి సర్కార్‌పై వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శ**



**మార్కాపురం టౌన్, జూన్ 20, ప్రభాతవార్త**

మార్కాపురం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని కూటమి ప్రభుత్వం సంబరాలు చేయడం వెనక ప్రజలను మభ్యపెట్టే కుట్ర దాగివుందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రజలేమీ అవివేకులు కాదని, కూటమి సర్కార్ ఏ హామీ అమలు చేసింది వేటిని విస్మరించిందన్న చిట్టా వారి వద్ద ఉందని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ఆ చిట్టా విప్పి ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. వైసీపీ హయాంలో దాదాపు 95 శాతం పూర్తయిన వాటిని పూర్తిచేసి సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టును వైసీపీ 95శాతం మేర పూర్తి చేసిందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో కొన్ని మెడికల్ కాలేజీ భవనాలు పూర్తిచేయలేదని కూటమి నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, జగన్ ప్రభుత్వం హయాంలో కొన్ని మెడికల్ కాలేజీ భవనాలు పూర్తికాకపోతే నేడు ఆ కాలేజీల్లో మెడికల్ విద్యార్థుల ప్రవేశాలు ఎలా సాధ్యమాయ్యాయని అయన ప్రశ్నించారు. వైసీపీ హయాంలో రేండేళ్ల కరోనా కారణంగా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం ఉన్న అనేక అభివృద్ధి కార్యక్రమాలతోపాటు అనేక సంక్షేమ పథకాలు అమలాయ్యాయని గుర్తు చేశారు. ఇలా ఎన్నో పనులు వైసీపీ ప్రభుత్వం పూర్తి చేస్తే వాటికి రంగులేసుకొని రిబ్బన్ కట్టింగ్ లతో తామే అన్ని సాధించామన్నట్లుగా సంబరాలు చేసుకోవడం వింతగా ఉందన్నారు. మార్కాపురం పట్టణంలో నిర్మాణంలోఉన్న మైనార్టీ షాదీఖానా వైసీపీ సర్కార్ 70శాతం మేర పూర్తి చేసినా మిగిలిన వాటిని పూర్తిచేయకుండా కాలయాపణ చేస్తున్న కూటమి సర్కార్ దీనిపై సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి సమాధానం చెప్పకపోతే ఎన్నికల సమయంలో ఓటు రూపంలో సమాధానం ఇస్తారని ఆయన హెచ్చరించారు.

## యోగాంధ్ర 2026లో మార్కాపురం విద్యార్థినికి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి

**- పాటల పోటీలో ప్రతిభ చాటిన ఎం.సాయి అనన్యకు ఎంపీడీవో అభినందనలు**



**మార్కాపురం, జూన్ 20, ప్రభాతవార్త**

యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి పాటల పోటీలలో మార్కాపురం మండలానికి చెందిన కుమారి ఎం సాయి అనన్య విశేష ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని సాధించింది. 10 నుండి 18 సంవత్సరాల వయోపరిమితి విభాగంలో మార్కాపురం మండలం తరపున పాల్గొన్న ఆమె రాష్ట్రస్థాయిలో రెండో స్థానం దక్కించుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఏ బాల చెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మార్కాపురం మండలానికి ద్వితీయ బహుమతి లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. అనన్య సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆమెను అభినందించారు. అనన్య విజయంపై వ్యవసాయ అధికారిణి వై భాగ్యవతి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులు జి స్వర్ణలత, ఎస్‌కె జి ఖాజా తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది కూడా ఆమె ప్రతిభను కొనియాడారు. యోగాంధ్ర2026 కార్యక్రమం ద్వారా యువతలో యోగా, సాంస్కృతిక విలువలు, కళాప్రతిభలను ప్రోత్సహించే లక్ష్యంనెరవేరుతోందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో మార్కాపురం మండలానికి గుర్తింపు తీసుకువచ్చిన అనన్యకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కరవు నేలపై ఆశల జలధార

**- 30 ఏళ్లు పూర్తి చేసుకున్న వెలుగొండ**



**మార్కాపురం, జూన్ 20, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు 30 ఏళ్ల చరిత్రను పూర్తిచేసుకుని కీలక దశకు చేరుకుందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. 1996లో శంకుస్థాపన జరిగిన ఈ ప్రాజెక్టు ద్వారా 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు అందనున్నట్లు పేర్కొన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో నిర్మించిన జంట సొరంగాలు దేశంలోనే ఇంజినీరింగ్ అద్భుతంగా నిలిచాయని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ప్రకాశం జిల్లా అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, రైతుల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వెల్లలచెరువులో ఆపరేషన్ క్లీన్ స్లీప్ కార్యక్రమం

**అద్దంకి, జూన్ 20, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ క్లీన్ స్లీప్ ఒక రాష్ట్రం ఒక పరిశుభ్రత లక్ష్యం" కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెలలో మూడవ శనివారం సాస్ ప్రోగ్రాం కార్యక్రమం శనివారం సంతమాగులూరు మండలం లో వెల్లలచెరువు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్వచ్ఛంద కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ప్రాథమిక పాఠశాల, స్వచ్ఛ రథము పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అధ్యక్షతన జరిగింది. బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆలూరు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు చింతా వెంకయ్య , సచివాలయం సిబ్బంది, ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింగరకొండను టూరిజంగా అభివృద్ధి చేయాలి

**- చైర్మన్‌ను కోరిన సింగరకొండ అధికారులు, పాలకమండలి**

**అద్దంకి, జూన్ 19, ప్రభాతవార్త :**



అద్దంకి పట్టణం,నాగులపాడు రోడ్డులోని కామేపల్లి కళ్యాణ మండపం నందు గోరంట్ల శ్రీనివాసరావు కుమారుని వివాహానికి ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు,దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డితో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్. ఈ కార్యక్రమంలో అద్దంకి మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలలో పాల్గొన్న బూచేపల్లి, చింతలపూడి

**అద్దంకి, జూన్ 20, ప్రభాతవార్త**



అద్దంకి పట్టణం,నాగులపాడు రోడ్డులోని కామేపల్లి కళ్యాణ మండపంలో గోరంట్ల శ్రీనివాసరావు కుమారుని వివాహం శుక్రవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా వైఎస్ ఆర్సీపీ అధ్యక్షుడు,దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌లు హాజరై నూతన దంపతులను అశ్వీరదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాటర్ ప్లాంటుకు కాయిన్‌బాక్స్ బహుకరణ

**అద్దంకి, జూన్ 20, ప్రభాతవార్త :**



రోటరీ గంగ ఆర్వో ప్లాంట్ కు 26 వేల రూపాయల విలువగల కాయిన్ బాక్స్ ను సీనియర్ రొటేరియన్ పూర్వ ప్రెసిడెంట్ చిన్ని మురళీకృష్ణ, పదివేల రూపాయల విలువగల సబ్మెర్సిబుల్ మోటర్ ను బహుకరించారు. ఈ సందర్బంగా సీనియర్ రొటేరియన్ కాకాని రాధాకృష్ణమూర్తిని రోటరీ ఆఫీస్ లో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, కార్యదర్శి అళహరి ప్రసాద్, ట్రెజరర్ తమ్మిన శ్రీనివాసరావు, నరసింహారావు, అద్దంకి లేవి ప్రసాద్, చప్పిడి వీరయ్య, పువ్వాడ రామకోటేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వర్లు,దివాకర్ దత్తు,పసుపులేటి ఆంజనేయులు,అంజాద్‌బాషా అన్నంగి సుబ్బారావు, కొల్లా భువనేశ్వరి, శ్రీనివాసాయ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకి స్వాగతం పలికిన మంత్రి

**అద్దంకి, జూన్ 20, ప్రభాతవార్త :**



పల్నాడు జిల్లా, చిలకలూరిపేట నియోజకవర్గం, లింగంగుట్ల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పల్నాడు జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సాదరంగా, స్వాగతం పలికారు.

## నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన కార్యదర్శి జ్యోతి

**సంతనూతలపాడు, జూన్ 20, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామ పంచాయతీలో క్లాప్ మిత్రాలకు పంచాయతీ అభివృద్ధి అధికారిణి ఆర్.జ్యోతి శనివారం నాడు స్వచ్ఛందంగా కూరగాయలు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో డి.సురేష్‌బాబు అధ్యక్షత వహించారు. ఏడుగురు క్లాప్ మిత్రాలకు ఒక్కొక్కరికి నాలుగు కేజీలు కూరగాయాలు, నిత్యవసర సరుకులను ఎంపీడీవో సురేష్‌బాబు పర్యవేక్షణలో పంచాయతీ అభివృద్ధి అధికారిణి జ్యోతి ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనంపాడులో ముమ్మర క్లీనింగ్

**సంతనూతలపాడు, జూన్ 20, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామంలో శనివారం నాడు శాస కార్యక్రమంలో భాగంగా పలు వాడల్లో ముమ్మరంగా క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. గ్రామ పంచాయతీ రహదారికి రెండు వైపులా క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఎల్లో స్పాట్స్ తొలగించారు. సైడు కాలువలను శుభ్రపరిచారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశం మేరకు శాస కార్యక్రమంలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టారు. ఎంపీడీవో డి.సురేష్‌బాబు దీనిని పర్యవేక్షించారు. డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్‌ను ఎంపీడీవో సురేష్‌బాబు ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారిణి ఆర్.జ్యోతి, గ్రామ టీడీపీఅధ్యక్షులు ఆళ్ల రంగయ్య, గ్రామ నాయకులు మన్నం వెంకట్రావు, ఎం.నాగరాజు, కరిచేటి నరసింహారావు, మాదాల రాంబాబు, మాచవరపు వెంకట్రావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్

**సంతనూతలపాడు, జూన్ 20, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం మంగమూరు సచివాలయాన్ని డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్ శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్డేట్ ప్రక్రియను చేపట్టాలన్నారు. అన్ని పథకాలకు సంబంధించి ఆన్‌లైన్, వివిధ సర్వేలు పెండింగ్ లేకుండా వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందిని డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మంగమూరు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్.ప్రతాప్ కుమార్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 22,23,24వ తేదీల్లో ఆదార్ స్పెషల్ క్యాంపు

**సంతనూతలపాడు, జూన్ 20, ప్రభాతవార్త**



సంతనూతలపాడు హైస్కూల్ ప్రాంగణంలో ఈనెల 22,23,24 తేదీల్లో ఆదార్ స్పెషల్ క్యాంపు జరగనున్నట్లు ఎంపీడీవో డి.సురేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్‌లు తెలిపారు. ముఖ్యంగా 0-15 లోపు గల చిన్నారులు విద్యార్థులకు ఆధార్ కార్డులు అప్డేట్స్, సవరణలు తదితర ప్రక్రియను చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. బర్త్ సర్టిఫికేట్ ద్వారా నూతనంగా ఆధార్ కార్డు నమోదు చేయనున్నట్లు వారు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఈ ఆధార్ స్పెషల్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాల్సిందిగా ఎంపీడీవో సురేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్‌లు కోరారు. కాగా మండలంలోని రుద్రవరం గ్రామంలో జరుగుతున్న ఆధార్ స్పెషల్ క్యాంపును డిప్యూటీ ఎంపీడీవో ఈ సందర్భంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

## పరిసరాల పరిశుభ్రత, పౌష్టికాహార లక్ష్యంగా అంగన్‌వాడీలు నిర్వహించాలి

**- గొట్టిపాటి లక్ష్మీ**

**ముండ్లమూరు, ప్రభాతవార్త**



మండలంలోని శంకరాపురం గ్రామంలో శనివారం సాయంత్రం అంగన్‌వాడీ కేంద్రాన్ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు, తల్లులకు, బాలింతలకు అందించే ఆహారం, చుట్టూ పరిసరాల పరిశుభ్రతపై ఆమె ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పరిస్థితులను పర్యవేక్షించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి స్వచ్ఛత శుభ్రతపై అవగాహన కల్పించారు. పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. మరుగుదొడ్లు, వాటర్ సింకులు, చుట్టు పరిసరాలు, కాలువలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. మన కూటమి ప్రభుత్వంలో స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్రగా తీర్చిదిద్ది ఆరోగ్యమైన సమాజం నిర్మించేందుకు పౌష్టికాహారం అందించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌శాడీ కేంద్రాలలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు అందులో భాగంగా ఈరోజు శంకరాపురంలో అంగన్‌వాడీని తాను పరిశీలించానని ఇంకా మెరుగుగా సేవలందించాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు.

## రాష్ట్రస్థాయిలో ప్రధమ స్థానం సాధించిన తానంచింతల పీఎస్

**దర్శి, ప్రభాతవార్త**



దర్శి మండలం తానం చింతల పంచాయతీ కార్యదర్శి షేక్ జహీర్ అహ్మద్ ఎంపీడీవో పి.కల్పన డిప్యూటీ ఎంపీడీవో ఏ.సుధాకర్‌రావు సహాయ సహకారాలతోటి యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రధమ స్థానం సాధించారు. యోగాడే సందర్భంగా విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో షేక్ జహీర్ అహ్మద్ పాల్గొని ప్రధమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జహీర్ అహ్మద్‌కు మెమోంటో, సర్టిఫికేట్ ప్రధానం చేశారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ బూచేపల్లి

**దర్శి, జూన్ 20, ప్రభాతవార్త**



దర్శి మండలంలోని తానంచింతల గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి నూతన శిఖర కలశ ప్రతిష్ఠ పూజా కార్యక్రమంలో పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లావైఎస్సార్‌సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. అనంతరం దర్శి మండలంలోని కొర్లమడుగు గ్రామంలో చాగంటి రాజశేఖర్‌రెడ్డి వివాహం సందర్భంగా పెళ్ళికొడుకు చేయు కార్యక్రమంలో పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. అనంతరం దొనకొండ మండలం గంగదేవి పల్లి గ్రామంలో బొడ్డురాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్నారు. ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వెన్నపూస వెంకటరెడ్డి, కాకర్ల కృష్ణారకెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, బట్టు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గొట్టిపాటి లక్ష్మీ

**ముండ్లమూరు, జూన్ 20, ప్రభాతవార్త**



నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని ముండ్లమూరు మండలం, శంకరాపురంలోని అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ వేదిక వద్ద దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మహిళలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ వేలాది మంది నిరుపేద విద్యార్థులకు విద్యనందించిన విద్యావేత్త, లక్షలాది మంది మహిళలకు ఆదర్శంగా నిలిచిన వ్యాపారవేత్త, నిస్వార్థంతో ఎందరో ఆపన్నులకు సేవలందించిన సేవా మూర్తి, నిరాడంబరతకు నిలువెత్తు రూపం. మమతానురాగాలకు ప్రతిరూపమైన మాతృమూర్తి మా నారా భువనమ్మ అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్దే మా ధ్యేయం: నారపుశెట్టి పిచ్చయ్య

**దర్శి, జూన్ 20, ప్రభాతవార్త**



దర్శి మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పలు వార్డులలో వేస్తున్న నూతన సిమెంటు రోడ్లను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో సైడ్ డ్రైన్స్, సీసీ రోడ్లు, మంచినీటి కుళాయిలకు లోటు లేకుండా అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అర్జున్‌రావు, ఏఈ శ్రీనివాసరావు, నక్క రంగా, బుజ్జి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**చీమకుర్తి, జూన్ 20, ప్రభాతవార్త**



చీమకుర్తి మండలం బండ్లమూడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తాన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. సున్నం ప్రసాద్ సిద్ధాంతి జ్ఞాపకార్థం కట్టావజ్జుల ముకుల్, కాశ్యాప్ నోటుబుక్స్ శనివారం పంపిణీ చేశారు. ఇంకా తిరుమల కుమార్ విద్యా సామాగ్రి, ఎ. అజయ్ కుమార్ పలకలు బలపాలు అందచేశారు. డాక్టర్ సుప్రియ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ ఇచ్చారు. విద్యాశాఖ అధికారులు డి.నరసింహారావు, కె. శివాజి, కాంప్లెక్స్ చైర్మన్ భాస్కర్ శాస్త్రి, జార్ఖండ్ మహిళా సంఘం నాయకురాలు శిద్దా జయశ్రీ, హెడమాస్టర్ దాసరి హనుమంతరావు, రాజు, ప్రియా, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు. చిన్నారులకు సామూహిక అక్షరాబ్యాసం నిర్వహించారు.

## స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కండి

**చీమకుర్తి, జూన్ 20, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పూరు చలమయ్య కోరారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమం చీమకుర్తి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో కమిషనర్ వై రామకృష్ణయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఒక నెల క్రితం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ రాష్ట్ర వ్యాప్త సమీక్షలో భాగంగా ప్రజలకు చెత్తను 4 రకాలుగా వేరు చేయాలని కమిషనర్ కోరారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, హానికర సానిటరీ వ్యర్థాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేసి, టిడిపి నాయకులు,మునిసిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది విద్యార్థినులతో రాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ల గంగాధర్, పరాల బాల, లింగా వసంత రాయుడు, సూరంపల్లి రవి పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలన ఎంపీడీవో కె. స్వరూప రాణి

**జె. పంగులూరు జూన్ 20 ప్రభాతవార్త**



పంగులూరు గ్రామంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఎంపీడీవో కె స్వరూప రాణి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె. స్వరూప రాణి ఉపాధి హామీ శ్రామికులకులతో మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా పెరుగుతుందన తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అనారోగ్యంతో బాధ పడితే తక్షణమే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్ష చేయించుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పని శ్రామికులు పాల్గొన్నారు.

## పిల్లలకు మంచి భోజనం పెట్టండి: ఎమ్మెల్యే ఇంటూరి

**వలేటివారిపాలెం, జూన్ 20, ప్రభాతవార్త**



మండల పరిధిలోని చుండి మోడల్ స్కూల్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, తాగునీరు, ఇతర వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్నా, తనకు మెసేజ్ చేస్తే వెంటనే స్పందిస్తానని చెప్పి, వారికి తన ఫోన్ నెంబర్ ఇచ్చారు. భోజనం రుచిగా, నాణ్యతగా ఉండేలా తయారు చేయాలని కుకింగ్ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి ప్రతిపాదనలు, పలు అంశాలపై ప్రిన్సిపల్‌తో చర్చించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు మట్టెం శ్రావణి రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు, మాదాల లక్ష్మీనరసింహం, కామినేని అశోక్,కామినేని వీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మేకల అశోక్ స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.13,64,356

**వలేటివారిపాలెం, జూన్ 20, ప్రభాతవార్త**



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి శనివారం భక్తుల ద్వారా రూ. 13,64,356లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ పి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అష్టోత్తరానికి రూ.10,000, కుంకుమార్చన రూ.24,440, తలనీలాలకు రూ.58,000, వాహనాలపూజలకు రూ. 5440, ప్రత్యేక దర్శనాలకు రూ.374600, స్థలపురాణం పుస్తకాల అమ్మకాలకు రూ.200,రూము అద్దెలకు రూ. 32070, కవర్లకు రూ. 9860,లడ్డు ప్రసాదానికి రూ.219935, అన్నదానానికి 315039, విరాళాలు రూ.109110, వచ్చాయని ఆయన తెలియజేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ భక్తులకు, పలు సదుపాయాలు కల్పించారు.

## మాలకొండలో యోగాంధ్ర వేడుకలు

**వలేటివారిపాలెం, జూన్ 20, ప్రభాతవార్త**



యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం వలేటివారిపాలెం మాలకొండలో శనివారం వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశి, నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు శ్రావణిరెడ్డి, ఈవో శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు, నాయకులు వేడుకలను వీక్షించారు. చుండి మోడల్ స్కూల్ విద్యార్థినులు యోగాసన ప్రదర్శన చేయగా ప్రతిభను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ

**బల్లికురవ, జూన్ 20, ప్రభాతవార్త**



ఇండక్షన్ స్టవ్ ల వినియోగంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ వంటలు చేసేందుకు అవకాశం లభిస్తుందని ఎంపీడీవో కుసుమ కుమారి అన్నారు. మండలంలోని కొప్పెరపాడు అంగన్వాడి కేంద్రంలో శనివారం ఆమె అంగన్వాడీ కార్యకర్తలకు ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేశారు. యుద్ధంలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అంగన్వాడీలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ స్టవ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్లు అందజేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వీటి వినియోగంపై అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులలో సానుకూలత వ్యక్తం అయిందన్నారు. రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు గ్యాస్ అవసరం లేకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాటులో భాగంగానే ప్రభుత్వం ఇండక్షన్ స్టవ్‌ల ప్రాజెక్టును చేపట్టి విజయవంతమైందన్నారు.కార్యక్రమంలో సిడిపివో సుధా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధం,పర్యావరణం అందరి బాధ్యత: ఎంపీడీవో కుసుమకుమారి

**బల్లికురవ, జూన్ 20, ప్రభాతవార్త**



స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పారిశుద్ధం పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యతగా గుర్తుంచుకోవాలని ఎంపీడీవో కుసుమకుమారి అన్నారు. మండలంలోని స్వర్ణ గ్రామపంచాయతీ కొప్పెరపాడులో స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛంద దినంగా ప్రజలంతా భావిస్తూ ప్లాస్టిక్ రహిత, పారిశుద్ధ్య పల్లె సీమలుగా తీర్చిదిద్దాలన్నారు. పర్యావరణానికి అత్యంత ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని తమకి తాముగా భూతంగా భావించి తరిమికొట్టాల న్నారు. సిడిపివో సుధా, ఎంపీడీవో కుసుమకుమారిలు మొక్కలను నాటి, వాటి పరిరక్షణ బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి హామీ మేరకు అన్నదాత సుఖీభవ అమలు:ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**





అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ తొలి విడత నిధుల విడుదల సందర్భంగా శనివారం ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రూ.14 వేలు మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు. తొలి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతు కుటుంబాలకు రూ.3,125.47 కోట్లు జమ అవుతున్నాయని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.2,342.92 కోట్లు కాగా కేంద్ర ప్రభుత్వం వాటా రూ.782.55 కోట్లు అని తెలిపారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలో 9,260 మంది రైతులకు రూ.23.514 కోట్లు అందనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించిన ఆయన, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ కార్యకర్తలు, రైతులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసిస్టెంట్ రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎన్. శ్రీనివాసరావు మృతి

**- నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్**

**జె.పంగులూరు జూన్ 20 ప్రభాతవార్త**



బాపట్ల జిల్లా ఏఆర్ విభాగంలో అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్. శ్రీనివాసరావు (59) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీనివాసరావు స్వగ్రామమైన అలవలపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన అంత్యక్రియల కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, అడ్మిన్ ఆర్ఐ షేక్ మోలుద్దీన్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ మాట్లాడుతూ సమర్థవంతంగా విధులు నిర్వహించే అనుభవజ్ఞుడైన పోలీస్ అధికారిని కోల్పోవడం బాధాకరమని నిబద్ధత, క్రమశిక్షణతో పోలీస్ శాఖకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. జిల్లా ఎస్పీ తరఫున మృతుని భార్య ఎన్. అంజలి దేవికి అంత్యక్రియలు, ఇతర తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.1,00,000/ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం పోలీస్ లాంచనాలతో నిర్వహించిన అంతిమ యాత్రలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

21-6Pg5_21-6Pg5.qxd 20/Jun/26 11:37 PM Page 1



# డిఎంకెతో పొత్తుకు ఐయుఎంఎల్ గుడ్ బై

## తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామం

## సిఎం విజయ్ టివికెకు ఐయుఎంఎల్ మద్దతు

**చెన్నై,జూన్ 20:** తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. డిఎంకెకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. అటు అన్నాడిఎంకే నుంచి సొంత ఎమ్మెల్యేలు పార్టీ వీడుతుంటే ఇటు డిఎంకే నుంచి మిత్రపక్షాలు దూరం అవుతున్నాయి. టివికెకు మద్దతు కారణంగా కాంగ్రెస్ డిఎంకే మధ్య బంధం తెగిపోయింది. ఇక 1962 నుంచి డిఎంకెతో కలిసి రాజకీయ ప్రయాణం చేస్తున్న ఇండియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) గుడ్ బై చెప్పింది. విజయ్‌తో కలిసి తమ రాజకీయ ప్రయాణం కొనసాగించాలని నిర్ణయించింది.

తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సుదీర్ఘ కాలంగా అధికార ద్రావిడ మున్నేట్ర కజగం (డిఎంకే) కూటమిలో కీలక భాగస్వామిగా కొనసాగుతున్న ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) ఆ కూటమికి గుడ్ బై చెప్పటం సంచలనంగా మారుతోంది. ఈ రెండు పార్టీల మధ్య పొత్తు ఎన్నికలకే పరిమితం కాకుండా సామాజిక సమీకరణాల్లోనూ ప్రముఖ పాత్ర పోషిస్తూ వచ్చింది. గత కొంతకాలంగా అంతర్గతంగా సాగుతున్న తీవ్ర భేదాభిప్రాయాలు, శ్రేణుల మధ్య అసంతృప్తి చివరకు కూటమి నుంచి శాశ్వత ఉపసంహరణకు దారితీశాయి. ఒక బలమైన మైనారిటీ భాగస్వామిని కోల్పోవడం అధికార డిఎంకే శ్రేణులకు గట్టి ఎదురుదెబ్బగానే విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

ఎన్నికల్లో సీట్ల కేటాయింపు విషయంలో తలెత్తిన జటిలమైన సమస్యలుగా తెలుస్తోంది. విజయ్ కేబినెట్‌లో చేరటంతో గత కొంత కాలంగా జరిగిన ఎన్నికల్లో ముస్లిం లీగ్ ఆశించిన స్థాయిలో ప్రాతినిధ్యం దక్కలేదు. ఐయుఎంఎల్ బలంగా ఉన్న ఉత్తర మరియు దక్షిణాది జిల్లాల్లో డిఎంకే స్థానిక నేతల పెత్తనం పెరగడం ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఆగ్రహాన్ని కలిగించింది.

మరోవైపు, పార్టీ సీనియర్ల అభిప్రాయం ప్రకారం, ఐయుఎంఎల్ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేలా డిఎంకే ప్రవర్తించడం కూడా ఈ నిర్ణయానికి దారితీసింది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లింలీగ్ మూడు స్థానాల్లో పోటీ చేసి రెండు సీట్లు గెలుచుకుంది.

విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతుగా నిలిచిన సమయంలో డిఎంకేతో కొనసాగటం పైన సందేహాలు మొదలయ్యాయి.

ముస్లిం లీగ్ ఎమ్మెల్యే ఏ.ఎం. షాజహాన్ టివికె ప్రభుత్వంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు చేపట్టారు. డిఎంకెతో దశాబ్దాలుగా ఉన్న స్నేహాన్ని వదులుకోవడం కష్టమైనప్పటికీ, రాష్ట్రంలో వచ్చిన రాజకీయ మార్పులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐయుఎంఎల్ జాతీయ అధ్యక్షుడు కె.ఎం. ఖాదర్ మొహిదీన్ స్పష్టం చేశారు.



# దక్షిణ లెబనాన్‌పై ఆగని ఇజ్రాయెల్ దాడులు



## మరో ఐదుగురి మృతి, పలు ఇళ్లు, కార్యాలయాలు ధ్వంసం

**బీరూట్,జూన్ 20:** పశ్చిమాసియాలో యుద్ధాన్ని నివారించి ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి అమెరికా సిద్ధమవుతుంటే ఈ ప్రయత్నాలకు ఇజ్రాయెల్ గండికొడుతోంది. లెబనాన్‌పై వరుసగా దాడులు చేస్తోంది. శనివారం కూడా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసింది. దక్షిణ లెబనాన్‌పై ఈ రోజు ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఐదుగురు మరణించారు. హెజ్బొల్లా, ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని అమెరికా ప్రకటించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఇజ్రాయెల్ దాడికి దిగడం విశేషం. ఈ దాడిపై లెబనాన్ మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం దక్షిణ లెబనాన్‌లోని నబాతే జిల్లాలోని అనేక ప్రదేశాలపై ఇజ్రాయెల్ డ్రోన్ దాడులు చేసింది. ఈ దాడుల్లో అనేక ఇండ్లు, బిల్డింగులు ధ్వంసమయ్యాయి. ఐదుగురు మరణించారు. ఫిరంగి దాడులుకూడా జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. కొద్ది రోజులుగా వరుసగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. అంతకు ముందు శుక్రవారం జరిపిన దాడుల్లో కూడా 16 మంది మరణించారు. అనేకమంది గాయపడగా, పలువురు కూలిన బిల్డింగులు, ఇండ్ల శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇజ్రాయెల్ దాడులపై అమెరికా ఆగ్రహంగా ఉంది.

ఒకపక్క ఇరాన్‌తో అమెరికా శాంతి ఒప్పందం కుదుర్చుకుని, యుద్ధాన్ని ముగించాలని భావిస్తుంటే.. ఇజ్రాయెల్‌మాత్రం ఇరాన్ మిత్రదేశమైన లెబనాన్‌పై దాడులు చేస్తోంది. అక్కడ ఇరాన్ మద్దతుతో నడుస్తున్న హెజ్బొల్లా ఉగ్రవాద శిబిరాల్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడి చేస్తోంది. ఈ దాడుల్ని ఇరాన్ ఖండిస్తోంది. ఇజ్రాయెల్ వైఖరి కారణంగా, స్విట్జర్లాండ్‌లో ఇరాన్, అమెరికా మధ్య జరగాల్సిన తుదిదశ చర్చలు కూడా వాయిదాపడ్డాయి. దీంతో ఇజ్రాయెల్ వైఖరిపై అమెరికా ఆగ్రహంగా ఉంది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహుతో ట్రంప్ మాట్లాడారు. శాంతి ఒప్పందం సమయంలో కాస్తబాధ్యతతో వ్యవహరించాలని నెతన్యాహుకు ట్రంప్ సూచించారు. దాడుల్ని వెంటనే ఆపాలనికోరారు. ట్రంప్ మాటల్ని లెక్కచేయకుండా ఇజ్రాయెల్ మాత్రం దాడులు చేస్తూనే ఉంది.

# నీట్ విద్యార్థి ఆత్మహత్య



**ఘజియాబాద్,జూన్ 20:** ఉత్తర ప్రదేశ్‌లోని ఘజియాబాద్ విజయ్‌నగర్ పరిధిలో గుండెల్ని పిండేసే మరో విషాదకర ఘటన వెలుగు చూసింది. నీట్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న జతిన్ కుమార్ అనే 22 ఏళ్ల విద్యార్థి మానసిక ఒత్తిడి తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. జతిన్ తన తల్లిదండ్రులకు ఉన్న ఒకే ఒక్క కుమారుడు. కాగా, అతని తండ్రి రాజేష్ కుమార్ సహరన్‌పూర్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెడికల్ సీటు సాధించడమే లక్ష్యంగా శ్రమిస్తున్న జతిన్‌కు 2026 మే నెలలో జరిగిన నీట్ పరీక్ష ఐదో ప్రయత్నం. ఆ పరీక్ష ముగిసినప్పటికీ, మళ్లీ జరగబోయే నీట్ పరీక్ష కోసం అతను విజయ్‌నగర్ సెక్టార్9లోని తన గదిలో ఉంటూ తిరిగి ప్రిపరేషన్ సాగిస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయం వరకు తన గదిలో చదువుకుంటూనే ఉన్నాడు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు అతడిని నిద్ర లేపడానికి గదిలోకి వెళ్లేసరికి జతిన్ నిర్జీవంగా ఫ్లోర్‌పై పడి ఉండటం చూసి తల్లడిల్లిపోయారు. ఉరివేసుకున్న సమయంలో ఫ్యాన్‌కుకట్టిన తాడు తెగిపోవడంతో మృతదేహం కింద పడినట్లు గుర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న సిటీ కొత్వాలీ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఉపాసన పాండే, విజయ్‌నగర్ పోలీసులు, ఫోరెన్సిక్ బృందంతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# ఆలయంపైకప్పు కూలి ఆరుగురు మృతి



## శిథిలాలకింద 20 మంది భక్తులు

**పర్బని, జూన్ 20:** మహారాష్ట్రలోని పర్భనీ జిల్లాలో ఉన్న యశ్వాడి ఆలయంలో ఇవాళ ఓ అపశృతి చోటు చేసుకుంది. ఆలయ నిర్మాణ పనులు జరుగుతుండగా గర్భాలయం ముందున్న పైకప్పు ఉన్నట్లుండి ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న భక్తులపై ఈ కప్పు శిథిలాలు పడిపోయాయి. దీంతో సుమారు 40 మంది భక్తులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. వెంటనే అధికారులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆలయం పైకప్పు కూలిన ఘటనలో భారీగా భక్తులు చిక్కుకుపోయినట్లు తెలియడంతో హుటాహుటిన అధికారులు అక్కడికి చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పర్భనీ జిల్లా సివిల్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఆలయం ఛత్రపతి శంభాజీనగర్ నుండి సుమారు 190 కిలోమీటర్ల దూరంలో ఉన్న యశ్వాడి గ్రామంలో ఉంది. శనివారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ఆలయ సభా మండపం (బయటి హాలు) పైకప్పు కూలిపోయిందని పోలీసులు తెలిపారు. పోలీసులతో పాటు జిల్లా యంత్రాంగం తమ బృందాలను ఘటనా స్థలానికి పంపాయయన్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అయితే ఈ ఘటనలో ఇప్పటివరకూ ఆరుగురు చనిపోయినట్లు తెలుస్తోంది. మిగతా వారిని రక్షించేందుకు సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి.

అయితే, ఘటనా స్థలం నుంచి వెలువడిన ఫోటోలు, వీడియోల ఆధారంగా మండపం నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై అధికారులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని జిల్లా అధికారులు తెలిపారు. ఘటనా స్థలాన్ని బ్లాక్ చేసి సహాయక చర్యలను ముమ్మరం చేశారు.. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. హనుమాన్ ఆలయం ఉండటం, శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు కార్యక్రమం జరుగుతుండగా, మండపం పైకప్పు అకస్మాత్తుగా కూలిపోయింది. ఘటనా స్థలంలో పెద్ద సంఖ్యలో భక్తులు ఉండడంతో ఆరుగురు మృతిచెందారు మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందనిఅధికారులు చెబుతున్నారు.

# పాక్‌లో మీడియాకు స్వేచ్ఛ లేదు

## యుఎస్ ఉపాధ్యక్షుడు వాన్స్

**వాషింగ్టన్, జూన్ 20:** పాకిస్థాన్‌లో మీడియాకు స్వేచ్ఛ లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ అన్నారు. అందువల్లే ఇరాన్‌తోకుదుర్చుకున్న ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను విడుదల చేయడంలో జాప్యం జరిగిందని తెలిపారు. అమెరికా-ఇరాన్ డీల్‌కు ఖతార్‌తో కలిసి పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. జూన్ 15న మధ్యంతర శాంతి ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించగా. రెండు రోజుల తర్వాత ఈ ఒప్పందం అధికారిక పత్రం విడుదలైంది. పాకిస్థాన్, ఖతార్‌లో పత్రికా స్వేచ్ఛ సరిగ్గా లేకపోవడం, పారదర్శకతపై ఉన్న ఆందోళనల కారణంగానే వివరాలను విడుదల చేయడానికి వాషింగ్టన్ సమయం తీసుకుందని వాన్స్ పేర్కొన్నారు. దేశంలో భావప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, మత స్వేచ్ఛకు భంగం కలిగించే చట్టాలను ప్రభుత్వం అమలు చేయడాన్ని అమెరికా



రాజ్యాంగం నిషేధిస్తుందని జెడి వాన్స్ పేర్కొన్నారు. పాక్‌లో అటువంటి రాజ్యాంగపరమైన రక్షణలు లేకపోవడంతోనే ఈ ఆలస్యం జరిగిందన్నారు. ఇరాన్‌తో చేసుకున్న ఒప్పందంలో ఆ దేశానికి గణనీయమైన రాయితీలు ఇచ్చే అవకాశం ఉన్నందున.. అమెరికా అవగాహన ఒప్పందం వివరాలను గోప్యంగా ఉంచుతోందని వస్తున్న విమర్శలను ఆయన ఖండించారు.

# శ్రీరాముని విగ్రహం నిలిపివేతపై వెల్లువెత్తిన నిరసన

**ఢాకా,జూన్ 20:** ఒక ఫొటో చుట్టూ మొదలైన వివాదం ఇప్పుడు దేశవ్యాప్త ఉద్యమంగా మారుతోంది. బంగ్లాదేశ్‌లో రాముడి విగ్రహ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఇస్లామిక్ వర్గాలు చేసిన చర్యలు హిందూ సమాజంలో తీవ్ర ఆగ్రహం రేపాయి. రాముడి చిత్రాన్ని అవమానించారనే ఆరోపణలతో వేలాది మంది హిందువులు శుక్రవారం ఢాకావీధుల్లోకి వచ్చారు. జై శ్రీరామ్ నినాదాలతో భారీ ర్యాలీలునిర్వహించారు. ఢాకాలోని షాబాగ్ ప్రాంతం నిరసనకారులతో కిక్కిరిసిపోయింది. రాముడి చిత్రాన్ని అవమానించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల ప్రారంభంలో గైబంధా జిల్లాలో జరిగిన ఓ నిరసన కార్యక్రమంలో కొందరు మత ఛాందసవాదులు రాముడి చిత్రంపై చెప్పు ఉంచారని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదైనా ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని అంటున్నాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 72 గంటలగడువు విధించాయి. అప్పటిలోగా చర్యలు తీసుకోకపోతే మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించాయి. ఉత్తర బంగ్లాదేశ్‌లోని పలాష్‌బారిలో 81 అడుగుల ఎత్తుతో రాముడి విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. ఇది పూర్తైతే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రాముడి విగ్రహంగా నిలిచేది. దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. ఆలయ సముదాయంలో 50 అడుగుల కృష్ణుడి విగ్రహం, 30 అడుగుల శివుడి విగ్రహం కూడా నిర్మించాలనే ప్రణాళిక ఉంది. విగ్రహ నిర్మాణానికి వ్యతిరేకంగా కొన్ని ఇస్లామిక్ సంస్థలు బెదిరింపులకు దిగినట్లు ఆలయ కమిటీ చెబుతోంది. ఓ మత బోధకుడు బుల్డోజర్‌తో విగ్రహాన్ని కూల్చేస్తానని హెచ్చరించాడని ఆరోపించింది. దీంతో శాంతి భద్రతల దృష్ట్యా పనులు తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఆలయ నిర్వాహకులు ప్రకటించారు. వివాదాలు వద్దనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

విగ్రహ నిర్మాణానికి అడ్డంకులు తొలగించకపోతే, బంగ్లాదేశ్‌లోని 64 జిల్లాల్లో ఒక్కో రామాలయం నిర్మిస్తామని హిందూ మహాజోట్ ప్రకటించింది. శనివారం దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు పూజా ఉత్సవాల జాతీయ కమిటీ తెలిపింది. దీంతో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. బంగ్లాదేశ్ జనాభాలో హిందువులు సుమారు 8 శాతం మంది ఉన్నారు. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 133 సామాజిక, మత ఘర్షణల ఘటనలు నమోదైనట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి.

# ఐఇడి బాంబులు పేలి ఏడుగురు మృతి

## ముగ్గురికి గాయాలు

**పెషావర్, జూన్ 17:** పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫుక్తున్వా ప్రావిన్సులో పేలుళ్ల ఘటన జరిగింది. బన్నూ జిల్లాలోని మర్వా బేరే ఏరియాలో రోడ్డుపై నాటిన ఐఇడి బాంబులు పేలాయి. ఈ ఘటనలో ఏడు మంది మృతిచెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. అయితే ఇప్పటి వరకు ఏ గ్రూపు కూడా పేలుళ్లకు బాధ్యత ప్రకటించలేదు. బన్నూ జిల్లా పోలీసు అధికారి మాట్లాడుతూ.. రోడ్డుపై నాటిన ఐఇడి పేలడం వల్ల ఓవ్యాన్‌లో వెళ్తున్న వారిలో అయిదుమంది మృతిచెందారు. రెస్క్యూ మిషన్‌లో భాగమైన మరో వాహనం కూడా ఐఇడి పేలుడుకు లోనైట్లు పోలీసు అధికారి చెప్పారు. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. మృతుల దేహాలను, గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. హాథీ కేల్ గ్రామం నుంచి బన్నూ సిటీకి వెళ్తున్న ప్రయాణికుల వ్యాన్‌ను టార్గెట్ చేస్తూ ఐఇడి పేలుడు జరిగింది. ఆ ప్రాంతాన్ని సెక్యూర్టీ దళాలు, పోలీసులు చుట్టుముట్టారు. బ్లాస్ట్ సైట్ నుంచి ఆధారాలను సేకరించారు. సిఎం సోహేల్ అఫ్రిదీ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.

# ఫిక్స్‌డ్‌డోస్ కాంబినేషన్ మందులపై నిషేధం



**న్యూఢిల్లీ,జూన్ 20:** దేశంలో రోగుల భద్రతను బలోపేతం చేయడం, ఔషధాల హేతుబద్ధ వినియోగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ మందుల తయారీ, అమ్మకం, పంపిణీపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ వెల్లడించింది. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940లోని సెక్షన్ 26ఏ కింద ఈ నిషేధాన్ని విధించారు. భారత మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ మందులపై సమగ్ర సమీక్ష జరపాలని సుప్రీంకోర్టు గతంలో జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. రెండు లేదా అంతకంటే ఎక్కువ మందులను కలిపి ఒకే ఔషధంగా తయారు చేయడాన్ని ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ అంటారు. సుప్రీంకోర్టు సూచనల నేపథ్యంలో డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (టిడిఎబి) ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. దేశంలోని వివిధ ఎఫ్‌డిసి మందులపై ఈ కమిటీ లోతైన శాస్త్రీయ విశ్లేషణ జరిపింది. వాటి భద్రత, సమర్థత, చికిత్సా విలువలను అంచనా వేసింది. ఈ సమీక్షలో 16 రకాల ఎఫ్‌డిసి మందులకు సరైన చికిత్సాపరమైన హేతుబద్ధత లేదని, వాటిని వాడటం వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే ప్రమాదం ఉందని కమిటీ తేల్చింది. ఈ మందుల వల్ల కలిగే ప్రయోజనాల కంటే వాటితో ముడిపడి ఉన్న నష్టాలే ఎక్కువగా ఉన్నాయని తన నివేదికలో పేర్కొంది. నిపుణుల కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఈ 16 మందులను నిషేధించాలని నిర్ణయించింది. నిషేధిత మందుల జాబితాలో కొన్ని చర్మ సంబంధిత (డెర్మటలాజికల్) ఉత్పత్తులు, నొప్పి నివారణ మందులు, కడుపునొప్పిని తగ్గించే యాంటిస్పాస్మోడిక్ డ్రగ్స్‌తో పాటు కొన్ని యాంటీబయాటిక్ ఆధారిత ఫార్ములేషన్లు కూడా ఉన్నాయి.

# జనరల్‌బోగీలో ప్రయాణీకుడిని చితకబాదిన తోటిప్రయాణీకులు

**న్యూఢిల్లీ,జూన్ 20:** రాజధానిలోని షాదరా రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కే క్రమంలో జరిగిన ఘర్షణ ఒక ప్రయాణికుడి ప్రాణాలను బలితీసుకుంది. ప్లాట్‌ఫారమ్ నంబర్3పై యోగా ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలోకి ఎక్కేందుకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని కొందరు తోటి ప్రయాణికులు అత్యంత దారుణంగా కొట్టి చంపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్‌కు చెందిన పంకజ్ ధామా అనే వ్యక్తి హరిద్వార్ వెళ్లేందుకు ఉదయం 6గంటల ప్రాంతంలో షాదరా స్టేషన్‌కు చేరుకున్నాడు. యోగా ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫారమ్ పైకి రాగానే జనరల్ బోగీలోకి ఎక్కేందుకు ప్రయాణికుల మధ్య ఒక్కసారిగా తోపులాట మొదలైంది. ఈ క్రమంలో పంకజ్‌కు కొందరు ప్రయాణికులతో స్వల్ప వివాదంతలెత్తింది. ఆగ్రహంతో ఊగిపోయిన తోటి ప్రయాణికులు పంకజ్‌పై దాడి చేసి, కిందపడేసి కాళ్లతో, చేతులతో విచక్షణారహితంగా బాదారు. ఘటనా స్థలంలో ఉన్న ఒక ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ జోక్యం చేసుకుని పంకజ్‌ను గుంపు నుంచి విడిపించారు. ఆ తర్వాత అతడిని ప్లాట్‌ఫారమ్ ఫ్లోర్‌పై లాగి అలాగే వదిలేశారు. సకాలంలో వైద్యం అందక పంకజ్ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.

# 'కాస్త నోరు మూసుకుంటారా?'

## ఇజ్రాయెల్ రాయబారి, ఐరాస ప్రతినిధి మధ్య వాగ్వాదం



**న్యూయార్క్, జూన్ 20:** ఐక్యరాజ్యసమితిలో రసాభాస చోటుచేసుకుంది. ఇజ్రాయెల్ రాయబారి, ఐరాస సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి మధ్య వాగ్వాదం నడిచింది. ఘర్షణల సమయంలో లైంగిక హింస నిర్మూలన అంశంపై న్యూయార్క్‌లో జరిగిన సమావేశంలో మాటల యుద్ధం చోటుచేసుకోవడంతో ఇతర సభ్యులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది.

**ఇంతకీ ఏం జరిగిందంటే..?**

సంక్షోభ ప్రదేశాల్లో లైంగిక హింసపై ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన వార్షిక నివేదిక వివాదాస్పదంగా మారింది. దీనిలో రష్యా, ఇజ్రాయెల్ దళాల పేర్లను కూడా చేర్చడంతో ఆ దేశాలు మండిపడ్డాయి. దాదాపు 15 యేళ్ల క్రితం మొదలైన ఈ నివేదికలో తొలిసారి ఇజ్రాయెల్ పేరును చేర్చారు. పాలస్తీనాలో ఆ దేశ దళాలు చేస్తున్న హింసకు ఫలితంగానే ఐరాస ప్రతినిధి ప్రమీలా పాటెన్ దీనిని ప్రవేశపెట్టారు. అయితే పాటెన్ పక్షపాతంతో వ్యవహరించారని, ఆమె రాజీనామా చేయాలని ఈ సమావేశంలో ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ డిమాండ్ చేశారు. అలాగే ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ పైనా విమర్శలు గుప్పించారు. దీంతో మరో యుఎన్ ప్రతినిధి వానెస్సా ఫ్రేజియర్ స్పందించారు. సభా మర్యాద కాపాడాలని, వ్యక్తిగత దాడులకు దూరంగా ఉండాలంటూ ఆమె కాస్త అరిచి చెప్పారు. అలాగే తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్ ఐరాసలో సభ్య దేశం. మీరు యుఎన్‌లో పని చేస్తున్నారు. కాస్త నోరు మూసుకోండి. ఆ రిపోర్టు సిగ్గుచేటు. మీరు ఈ పదవిని ఎందుకు తీసుకున్నారో నాకు తెలుసు. మాకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారంలో మిమ్మల్ని భాగం కానివ్వబోం' అంటూ ఫ్రేజియర్‌ను ఉద్దేశించి ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. కాగా.. పాలస్తీనాలో చిన్నారుల హక్కుల ఉల్లంఘనల ఘటనలు పెరగడంపై గుటెరస్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చేటుచేసుకుంది.

# సంక్షిప్త వార్తలు

## లింకన్‌మెమోరియల్‌వద్ద అంతర్జాతీయ యోగా డే



**వాషింగ్టన్,జూన్ 20:** అమెరికా రాజధాని వాషింగ్టన్‌లోని చారిత్రక లింకన్ మెమోరియల్ వద్ద 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. భారత రాయబార కార్యాలయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది యోగాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో నేషనల్ మాల్ ప్రాంతం బహిరంగ యోగా శిబిరంతో కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో భారత సంతతి ప్రజలతో పాటు స్థానికులు, యోగా శిక్షకులు, యోగా పట్ల ఆసక్తి గల ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాషింగ్టన్ మాన్యుమెంట్, రిఫ్లెక్టింగ్ పూల్ నేపథ్యంగా యోగామ్యాట్‌లు పరుచుకుని శ్వాసవ్యాయామాలు, ఆసనాలు, ధ్యానం నిర్వహించారు.

## పార్టీ వీడిన నేతలపై రౌత్ ఆగ్రహం



**ముంబయి,జూన్ 20:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం చెలరేగింది. శివసేన (యుబిటి) ఎంపీ సంజయ్ రౌత్ పార్టీని వీడిన నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ధారాశివ్ ఎంపీ ఓంరాజే నింబాల్కర్, హింగోలి ఎంపీ నగేశ్ పాటిల్ అస్టికర్‌లను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. పార్టీ ఇచ్చిన అవకాశాలతోనే రాజకీయంగా ఎదిగిన నేతలు ఇప్పుడు పార్టీని వీడడం ద్రోహమని రౌత్ అన్నారు. ఒకప్పుడు ఉద్ధవ్ ఠాక్రేను ఎప్పటికీ వదిలిపెట్టనని చెప్పిన నేతలే ఇప్పుడు మారిపోయారని ఎద్దేవా చేశారు. పేడలో పుట్టిన పురుగులు మళ్లీ పేడలోకే వెళ్లాయి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కూడా రౌత్ విమర్శలు సంధించారు.

## ఉద్రిక్తతలమధ్య శివసేన 60వ వ్యవస్థాపక వేడుకలు

**ముంబయి, జూన్ 20:** శివసేన పార్టీ 60వ వ్యవస్థాపక వేడుకలు ముంబైలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతల నడుమ జరిగాయి. పార్టీ వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ థాకరే ఆశయాలకు తామే అసలైన వారసులమంటూ ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గం, మాజీ సిఎం ఉద్ధవ్ థాకరే (యుబిటి) వర్గం విడివిడిగా భారీ బహిరంగసభలను నిర్వహించాయి. గోరెగావ్‌లో జరిగినసభలో ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కొన్నిరోజులుగా కొందరునేతలు తమపై గుంపులుగా మొరుగుతున్నారని, అయితే పులిఎప్పుడూ ఒంటరిగానేనడుస్తుందని, అదే అసలైన శివసేన అని వ్యాఖ్యానించారు.

## హిజాబ్ ధరించలేదని గాయనికి 74 కొరడా దెబ్బలు



**టెహ్రాన్, జూన్20:** ఇరాన్‌కు చెందిన గాయని పరాస్తూ అహ్మదీ చేసిన ఒక యూట్యూబ్ వీడియో ఫలితం 74 కొరడా దెబ్బల శిక్ష అంటూ వచ్చిన తాజా తీర్పు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసింది. హిజాబ్ ధరించకుండా ఆన్‌లైన్ సంగీత కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆమెతో పాటు ప్రొడక్షన్ బృందంలోని సభ్యులకు కఠిన శిక్షలు విధించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 2024లో అహ్మదీ తన యూట్యూబ్ ఛానల్‌లో ఓ సంగీత కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ కార్యక్రమంలో ఆమె హిజాబ్ లేకుండా, చేతులు పూర్తిగా కనిపించే నల్లటి దుస్తుల్లో పాటలు పాడింది. పురుష సంగీతకారులతో కలిసి చేసిన ఈ ప్రదర్శన సోషల్ మీడియాలో వైరల్ అయింది.

## కోల్‌కతా ఎయిర్‌పోర్టులో గన్‌తో వ్యక్తి హల్‌చల్

**కోల్‌కతా,జూన్ 20:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో ఒక వ్యక్తి గన్‌తో హల్‌చేశాడు. అక్కడి సెక్యూరిటీ సిబ్బంది అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఆ ఎయిర్‌పోర్ట్‌లో విమానం దిగినప్పుడు ఈ సంఘటన జరిగింది. ఈ నేపథ్యంలో తన భద్రతపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చేతిలో పిస్టల్ ఉన్న అతడు బిజెపి వ్యక్తి అని, ఎంతకైనా తెగించడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. అభిషేక్ బెనర్జీ శనివారం దీని గురించి ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించరాదు

## పోలీసు అధికారులకు డిసిఎం పవన్ కళ్యాణ్ ఆదేశం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్20,ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షి ం చరాదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. కాకినాడ జిల్లా అధికారాయంత్రంగం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక రాజా ట్యాంకు దగ్గరలో ఉన్న గోదావరి కళాక్షేత్రంలో నిర్వహి స్తున్న మన ఊరు మంతి కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన ఊరు మాట మంత్రి కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కబ్జా ఆక్రమణకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు.అలాగే పోలీసు కేసులు విషయంలో బాధితులకు సత్వర న్యాయం చేసి దోషులను కఠినంగా శిక్షి ంచాలని పోలీసు శాఖను ఆదేశించారు. దురదృష్టవశాత్తు లా అండ్ ఆర్డర్ నా చేతిలో లేదని అయినా రౌడీయిజం గూం డాయిజం చేసే వారిని ఇకపై ఎవరూ కాపాడలేరని హెచ్చరించారు. కొందరు కొన్ని విషయాలపైనే మాట్లాడతారు. కానీ.. నేను అన్ని విషయాలు మాట్లాడతానన్నారు. అదేవిధంగా నేను మరలా గెలుస్తానో లేదో తెలియదు. కానీ మీకోసం పోరాడుతా డిప్యూటీ సీఎం పవన్.ప్రజలకు భరోసా ఇచ్చారు.పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం కింద కాకినాడ జిల్లాలో అర్హులైన 1,50,475 మంది రైతులకు రూ.99, 58,000 కోట్ల రూపాయల విలువైన చెక్కును అందజేసారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్,రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, మచిలిపట్నం ఎంపీ బాలశౌరి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్,ఎంఎల్సీ లు కొణిదెల నాగబాబు, కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, పిడుగు హరి ప్రసాద్; ఎంఎల్ఏలు పంతం నానాజీ,వనమాడి కొండబాబు, కొణతల రామకృష్ణ, బత్తుల బలరామ కృష్ణ, వరుపుల సత్యప్రభ,రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, కౌడా చైర్మన్ తలాటం నాగ వెంకట సత్య తదితరులు

# భారత్ రైజింగ్ ఇన్ ది మోడీ ఎరా పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక, అంత్యోదయ విధానంతో ముందుకెళ్తున్నామని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. పేదరికాన్ని నిర్మూలించడానికి మోదీ సర్కార్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విజయవాడలో ఈరోజు(శనివారం) డాక్టర్ దిలీప్ కిలారు రాసిన భారత్ రైజింగ్ ఇన్ ది మోదీ ఎరా పుస్తకాన్ని మంత్రి సత్యకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 110 కేంద్ర పథకాలతో ఉండే ఒక మంచి బుక్‌ని దిలీప్ రచించారని ప్రశంసించారు. జీవన ప్రమాణాలు పెంపొందించాలని, కేంద్ర పథకాలపై పేదలకు అవగాహన కలిపించాలనే మంచి ఉద్దేశంతో దిలీప్ ఈ పుస్తకాన్ని రచించారని కొనియాడారు. గత 12సంవత్సరాల్లో వచ్చిన క్వాలిటీ, క్వాంటిటేటివ్ అంశాలను ప్రస్తావిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లేలా మంచి ప్రయత్నం చేశారని వ్యాఖ్యానించారు. 'భారత్ రైజింగ్ ఇన్ ది మోదీ ఎర్రా అనే మంచి పుస్తకాన్ని రచించటం గొప్ప దృఢ సంకల్పమని ఉద్ఘాటించారు.

కిలారు దిలీప్ చాలా సమర్థ మంతంగా ఈ బుక్‌ని ఆవిష్కరించారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. మోదీ సవాళ్లని అవకాశాలుగా ఏవిధంగా మలుచుకున్నానే అంశాలను ఈ పుస్తకంలో వివరించారని తెలిపారు.

# మంత్రి సవిత ఆధ్వర్యంలో భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**విజయవాడ. జూన్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా నేతన్నలు హస్త కళాకారులు గౌరవప్రదమైన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని త్వరలో నేతన్న భరోసా జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. విదేశాల్లో కూడా లేపాక్షి షోరూమ్‌లు ఏర్పాటు చేయనున్నామన్నారు. అమరావతిలోని శాఖమూరులో పది ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాయలంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల ప్రగతిపై శనివారంనిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబుకు నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నారు. చేనేత రంగానికి పూర్వవైభం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టెక్స్‌టైల్స్ అప్పారెల్, గార్మెంట్స్ పాలసీ 2024-29 పాలసీ తీసుకొచ్చామన్నారు. ఈ పాలసీలో భాగంగా రాష్ట్రంలో టెక్స్ రంగలో రూ. 10వేల కోట్లు పెట్టుబడులు ఆకర్షణతో పాటు 2 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని. గతేడాది విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ టెక్స్ టైల్స్ రంగంలో అయితు ఒప్పందాలు జరిగాయి. రూ.4700 కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. వాటిలో కొన్ని పరిశ్రమలకు భూములు, ఇతర మౌలిక సదుపాయాలును కేటాయించామన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు పెన్షన్లు అందజేస్తున్నామని, బడ్జెట్‌లో త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయించామని తెలిపారు. 2024-25 లో 90 సంఖాలకు రూ.71.21 కోట్ల విలువైన నూలు సరఫరా చేశామన్నారు. 2025-26లో 109 సంఘాలకు రూ.175.20 కోట్లు విలువైన నూలు సరఫరా చేశామన్నారు. రెండేళ్లలో కలిపి రూ.246.41 కోట్ల విలువైన నూలు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించామన్నారు. గత సంవత్సరం వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రొడెక్ట్ కింద ఏపీకి 10 అవార్డులు వస్తే వాటిలో నాలుగు చేనేత రంగానికే వచ్చాయన్నారు.



# అన్నదాతలతో మంత్రి ఆనం ముఖాముఖి

## పండుగ వాతావరణంలో మొదటివిడత అన్నదాత సుఖీభవ

**సంగం,ఆత్మకూరు (నెల్లూరు),జూన్20,ప్రభాతవార్త:** సంగంమండలం కోలగట్ల ఆత్మకూరు మండలం వాసిలి సమీప రహదారిలో అన్నదాతలతో ఆరుబయట వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖాముఖిగా వారితో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.వాసిలి గ్రామంలో రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో 2026-27 మొదటి విడత అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ నిధులు పంపిణీ చేశారు. పల్నాడు జిల్లా నుంచి లింగంగుంట్ల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 45,85,838మంది రైతులకు 3,125కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమచేశారు. నెల్లూరుజిల్లాలో 1,77,54 మంది రైతులకు 117.16కోట్లు, ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో 34,223మంది రైతులకు 22.84 కోట్లు అందజేశారు.పశ్చిమబెంగాల్ నుంచి ప్రధాని నరేంద్రమోడి, పల్నాడు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాలను నెల్లూరు జిల్లా వాసిలిలో స్థానిక రైతులతో కలిసి ఎల్ఇడి స్క్రీన్‌ల ద్వారా వర్చువల్‌గా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వీక్షించారు. ఒక్కొక్క రైతుకు అన్నదాత సుఖీభవ కింద 5వేలు, పిఎంకిసాన్ కింద 2వేలు మొత్తం 7వేల రూపాయలను జమ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఇగ్నైట్‌సెల్‌కు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త :** వివిధ ప్రభుత్వశాఖల ద్వారా అమలు అవుతున్న సంక్షేమపథకాలను వివరిస్తూ ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా ఏర్పాటు చేసిన ఇగ్నైట్‌సెల్ ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు ఎంపికయ్యింది. ఈమేరకు శనివారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ తరుపున జిల్లా పరిశ్రమల అధికారి యం.మధు అవార్డును అందుకున్నారు. ఆకాంక్షితబ్లాకులుగా ఎంపికయిన పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నంలం మండల యంపిడిఓ కార్యాలయాల్లో రోజుకో డిపార్ట్‌మెంట్ ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేసి ఆయా శాఖల పరిధిలో అమలు అవుతున్న సంక్షేమపథకాలు, కార్యక్రమాలను సందర్శకులు, ప్రజలకు వివరించి సంక్షేమపథకాల అమలుపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రజల సందేహాలను నివృత్తి చేయటంతోపాటు, ఆర్థికంగా, సాంకేతికంగా, మార్కెటింగ్




పరంగానూ, అవసరమైన సహాయసహకారాలు అందిస్తున్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని చివరి మైలు వరకు చేర్చేందుకు, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఇగ్నైట్‌సెల్ ఉపయోగపడుతుందని ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. అధికారుల సమిష్టి కృషివల్లే ఈఅవార్డు వచ్చిందన్న అయాన అవార్డు రావటం పట్ల సంతోషం వ్యక్తం చేసారు.



# ఎసిబి వలలో ఏఎస్‌పేట తహసిల్దార్ శాంతిస్వరూప్

## 20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన తహసిల్దార్

**అనుమసముద్రంపేట (నెల్లూరు), జూన్20,ప్రభాత వార్త:** అనుమసముద్రంపేట మండల తహసిల్దార్ డి.శాంతిస్వరూప్ లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడిన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పందిపాడు గ్రామానికి చెందిన రైతులు వెంకటకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి గత నెల 17వ తేదీన ల్యాండ్ మ్యూటేషన్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు ఫీల్డ్ పరిశీలన పూర్తిచేసి నివేదికలను తహసిల్దార్‌కు సమర్పించారు. అయితే మ్యూటేషన్ ఫైల్‌కు ఆమోదం తెలిపేందుకు తహసిల్దార్ డి.శాంతిస్వరూప్ రైతుల నుంచి 40వేల రూపాయలు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో రైతులు ఎసిబి అధికారులను ఆశ్రయించారు వారి సూచనల మేరకు శనివారం 20వేల రూపాయలు లంచం ఇస్తుండగా ఎసిబి అధికారులు దాడి నిర్వహించి తహసిల్దార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈసందర్భంగా ఎసిబి డియస్పీ పి.రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఫిర్యాదు వివరాలను గోప్యంగా ఉంచి అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తహసిల్దార్ డి.శాంతిస్వరూప్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎసిబి అధికారులు తెలిపారు. కాగా డి.శాంతిస్వరూప్ ఇటీవలే ఆత్మకూరు డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తూ పదోన్నతిపై బదిలీ అయి సుమారు పదిరోజుల క్రితం ఏఎస్‌పేట తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హమన్నారు. బాధ్యతలు చేపట్టిన కొద్దిరోజులకే ఎసిబి వలలో చిక్కుకోవడం రెవెన్యూ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ దాడిలో నెల్లూరు ఎసిబి సిఐ విజయ్‌కుమార్, 8మంది సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాదినోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు : మంత్రి సత్యకుమార్

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త :** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు



రాష్ట్రవైద్యఆరోగ్యశాఖామంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శనివారం ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ లక్ష్మీశాతో కలిసి యోగాదినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి వేడుకల ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన వేదిక, పాల్గొనేవారికి కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్, తాగునీటి సదుపాయం, వైద్యశిబిరాలు, విద్యుత్ బ్యాక్అప్, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్యచర్యలు, తదితర అంశాలను పరిశీలించారు. 24బ్లాకుల తోపాటు 7గ్యాలరీల వారీగా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. ఒక్కోబ్లాక్ సామర్థ్యం 250కాగా, గ్యాలరీ సామర్థ్యం 150గా అధికారులు వివరించారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు బ్లాక్‌టీమ్‌లను ఏర్పాటు చేసామని, ఒక్కో టీమ్‌లో జిల్లాఅధికారి, యోగాట్రైనర్, మెడికల్ సిబ్బంది, మఫ్టీపోలీస్ సిబ్బంది, శానిటేషన్ సూపర్‌వైజర్, ఉంటారని వివరించారు. కార్యక్ర మంలో పాల్గొనేవారికి ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం

# విధ్వంసం నుంచి ప్రగతి పథంలోకి..

## నెల్లూరులో కూటమి విజయోత్సవ సమరభేరి

### అభివృద్ధి, సంక్షేమ ప్రగతిని వివరించిన మంత్రి నారాయణ



నెల్లూరు జరిగిన విజయోత్సవ సభలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త - వైద్యం:** పదవి ముఖ్యం కాదు.. ప్రజాసేవే ముఖ్యం..కోట్లాది రూపాయల సొంత నిధులతో నెల్లూరును నంబర్ 1 నారాయణ చేస్తున్నారు. మైపాడు గేట్ సెంటర్‌లోని కేపీఆర్ మండపం వేదికగా శనివారం జరిగిన కూటమి రెండేళ్ళ నమ్మకంఅభివృద్ధి సంక్షేమ విజయోత్సవ సభ భారీ జనసందోహంతో ప్రజా జాతరను తలపించింది. వైఎస్ ఆర్సీపీ ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై, పారిశ్రామికవేత్తలు భయపడి పారిపోతే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవం, ఐటీ మంత్రి లోకేష్ అద్భుత విజన్‌తో దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో ఏకంగా 25 శాతాన్ని ఏపీకి రాబట్టి సుపరిపాలన అందిస్తున్నారని కూటమి నేతలు చాటిచెప్పారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై నాడు జగన్ ప్రభుత్వం విషం చిమ్మిందని విమర్శించారు.దేశంలో ఎక్కడా వాడని అత్యాధునిక టెక్నాలజీతో 60,000 కోట్లతో రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.2028 ఆగస్టు నాటికి అమరావతిని పూర్తి చేసి తీరుతామని, అలాగే రాబోయే పుష్కరాల లోపు పోలవరాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. పార్లమెంట్‌లో అన్ని పార్టీలు అమరావతి బిల్లుకు మద్దతిస్తే, సైకో నాయకత్వంలోని గొడ్డలి పార్టీ మాత్రమే వ్యతిరేకించిందని దుయ్యబట్టారు. నెల్లూరు సిటీ పరిధిలో భగత్ సింగ్ కాలనీలోని 20 ఏళ్ల నాటి దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించి 1400 కుటుంబాలకు శాశ్వత ఇంటిపట్టాలు ఇప్పించామని, సింహపురిని రాష్ట్రంలోనే నంబర్ వన్ మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పేద విద్యార్థుల కోసం సొంతంగా 8,000 సైకిళ్లను సిద్ధం చేసి యువనేత లోకేష్ చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే 800 కోట్లతో అమృత్ 2.0 పనులు, 550 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు, స్మార్ట్ స్ట్రీట్ వ్యాపారులకు ఒక్కొక్కరికి 1 లక్ష చొప్పున చేసిన ఆర్థిక సాయాన్ని గుర్తు చేస్తూ వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు.తనకు 72,400 ఓట్ల భారీ మెజారిటీ ఇచ్చిన సిటీ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.అభివృద్ధి అంటే నారాయణ నారాయణ అంటే అభివృద్ధి అంటూ కూటమి నేతలు,నగర మేయర్ సుజాతా అశోక్,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మంత్రి నారాయణపై ప్రశంసల వర్షం కురిపించారు. అధికార పదవులతో సంబంధం లేకుండా మంత్రి నారాయణ కోట్లాది రూపాయల సొంత నిధులను సిటీలోని పేదలు, కార్యకర్తల కోసం ఖర్చు చేస్తున్నారని కొనియాడారు. 200 కోట్లతో దాతల సహకారంతో 15 ప్రభుత్వ హైస్కూళ్ల ఆధునికీకరణతో పాటు , విఆర్సీ బస్సుల మెయింటెనెన్స్ కోసం నారాయణ గ్రూప్ నుంచి నెలకు 6.80 లక్షల కేటాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, జనసేన నేత చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి,సుజయ్ బాబు,నూనె మల్లికార్జున యాదవ్, గుణుకుల కిషోర్, బీజేపీ నేతలు వంశీ, రాజేశ్వరి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి, టీడీపీ మహిళా నేత కపిర రేవతి, కూటమి ముఖ్య నేతలు, అధికారులు, కార్పొరేటర్లు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో భార్యభర్తలు దుర్మరణం

## వెంకట్రాజుకాలనీలో అలుముకున్న విషాదఛాయలు




**సైదాపురం,(నెల్లూరు) జూన్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాగణంరాజుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకట్రాజుకాలనీలో శనివారం ఉదయం విషాదఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన భార్యభర్తలు విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందగా కోడలు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు వెంకట్రాజు కాలనీకి చెందిన ఇండ్ల రవి(56), ఆయన భార్య ఇండ్ల సునీత(50) ముగ్గురు కొడుకులు, కోడళ్ళతో కాలనీలో ఉంటూ కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం ఉదయం సుమారు 11గంటల ప్రాంతంలో ఇండ్ల రవి, సునీతమ్మల చిన్న కోడలు అయిన చెంచమ్మ ఇంటి వరండాలోని ఇనుపక మ్మికి కట్టిన వైరుపై బట్టలు ఆరవేస్తుండగా ప్రమాదవశాత్తు ఆ కమ్మెకు విద్యుత్ ప్రవాహం చేరడంతో కరెంటు షాక్‌కు గురైంది. దీంతో ప్రమాదాన్ని గుర్తించిన రవి, సునీతమ్మలు వెంటనే చిన్న కోడలును కాపాడేందుకు ప్రయత్నించే క్రమంలో వారు కూడా వైరును పట్టుకోవడంతో విద్యుత్ షాక్ తగలడంతో చేతులకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతిచెందారు. ఈ ఘటనలో చెంచమ్మకు రెండు అరచేతులు, కుడి మోచేతి వద్ద తీవ్ర గాయాలు అవడంతో ఆమెను వెంటనే రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ ఎం.సుభద్ర, ఇన్‌చార్జి ఎస్సై లక్ష్మీభవాని, విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

కరెంటు షాక్‌తో భార్యభర్తలు మృతి చెందడంతో ఆ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వారసత్వ అప్పు రూ.9.75 లక్షల కోట్లు

## సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్




**ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం తమకు వారసత్వంగా 9.75 లక్షల కోట్ల రూపాయలు అప్పులు ఇవ్వగా వాటిని తీరుస్తూ.. వడ్డీలు కడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి దినదిన గండంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం వి.కొత్తకోట గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన అన్నదాత సుఖీభవ కింద మొదటి విడతగా 2026-27కుగాను, పీఎం కిసాన్ 23వ విడత కింద రైతుల ఖాతాల్లోకి డబ్బు జమచేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత పశ్చిమ బెంగాల్ రాష్ట్రం తారకేశ్వర్ హుగ్లీ నుండి పీఎం కిసాన్ పథకం నగదు విడుదలలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రం లోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగంగుంట్ల గ్రామం నుంచి అన్నదాత సుఖీభవ కింద మొదటి విడత నగదు విడుదలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. అనంతరం అనంతపురం జిల్లాలోని 2,75,642 మంది రైతుల ఖాతాల్లోకి 188.67 కోట్ల రూపాయలు జమ చేసే మెగా చెక్కును, ఉరవకొండ నియోజకవర్గంలోని 47,860 మందికి రైతులకు 32.96 కోట్ల రూపాయలు జమ చేసే మెగా చెక్కును ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తిమ్మ రాజు అధ్యక్షతన, ఉరవకొండ ఏడీఏ సత్యనారా యణ ఆధ్వర్యంలో జరిగిన సభా కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తాను జిల్లాకు మొదటి కూలీగానే పనిచేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ-పీఎం కింద మొదటి విడతగా 3,125 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సాలురెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ ప్రేమ్‌చంద్, ఏపీఎంఐ పీడీ రఘునాథరెడ్డి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, విడపనకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు, బెలుగుప్ప మండల వ్యవసాయాధికారులు పెన్నయ్య, రామ కృష్ణుడు, మధుకర, పృధ్వీ, ఏఈవోలు భరత్, రామన్న, కైలాష్, ప్రియాంక, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# హామీల అమలులో కూటమి ప్రభుత్వం వైఫల్యం

## వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, జూన్ 20 ప్రభాతవార్త బ్యూరో:** ఎన్నికలకు ముందు కూటమిగా ఏర్పడిన టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చాయి. అధికారంలోకి వచ్చాక హామీల అమలులో విఫలం అయ్యారు. ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో అనంతపురంలో విజయోత్సవం పేరుతో సభ నిర్వహించారు. అది విజయోత్సవ సభ కాదు.. నయవంచన సభ అని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి వ్యాఖ్యానించారు. రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేదని, నిరుద్యోగ భృతి ఏది, ఆడబిడ్డ నీది ఏది ? రెండు ఏళ్లలో ఒక్క కొత్త పింఛన్ ఇవ్వకపోగా రాష్ట్రంలో ఆరు లక్షల పింఛన్లు కోత కోశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి రెండేళ్ల పాలనా వైఫల్యాలను ఆయన వివరించారు.




# దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.3కోట్ల 81లక్షలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 20, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా శ్రీస్వామి అమ్మవార్లను నూతన వధూవరులుగా చూడముచ్చటగా అలంకరించి కళావేదికపై వర్ణమయ పుష్పాలంకరలతో సిద్ధం చేసిన ప్రత్యేక వేదికపై వేంచేపు చేశారు.

**దుర్గమ్మవారి సేవలో బాబా రాందేవ్:** యోగా గురు బాబా రామ్ దేవ్ శ్రీ కనక దుర్గమ్మ వారిని శనివారం దర్శించుకున్నారు. ఈవో శీనా నాయక్, చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ లు ఆయనకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం అందించారు. -

**విద్యార్థులకు, సిబ్బందికి అత్యుత్తమ వసతులు కల్పించాలి:** పోరంకి వేదపాఠశాలలోని వేదవిద్యనభ్యసించే విద్యార్థులకు, సిబ్బందికి అత్యుత్తమ వసతులు కల్పించాలని ఇఓ వికె శీనా నాయక్ అధికారులకు ఆదేశాలిచ్చారు. శనివారం ఆయన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నిర్వహణలోని వేద/స్మార్త పాఠశాల మరియు గోశాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు పరిపాలనాంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆలయ స్థానాచార్య శివప్రసాద్, ముఖ్య అర్చకులు శ్రీనివాస శాస్త్రి, వేద పాఠశాల అధ్యాపకులు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**దుర్గమ్మవారి ఆలయంలో స్వచ్ఛత హి సేవ:** దుర్గమ్మవారి ఆలయంలో స్వచ్ఛత హి సేవ, స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ లు ఆలయ సిబ్బంది, అధికారులు, పాలక మండలిచే స్వచ్ఛత హి సేవ, స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ ఇంద్రకీలాద్రి ప్రతిజ్ఞ చేయించారు.

దుర్మ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పిం చిన కానుకలను శనివారం లెక్కించగా రు.3కోట్ల 81లక్షల 94వేల 846ల నగదుతో పాటు, 1707 యుఎస్ఎ డాలర్స్, 50 ఆస్ట్రేలియన్ డాలర్స్, 8 మలేషియా రింగేట్స్, 195 యుఎఇ దిర్హామ్స్, 30 సింగపూర్ డాలర్స్, 10 యూరోలు, 34 బహ్రయిన్ దినార్స్, 52 సౌదీ రియాల్స్, 10 స్కాంట్లాండ్ పౌండ్లు, ఒమన్ రియాల్స్ 1లు మరియు భారత కరెన్సీలో పాత కరెన్సీ రు.2వేల నోట్లు 15, రు.500 నోట్లు 5 లభించాయని ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు.



21-06pg10exHMNWJQE_21-06pg10exHMNWJQE.qxd 21/Jun/26 12:00 AM Page 1





# ఫైనల్లో భారత్ అమ్మాయిలు

**అక్లాండ్:** న్యూజిలాండ్‌లోని అక్లాండ్‌లో జరుగుతున్న ఎఫ్ఐహెచ్ మహిళల నేషన్స్ కప్‌లో భారత అమ్మాయిల అజేయ జైత్రయాత్ర కొనసాగుతోంది. సెమీ ఫైనల్లో చిలీపై 6-0 గోల్స్ తేడాతో ఘనవిజయం సాధించింది. ఫైనల్లకి దూసుకెళ్లింది. భారత్‌తరఫున నవనీత్ కౌర్, దీపిక చెరో రెండుగోల్స్... నేహా, రుతిజా పైసల్ ఒక్కో గోల్ సాధించారు. ఆదివారం జరిగే ఫైనల్లో న్యూజిలాండ్-అమెరికా మ్యాచ్ విజేతతో భారత్ తలపడనుంది.

ప్రపంచ హాకీ ర్యాంకింగ్స్‌లో తొమ్మిదో స్థానంలో ఉన్న భారత విమెన్ జట్టు.. టోర్నీ ఆరంభం నుంచి అద్భుత ఆటతీరు కనబరుస్తోంది. లీగ్ స్టేజ్‌లో అమెరికా, జపాన్, ఉరుగ్వే జట్లపై విజయాలతో గ్రూప్ టాపర్‌గా సెమీస్‌కు వచ్చింది. చిలీతో జరిగిన సెమీఫైనల్లో సలీమా టెటె బృందం ఆద్యంతం ఆధిక్యం ప్రదర్శించింది. మ్యాచ్ ప్రారంభమైన ఆరో నిమిషంలోనే నవనీత్ కౌర్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి బోణీ కొట్టింది.మరో ఏడు నిమిషాలకు రెండో గోల్ సాధించి భారత్ ఆధిక్యాన్ని 2-0కు చేర్చింది. ఇక దీపిక కూడా నాలుగు నిమిషాల వ్యవధిలో రెండు గోల్స్ సాధించిపెట్టింది. 14వ నిమిషంలో ఓ గోల్, 18వ నిమిషంలోమరో గోల్ అందించింది. భారత్ అటాక్ గేమ్‌తో చిలీ రక్షణ పంక్తి కాకావికలమైంది. హాఫ్ టైమ్ విరామానికి భారత్ 4-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్ధభాగంలోనూ భారత్ విమెన్ హాకీ టీమ్ ఆధిక్యం కొనసాగించింది. 32వ నిమిషంలో లభించిన మరో పెనాల్టీ కార్నర్‌ను నేహా గోల్‌గా మలచగా, మరో నాలుగు నిమిషాలకు రుతుజ పిసల్ ఫీల్డ్ గోల్ సాధించి తిరుగులేని ఆధిక్యాన్ని అదించింది. చివరి క్వార్టర్‌లో చిలీ గోల్స్ ప్రయత్నాలకు గోల్‌కీపర్ సవితా పునియా అడ్డుగోడలా నిలిచింది.

# పవర్ పంచ్‌కు ఆరు పతకాలు గ్యారంటీ



**గుయాంగ్ (చైనా):** వరల్డ్ బాక్సింగ్ కప్(స్టేజ్2)లో భారత బాక్సర్లు అదరగొట్టారు. మహిళల 57 కిలోల విభాగంలో ప్రాచీ సంచలనం సృష్టించింది. పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత షి యూ కు షాకిచ్చింది. పిడిగుద్దులతో విరుచుకుపడ్డ ప్రాచీ 4-1తో గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకుంది. మెడల్‌ను ఖాయం చేసుకుంది. 51 కిలోల విభాగంలో మీనాక్షి తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ (2025) కజకిస్థాన్ బాక్సర్ అలువ బల్కిబెకోవాపై 5-0తో స్పష్టమైన విజయం సాధించింది. పురుషుల విభాగం 70 కిలోల ఈవెంట్‌లో దీపక్ సంయమనంతో కూడిన ప్రదర్శనతో అజర్‌బైజాన్‌కు చెందిన నబీ ఇస్గందరోవ్‌ను 5-0 ఏకగ్రీవ నిర్ణయంతో ఓడించాడు.అలాగే నిఖిల్ (55 కిలోల విభాగం) కూడా అజర్‌బైజాన్‌కు చెందిన అమిన్ మమ్మద్‌జాదాపై 5-0తో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. ఈ ఫలితాలతో అంతర్జాతీయ వేదికపై భారత బాక్సర్లు తమ బలమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ఆరు పతకాలను ఖాయం చేసుకున్నారు.

## చెలరేగిన ఓపెనర్లు యశస్వీ, రోహిత్.. 5 వికెట్లు తీసిన ప్రసిద్ధ్ కృష్ణ

# ఆఫ్ఘాన్‌పై వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్




**చెన్నై:** క్రికెట్ కూన ఆఫ్ఘానిస్తాన్‌తో మెన్ ఇన్ బ్లూ ఆడేసుకుంది. మూడో వన్డేలోనూ ఏకపక్ష విజయం అందుకుంది. ఏకంగా 9 వికెట్ల తేడాతో నెగ్గి మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది.మొదట ప్రసిద్ధ్‌కృష్ణ(5/23) బౌలింగ్‌లో చెలరేగడంతో ఆఫ్ఘానిస్తాన్‌ను 44.2 ఓవర్లలో 218పరుగులకు ఆలౌటైంది. 219 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ 28.4 ఓవర్లలో కేవలం రోహిత్ శర్మ(69 బంతుల్లో 79) వికెట్ మాత్రమే కోల్పోయి అందుకుంది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(86 బంతుల్లో 110 నాటౌట్, 14 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీతో కదం తొక్కాడు.

### తొలి ఓవర్‌లోనే 23 రన్స్

219 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా తొలి ఓవర్లోనే 23 రన్స్ సాధించింది. ఆఫ్ఘాన్ పేసర్ అజ్మతుల్లా ఓమర్జాయ్ భారీగా పరుగులు ఇచ్చాడు. వైడ్లు, నోబాల్స్‌తో పాటు యశస్వి జైశ్వాల్ మూడు ఫోర్లు బాదాడు.దీంతో టీమిండియా పెనాల్టీ రూపంలో లభించిన 5పరుగులతో కలిపి తొలి ఓవర్‌లో మొత్తం 23 రన్స్ చేసింది. అక్కడి నుండి ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్.. అఫ్గాన్ బౌలర్లపై బౌండరీల వర్షం కురిపించారు. వీరి ధాటికి భారత్ స్కోరు 6.4 ఓవర్లలో 50, 13.4 ఓవర్లలో 100, 21.1ఓవర్లలోనే 150 మార్కు దాటింది. ఈ క్రమంలో చెరో అర్ధసెంచరీ సాధించి సెంచరీలు చేసే ఊపులో కనిపించారు. ఈ దశలో రోహిత్‌ను నబీ అవుట్ చేసి 170 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి చెక్ పెట్టాడు. క్రీజ్‌లోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ (20నాటౌట్)తోకలిసి యశస్వీ మిగతా పనిని కంప్లీట్ చేసి మరో 21.2 ఓవర్లుండగానే భారత్‌కు విజయాన్ని సాధించిపెట్టాడు. ఈ క్రమంలో 38బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన యశస్వీ... 83 బంతుల్లో 13ఫోర్లు,2 సిక్స్‌లతో వన్డేల్లో రెండో సెంచరీని పూర్తి చేశాడు.

### నిప్పులు చెరిగిన ప్రసిద్ధ్ కృష్ణ

అంతకుముందు టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘానిస్తాన్ ఇన్నింగ్స్‌ను ఆరంభంలోనే ప్రసిద్ధ్ కృష్ణ పదునైన బంతులతో దెబ్బతీశాడు. మొదట గుర్బాజ్(5)ను, ఆ తర్వఆత జర్దాన్(11), రహత్ షా(5) రసూలీ(1)లను అవుట్ చేశాడు.దీంతో ఆఫ్గాన్ 36రన్స్‌కే 4వికెట్లు కోల్పోయింది. ఈ దశలో ఓమర్‌జాయ్(50)తో కలిసి హస్మతుల్లా షాహిది(131 బంతుల్లో 102) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ వికెట్ల పతనానికి ఫుల్‌స్టాప్ పెట్టడమే గాక అయిదో వికెట్‌కు శతక భాగస్వామ్యాన్ని అందించి ఆదుకున్నాడు. ఓమర్‌జాయ్‌ను ప్రిన్స్ యాదవ్ అవుట్ చేయగా, శుభ్‌మన్ గిల్ రెండు రనౌట్లు చేయడంతో ఆఫ్గాన్ 218 పరుగులకే కుప్పకూలింది. వాషింగ్టన్ సుందర్ వేసిన 44వ ఓవర్లో బౌండరీతో తొలి శతకం అందుకున్న షాహిదిని ప్రసిద్ధ్ కృష్ణ అవుట్ చేశాడు. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 5 వికెట్లు.. గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబే తలో వికెట్ పడగొట్టారు.



# బ్రెజిల్ గెలుపు బోణీ - నాకౌట్‌లో అమెరికా

**ఫిలడెల్ఫియా :** ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ బ్రెజిల్ ఫిఫా ప్రపంచ కప్ 2026లో గెలుపు బోణీ చేసింది. స్టార్ ప్లేయర్ నెయ్‌మర్ గైర్హాజరీలోనూ దూకుడుగా ఆడింది. రెండో మ్యాచ్‌లో 3-0 తేడాతో హైతీని చిత్తు చేసింది. మాథ్యూస్ కున్హా 23వ నిమిషంలో తొలి గోల్ సాధించి బ్రెజిల్‌కు ఆధిక్యం అందించాడు. ఆ తర్వాత 36వ నిమిషంలో రెండో గోల్ చేశాడు. హైతీ నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. అప్పుడప్పుడు గోల్ పోస్ట్ వైపు బంతి వెళ్లినా.. గోల్‌ను సాధించలేకపోయింది. వినిసియస్ జూనియర్ (45+3వ నిమిషం) మూడో గోల్‌తో మరింత ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొరాకోతో తొలి మ్యాచ్‌ను డ్రా చేసిన బ్రెజిల్ ఈ మ్యాచ్‌లో గెలుపుతో నాకౌట్ అవకాశాలను మెరుగుపర్చుకుంది.ఈ ఓటమితో హైతీ ప్రపంచ కప్ నుంచి నిష్క్రమించింది. కాగా సొంత అభిమానుల మధ్య అతిథ్య అమెరికా చెలరేగిపోతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలిచి నాకౌట్‌కు చేరుకుంది. అమెరికా 2-0 గోల్స్ తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. కామెరూన్ బర్గెస్ (11వ నిమిషం), అలెక్స్ ఫ్రీమన్ (43వ నిమిషం) గోల్స్ చేసి అమెరికాను గెలిపించారు.



# తెలంగాణ టీ20 లీగ్ ధమాకా

**హైదరాబాద్, జూన్ 20(వార్త క్రీడా ప్రతినిధి):** తెలంగాణ టీ20 లీగ్‌కు నేడు తెరలేవనుంది. 20 రోజుల పాటు ఈ టోర్నీ ఆలరించనుంది. ఐపీఎల్ తరహాలో హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ లీగ్ తొలి సీజన్‌లో ఎనిమిది జట్లు పోటీపడుతున్నాయి.హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్, రంగారెడ్డి రైజర్స్, మెదక్ ఫాల్కాన్స్,వరంగల్ వారియర్స్, పాలమూరు స్ట్రైకర్స్, అన్విత ఖమ్మం ఏసెస్, కరీంనగర్ డైమండ్స్, నల్గొండ నైట్స్ జట్లు టీజీ20 లీగ్‌కు సిద్ధమయ్యాయి. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతాయి.

పాలమూరు స్ట్రయికర్స్, అన్విత ఖమ్మం ఏసెస్ జట్ల మధ్య మ్యాచ్‌లో టీజీ లీగ్ ఆరంభం కానుంది. మ్యాచ్ రాత్రి 7.15ల నుండి జరుగుతుంది. తొలి రోజు ఒక మ్యాచ్ నిర్వహిస్తారు. రెండో రోజు నుంచి ప్రతి రోజు రెండేసి మ్యాచ్‌లు జరుగుతాయి. మధ్యాహ్నం 2.15 గంటలకు మొదటి మ్యాచ్, రాత్రి 7.15 గంటలకు రెండో మ్యాచ్ జరగనుంది. ఒక్కో జట్టు ప్రతి జట్టుతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. పాయింట్ల పట్టికలో టాప్ ఫోర్‌లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్‌కు చేరుతాయి. ఫైనల్ జూలై 10న జరగనుంది. ఆటగాళ్ల వేలంలో స్టార్ ప్లేయర్లు తిలక్ వర్మ, మహ్మద్ సిరాజ్‌లకు భారీ ధర పలికారు. అంతర్జాతీయ ప్లేయర్లతో పాటు జాతీయ జట్టులోకి దూసుకొచ్చేందుకు తహతహలాడుతున్న యంగ్ ఎమర్జింగ్ ప్లేయర్లు ఈ టోర్నీలో ఆలరించనున్నారు. యువ క్రికెటర్లు తమ ప్రతిభను చాటేందుకు ఇది చక్కని వేదిక కానుంది.

### అలరించున్న సంగీత విభావరి

తెలంగాణ టీ20 లీగ్ ఆరంభోత్సవం కలర్‌ఫుల్‌గా నిలిచేలా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సాయంత్రం అయిదున్నర గంటల నుంచి సంగీత విభావరి ఆరంభం కానుంది.సినీ సంగీత దర్శకుడు తమన్ హోరెత్తించనున్నాడు. కల్చరల్ ఈవెంట్స్ అలరించనున్నాయి. అలాగే ఈ లీగ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న నటుడు విజయ్ దేవరకొండ నటించిన అఫీషియల్ గీతం ఇప్పటికే హోరెత్తుతోంది. స్టార్‌స్పోర్ట్స్ నెట్‌వర్క్, జియో హాట్‌స్టార్‌లో మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం అవుతాయి.

# దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్‌కు నిరాశ



**దోహా:** గాయంతో చాన్నాళ్ల తర్వాత మళ్లీ జావెలిన్ పట్టిన భారత స్టార్ నీరజ్ చోప్రా... దోహా డైమండ్ లీగ్‌లో నిరాశపరిచాడు. జావెలిన్‌ను అత్యుత్తమంగా 85.69 మీటర్ల దూరం విసిరిన నీరజ్ చోప్రా నాలుగో స్థానంతో సరిపెట్టాడు. ఫౌల్‌తో ఆరంభించిన నీరజ్ చోప్రా.. రెండో ప్రయత్నంలో 82.77 మీటర్ల దూరం విసిరాడు. ఆ తర్వాత వరుసగా 85.69మీటర్లు, 83.45మీటర్లు నమోదు చేశాడు. అయిదో ప్రయత్నంలో ఫౌల్ చేసి నిరాశగా ముగించాడు. 9 నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన నీరజ్ పతకాన్ని తృటిలో కోల్పోయాడు. శ్రీలంక సంచలనం రుమేశ్ పతిరగె(88.68మీటర్లు) పసిడి పతకం సాధించాడు. గ్రెనెడాకు చెందిన అండర్సన్ పీటర్స్ (86.38మీటర్లు), అమెరికాకు చెందిన కర్టిస్ థాంప్సన్ (85.99మీటర్లు) రజత, కాంస్య పతకాలు చేజిక్కించుకున్నారు. కామన్‌వెల్త్ క్రీడలకు నీరజ్ అర్హత సాధించాడు.




*Applicable T&C available at your nearest dealership. Ex-showroom price ₹13 99 900 for Grand Vitara Aspirion Edition, exclusively available in the Zeta (O) and Alpha (O) variants. Creative visualisation. Images used are for illustration purposes only. Features and accessories shown may not be part of the standard fitment. Black glass shade on the vehicle is due to lighting effect. Offers may vary and are subject to availability of stock. Maruti Suzuki India Limited reserves the right to discontinue an offer without further notice. Finance options available at the sole discretion of financier.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps